# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 17-02-2024 | సంపుటి: 16 | సంచిక: 332 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఎన్నికల ముందు కాంగ్రెస్‌కు షాక్

**కాంగ్రెస్ పార్టీ అకౌంట్లు ఫ్రీజ్**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి16: దేశంలో సార్వత్రిక ఎన్నికల ముందు ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌కు ఊహించని షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంకు అకౌంట్లు అన్ని ఫ్రీజ్ అయ్యాయి. పన్ను చెల్లించలేదన్న కారణంగానే అకౌంట్లను ఫ్రీజ్ చేసినట్లు

మిగతా 2లో..

## గ్రీస్‌లో స్వలింగ వివాహాలకు గ్రీన్ సిగ్నల్

**బిల్లుకు గ్రీస్ పార్లమెంట్ ఆమోదం**



గ్రీస్,ఫిబ్రవరి16: గ్రీస్ పార్లమెంట్ గురువారం స్వలింగ పౌర వివాహాలను అనుమతించే బిల్లును ఆమోదించింది, హక్కుల మద్దతుదారులకు ఇది ఒక గొప్ప విజయం. పార్లమెంట్‌లోని వీక్షకులు,

మిగతా 2లో..








## గురుగ్రామ్ మెట్రో రైలు ప్రాజెక్టుకు ప్రధాని శంకుస్థాపన

### బహుళ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన.. జాతికి అంకితం

గురుగ్రామ్ (ప్రజాజ్యోతి): ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు హర్యానాలోని రేవారిలో రూ. 9750 కోట్ల కంటే ఎక్కువ విలువైన బహుళ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు, జాతికి అంకితం చేశారు మరియు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు పట్టణ రవాణా, ఆరోగ్యం, రైలు మరియు పర్యాటక రంగాలకు సంబందించిన అనేక ముఖ్యమైన రంగాలను అందిస్తాయి. శ్రీ మోదీ ఈ సందర్భంగా ప్రదర్శించిన ఎగ్జిబిషన్లను సందర్శించారు. ప్రధాని భారతదేశం విక్షిత్ భారత్‌గా మారాలంటే హర్యానా అభివృద్ధి అవసరమని అన్నారు. హర్యానా అభివృద్ధి కోసం సుసంపన్నమైన ఆసుపత్రులతో పాటు రోడ్డు మార్గాలు మరియు రైల్వే నెట్ వర్క్ ల ఆధునీకరణ కోసం సుమారు రూ. 10,000 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు నేడు జాతికి అంకితం చేయడం మరియు శంకుస్థాపన

మిగతా 12లో..

### రైతులు ఢిల్లీ చలో కార్యక్రమంలో అపశ్రుతి

**నిరసనలో మృతి చెందిన రైతు**

పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని కోరుతూ రైతులు ఢిల్లీ చలో కార్యక్రమంతో నిరసనకు ఢిల్లీ బాటపట్టారు. ఈ ఆందోళనకు మద్దతుగా ఫిబ్రవరి 16న సంయుక్త కిసాన్ మోర్చా.. గ్రామీణ భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ పిలుపుకు పలు పార్టీలు,

మిగతా 2లో..

## ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తాం
- అభయహస్తం కింద రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయింపు
- త్వరలోనే విధివిధానాలు రూపకల్పన
- దళిత బంధుపై అసెంబ్లీలో భట్టి కీలక ప్రకటన

హైదరాబాద్,ఫిబ్రవరి16: ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అభయహస్తం కింద రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగాయని,

మిగతా 2లో..



## తెలంగాణలో బిసి.. కులగణన

### అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి పొన్నం

- అనుమానం ఉంటే సూచనలు ఇవ్వండి
- కుల గణనపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- స్వాగతించిన విపక్షసభ్యుడు కడియం శ్రీహరి
- కులగణనకు బిఆర్ఎస్ మద్దతు
- సమగ్ర చర్చ జరగాలన్న గంగుల
- అసెంబ్లీ చర్చ తీరుపై అక్బరుద్దీన్ అసంతృప్తి
- ఏడోరోజు అసెంబ్లీ సమావేశాలు

**వాయిదా తీర్మానం తిరస్కరణ**

హైదరాబాద్,ఫిబ్రవరి16: తెలంగాణ అసెంబ్లీలో బీసీ కులగణన తీర్మానాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రవేశపెట్టారు. దీనిపై మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. కుల గణన చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటిని, కులాన్ని సర్వే చేసి.. ప్రజల ఆర్థిక స్థితి గతులు తెలుసుకుంటామని అన్నారు. సర్వేలో అన్ని వివరాలు పొందు పరుస్తామని.. సర్వ రోగ నివారిణిలా సర్వే ఉంటుందని పేర్కొన్నారు. కాగా, కులగణనను తాము ఆహ్వానిస్తున్నట్లు బీఆర్ఎస్ నేత కడియం తెలిపారు. 'అసెంబ్లీలో బీసీ కులగణన తీర్మానం ప్రవేశపెట్టడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం. దేశంలోని సంపద, రాజ్యాధికారం జనాభా దామాషా

మిగతా స్టేట్ రౌండప్ లో

### తెలంగాణ కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**కాంగ్రెస్‌లో చేరిన పట్నం, బొంతు**

హైదరాబాద్,ఫిబ్రవరి16: తెలంగాణ కాంగ్రెస్‌లో చేరికలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఆయన భార్య సునీత%ా% కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ దంపతులు కాంగ్రెస్‌లో చేరారు.

మిగతా స్టేట్ రౌండప్ లో



## భారతదేశ రక్షణకు పెద్దపీట

**రూ.84,540 కోట్ల విలువైన కొనుగోళ్లకు కేంద్రం ఆమోదం**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి16: భారతదేశ రక్షణ సామర్థ్యాలను మరింత పెంపొందించేలా, డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ₹ 84,560 కోట్ల విలువైన కొనుగోళ్లకు ఆమోదం తెలిపింది. ఈ ప్రతిపాదనల్లో యాంటి ట్యాంక్ మైన్స్, హెవీ వెయిట్ టార్పిడోలు, మల్టీ మిషన్ మారిటైమ్

మిగతా 2లో..

### తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య

హైదరాబాద్,ఫిబ్రవరి16: తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను సర్కారు నియమించింది. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా ఎం.రమేశ్, సంకేపల్లి సుధీర్‌రెడ్డి,

మిగతా స్టేట్ రౌండప్ లో

## నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా రామ్‌జీ గోండు పోరాడారు

- కేసీఆర్ ప్రభుత్వం వల్లే మ్యూజియం ఏర్పాటు ఆలస్యం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**అబిడ్స్‌లో రాంజీ గోండు ట్రైబల్ మ్యూజియంకు శంకుస్థాపన**



హైదరాబాద్,ఫిబ్రవరి16: హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో రాంజీ గోండు ట్రైబల్ మ్యూజియంకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా రామ్‌జీ గోండు పోరాడారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లో రామ్ జీ గోండు పేరుతో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు

మిగతా స్టేట్ రౌండప్ లో

## మనిషి మూత్రంతో విద్యుత్

- ఐఐటీ పరిశోధకుల అద్భుత సృష్టి
- విద్యుత్‌తో పాటు బయో ఫెర్టిలైజర్ ఉత్పత్తి

పాలక్కాడ్,ఫిబ్రవరి16: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాలక్కాడ్ పరిశోధకులు మానవ మూత్రం నుంచి విద్యుత్, జీవ ఎరువును ఉత్పత్తి చేసే కొత్త పద్ధతిని కనుగొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతోన్న ఇంధన డిమాండ్‌కు అనుగుణంగా ఐఐటీ బృందం ఈ సరికొత్త ఆవిష్కరణ చేసింది. ఇందులో భాగంగా

మిగతా 2లో..



## హ్యాట్రిక్‌పై గురిపెట్టిన కమలం

### మరోసారి అధికారంపై ఫోకస్

- మిత్రపక్షాలతో కలిసి 400పైగా స్థానాల్లో గెలుపుకు ప్లాన్
- నేటినుండి ఢిల్లీ వేదికగా బీజేపీ జాతీయ స్థాయి సమావేశాలు
- దిశానిర్దేశం చేయనున్న ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి16: దేశంలో మరోసారి అధికారంపై బీజేపీ ఫోకస్ పెట్టింది. హ్యాట్రిక్‌పై గురిపెట్టి.. టార్గెట్ 400 సీట్లలో గెలుపే లక్ష్యంగా కసరత్తు చేస్తోంది. సొంతంగా 375 స్థానాలు, మిత్రపక్షాలతో కలిసి 400పైగా స్థానాల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలోనే.. శనివారం నుంచి రెండురోజుల పాటుఫిబ్రవరి 17, 18) ఢిల్లీ వేదికగా బీజేపీ జాతీయ స్థాయి సమావేశాలు జరగబోతున్నాయి. జాతీయ సమావేశాలు జరగనుండగా.. పార్టీ విధానాలు, సంస్థాగత వ్యవహారాలపై చర్చిస్తారు. జాతీయ అధ్యక్షుడి ఎన్నికను ఆమోదించనుంది బీజేపీ కౌన్సిల్. అటు.. సమావేశాల

మిగతా 2లో..

### ప్రభుత్వం మారినా మారని ప్రశ్నాపత్రాలు..!

**చోద్యం చూస్తున్న ఇంటర్ బోర్డు అధికారులు**

హైదరాబాద్,ఫిబ్రవరి16: రాష్ట్రంలో విద్యాశాఖ అధికారుల తీరు మారడం లేదు. ఇంటర్ బోర్డులో పరీక్షల నిర్వహణంలో ఏటా తప్పులు పరిపాటిగా మారింది. ఈ ఏడాది వార్షిక పరీక్షలకు

మిగతా 2లో..




## రాజకీయం కోసం కెసిఆర్ దుష్ప్రచారం

**బిఆర్ఎస్ ఎన్డీఎలో చేరడం అబద్ధం**

- బిఆర్ఎస్ 8మంది ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు
- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,ఫిబ్రవరి16: 8 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, 5మంది బీఆర్ఎస్ ఎంపీలు బీజేపీతో టచ్‌లో ఉన్నారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ ఎన్డీఏలో చేరుతోందని ఢిల్లీ నుంచి జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని.. ఇదంతా కేసీఆర్ ఆడుతున్న నాటకమని ఆయన అన్నారు. సాక్షాత్తు ప్రధాని మోడీనే వారి అవినీతిపై మాట్లాడారని బండి సంజయ్ పేర్కొన్నారు.

మిగతా 2లో..



### అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైన సిఎం కేజ్రీవాల్

**బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ సీఎం కేజ్రీవాల్**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి16: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేశారు. ప్రతిపక్షాల ఆరోపణల నేపథ్యంలో అసెంబ్లీలో విశ్వాస తీర్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా సోషల్ మీడియాలో ప్రకటించారు. నిజానికి

మిగతా 2లో..

# సంపాదకీయం

## రాజకీయంగా బలపడుతున్న కాంగ్రెస్

రాజకీయాల్లో బంధాలు శాశ్వతంగా నిలబడడం లేదు.. అటువారు ఇటు ఇటువారు అటు మారుతున్నారు. అధికారం ఉన్న పార్టీల్లోకి వలసలు పెరిగాయి. ఎవరిపై రాజకీయ ప్రేమలు శాశ్వతంగా ఉండవని మాత్రం గుర్తించాలి. కాంగ్రెస్‌కు అధికారం రావడంతో పలువురు అధికార పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే ఎంపి వెంకటేశ్ చేరారు. బాబా ఫసియుద్దీన్ చేరారు. ప్రజలు,రాజకీయ నాయకుల మధ్యరాజకీయ బంధాలు శాశ్వతంగా ఉండడం లేదు. ప్రజలకు మాత్రం ఫలితాలు కానరావడం లేదు. తనను కాపాడి.. రాజకీయంగా ఉన్నత స్థానానికి తీసుకుని వచ్చిన వారికి అంతోఇంతో సేవ చేయడం మామూలు అయ్యింది. ఓట్లు కొల్లగొట్టేందుకు ఎలాంటి పార్టీలు మారినా పట్టించుకోవడం లేదు. రానున్న ఎన్నికలను చూస్తుంటే ప్రజలపట్ల అన్ని పార్టీలు ప్రేమలు ఒలకబోస్తున్నాయి. ఎన్నికల ముందున్న ప్రేమలు ఎన్నికలయ్యాక నిలబడడం లేదు. కులాల వారీగా ప్రేమలను ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. రాజ్యసభలో మూడో అభ్యర్థిని నిలబెట్టకపోవడం కూడా రాజకీయ కోణంలోనే చూడాలి. అలాగే తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ మెల్లగా సైడ్ ట్రాక్ పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. లోక్ సభ ఎన్నికలు దగ్గర పడటంతో బీఆర్ఎస్ రేసులోకి వచ్చేందుకు అన్ని అస్త్రాలను ప్రయోగిస్తోంది. ఆ పార్టీకి గట్టి కౌంటర్ ఇచ్చేందుకు అధికార పార్టీ అదే దూకుడు ప్రయోగిస్తోంది. ఈ క్రమంలో బీజేపీ వెనుకబడిపోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. కృష్ణా ప్రాజెక్టులు, కాళేశ్వరం విషయంలో బీజేపీ తన వాదనను సమర్థంగా వినిపించలేకపోయింది. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే సమరం సాగుతోందన్న అభిప్రాయం వినిపించడం ప్రారంభమయింది.

అసెంబ్లీలో కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై యుద్ధం జరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ హోరాహోరీ తలపడ్డాయి. ఎవరి వాదన వారు వినిపించారు. ఇందులో రాజకీయం ఉందా.. రాష్ట్ర ప్రయోజనాలు ఉన్నాయా అన్న సంగతి తర్వాత కానీ.. అసలు విషయం రెండు పార్టీలు కలిసి బీజేపీ గురించి ప్రజలు ఆలోచించకుండా చేశాయి. కృష్ణా ప్రాజెక్టులు అప్పగించడం లేదా ఉంచుకోవడం రెండింటిలో దేన్నీ తమ విధానంగా చెప్పలేని పరిస్థితిలో బీజేపీ పడిపోయింది. ఈ వ్యవహారంలో బీజేపీ ఆటలో అరటిపండుగా మారింది. ఇది బీజేపీకి పార్లమెంట్ ఎన్నికలకు ముందు తీర్చలేని సమస్యే. ఆ పార్టీ తరపున అసెంబ్లీలో మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. కానీ ఏపీ నీళ్లు తీసుకెళ్తుంటే.. బీఆర్ఎస్ సైలెంట్ గా ఉందన్న పాతన వాదనే వినిపించారు. కొత్త విషయలేం చెప్పలేదు. కృష్ణా ప్రాజెక్టుల అంశాన్ని గట్టిగా తమ పార్టీ తరపున సమర్థించుకోవడమో లేదా రెండు పార్టీలు కలిసి నాటకాలు ఆడుతున్నాయన్న సంగతిని కానీ గట్టిగా చెప్పలేకపోయారు. ప్రాజెక్టులను కేంద్రం తీసుకుంటున్నా బీజేపీ సైలెంట్ గా ఉందన్న సందేశాన్ని ప్రజల్లోకి పంపిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు కు ప్రాజెక్టులను అప్పగించిన వ్యవహారంపై అసెంబ్లీలో వాడివేడి చర్చ జరిగింది. ఈ చర్చ సారాంశం ఏమిటంటే కేంద్ర ప్రభుత్వమే ప్రాజెక్టులను బలవంతంగా తీసుకుంటూ తెలంగాణకు అన్యాయం చేస్తుందన్న సందేశం ఇవ్వడం. బీఆర్ఎస్ నేతలు అదే తరహా ప్రసంగాలు చేశారు. కాంగ్రెస్ నేతలూ అదే చెప్పారు. అయితే ఇక్కడ రాజకీయం ఏమిటంటే వీరి ప్రసంగాల్లో ఎక్కడా కేంద్రాన్ని తప్పు పట్టలేదు. కానీ.. అసలు విలన్ కేంద్రమేనన్న సంకేతాలను గట్టిగా పంపారు. కృష్ణా ప్రాజెక్టుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అప్పగిస్తోందనేది బీఆర్ఎస్ ప్రధాన ఆరోపణ. తాము అప్పగించే ప్రశ్నే లేదని.. గతంలోనే అప్పగిస్తూ సంతకాలు చేశారని కాంగ్రెస్ వాదిస్తోంది. దీనిపై అసెంబ్లీలో వాడివేడి చర్చ. ఇందులోనే తాము ప్రాజెక్టులు అప్పగించబోమని తీర్మానం చేసింది కాంగ్రెస్.. బీఆర్ఎస్ సమర్థించింది. మరి బీజేపీ ఎక్కడ ?. రెండు విధాలుగా ఇరుక్కుపోయింది బీజేపీ అందుకే సైలెంట్ అయిపోయింది. రెండు పార్టీలు కలిసి పరస్పర యుద్ధం చేసుకుంటున్నట్లుగా షో చేసి.. బీజేపీని విలన్ గా ప్రజల ముందు పెట్టాయన్న అనుమానాలు బీజేపీ నేతలు పెరుగుతున్నాయి. అసెంబ్లీ యుద్ధం చూస్తే తెలంగాణలో రాజకీయం అంతా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య జరుగుతోందని అనిపిస్తే అందులో తప్పేమీ లేదు. ఎందుకంటే ఈ విషయంలో బీజేపీ తన వాదన కూడా వినిపించడానికి ఆసక్తి చూపించలేకపోయింది. ఇద్దరూ నాటకాలు ఆడుతున్నారని అంటున్నా.. బీజేపీ గురించి పట్టించుకోకుండా కేసీఆర్ నల్లగొండలో సభ పెడితే.. కాంగ్రెస్ మేడిగడ్డ టూర్ ఏర్పాటు చేసింది. ప్లాన్ గా ఎమ్మెల్యేలందర్నీ తీసుకెళ్తామని చెప్పింది. అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉన్న పార్టీల్లో కాంగ్రెస్, సీపీఐ, మజ్లిస్ పార్టీలు మేడిగడ్డకు వెళ్లాయి. బీఆర్ఎస్, బీజేపీ మాత్రమే వెళ్లలేదు. దీంతో ఆ రెండు పార్టీల మధ్య బంధం ఉందని.. కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. దీన్నిగట్టిగా తిప్పికొట్టలేని పరిస్థితుల్లో బీజేపీ పడిపోయింది. గతంలోనూ ఇలాంటి ప్రచారమే జరిగింది. అది బీజేపీకి నష్టం చేసింది. తెలంగాణలో బీఆర్ఎస్ , కాంగ్రెస్ మధ్యే ఏదో పోరాటం నడుస్తోందని.. రెండు పార్టీల మధ్యే యుద్ధం జరుగుతోందని అనిపించడానికి.. కృష్ణా ప్రాజెక్టులు, మేడిగడ్డతో పాటు ఇతర అంశాలతో రాజకీయం చేస్తున్నారని బీజేపీ అనుమానిస్తోంది. అసలు లేని వివాదాన్ని తెరపైకి తెచ్చి సభలు.. సమావేశాలు పెట్టుకుంటున్నారని.. ఇదంతా లోక్ సభ ఎన్నికల రాజకీయం అని గట్టిగా నమ్ముతోంది. కానీ.. కౌంటర్ ఇవ్వడానికి మాత్రం ఆ పార్టీకి సరైన అవకాశం .. వాయిస్ దొరకడం లేదు. కృష్ణా ప్రాజెక్టుల్ని తాము కాపాడుతున్నామంటే.. తాము కాపాడుతున్నామని బీఆర్ఎస్, కాంగ్రెస్ అసెంబ్లీ వేదికగా వాదించుకుంటున్నాయి. లోక్ సభ ఎన్నికలపై బీజేపీ చాలా ఆశలు పెట్టుకుంది. మోదీ హవా, రామమందిరం ట్రాన్స్‌తో కనీసం పది సీట్లను గెల్చుకోవాలని టా÷-గ్గ÷ట్ పెట్టుకుంది. కానీ రాజకీయ పరిస్థితులు మాత్రం.. రెండు పార్టీల మధ్య పోరాటంలా మారుతోంది.

## రైతులు ఢిల్లీ చలో కార్యక్రమంలో అపశ్రుతి

మొదటిపేజీ తరువాయి..

సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ నిరసనలో పాల్గొన్న వృద్ధ రైతు గుండెపోటుతో మరణించాడు. పంజాబ్-హర్యానా సరిహద్దులోని శంభులో రైతులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అన్నదాతలు అక్కడకి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఓ వృద్ధ రైతు(78)కు గుండెపోటు రావడంతో.. 4 గంటల సమయంలో రాజ్‌పురాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తిసుకెళ్లారు. అక్కడి నుంచి పాటియాలాలోని ప్రభుత్వ రాజింద్ర ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ రాజింద్ర ఆసుపత్రిలో రైతు మరణించాడు. మృతుడు పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ జిల్లాకు చెందిన జ్ఞాన్ సింగ్‌గా గుర్తించారు. ఇప్పుడే కాదు అంతకు మందు నిరసనలో కూడా కొందరు రైతులు మరణించారు. మరోవైపు చండీగఢ్‌లో కేంద్ర మంత్రులు.. రైతు సంఘాల నేతలతో మూడు దఫాలుగా చర్చలు జరిపారు. అయితే ఈ చర్చలు ఫలించలేదు. హర్యానాలో రైతు సంఘాల నేతలు పోలీసుల ఆక్షంలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎంఎస్‌పీకి చట్టపరంగా హామీ, ఇతర డిమాండ్లపై చర్చించారు. రైతుల డిమాండ్లపై ఆదివారం సాయంత్రం మరోసారి చర్చలు జరగనున్నాయి.

## భారతదేశ రక్షణకు పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

ఎయిర్ క్రాఫ్ట్, ఎయిర్ డిఫెన్స్ టాక్టికల్ కంట్రోల్ రాడార్లు ఉన్నాయి. వీటికి రక్షణ మంత్రి శాఖ అనుమతి లభించింది. కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని కమిటీ కొనుగోళ్లకు శుక్రవారం పచ్చజెండా ఊపింది. ఇండియన్ నేవీ, ఇండియన్ కోస్ట్ గార్డ్ నిఘాను మరింతగా పెంచడానికి ఈ కొనుగోళ్ల సహకరిస్తాయి. వాయు రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసే లక్ష్యంతో వాయు రక్షణ వ్యూహాత్మక నియంత్రణ రాడార్‌ను కొనుగోలు చేసే ప్రతిపాదన కూడా ఆమోదించబడింది. ముఖ్యంగా నెమ్మదిగా తక్కువ ఎత్తులో ఎగిరే లక్ష్యాలను గుర్తించే సామర్థ్యాన్ని మరింత పెంచుకుంటున్నాము. కేంద్ర ప్రభుత్వం 'ఆత్మ నిర్భర్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా భారతీయ విక్రేతల నుంచి పరికరాలను కొనుగోలు చేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. నీటి అడుగున లక్ష్యాలను గుర్తించి, నిర్వీర్యం చేయడానిరి యాక్టివ్ టోవ్డ్ అర్రే సోనార్, హెవీ వెయిట్ టార్పిడోలను కొనుగోలు చేస్తున్నారు. ఈ కొనుగోళ్లు ద్వారా నౌకాదళ ఆస్తుల్ని, ముఖ్యంగా కల్వరీ క్లాస్ జలంతర్గాములను గుర్తించి దాడి చేసే సామర్థ్యం పెరుగుతుంది. సముద్ర నిఘా కోసం 15 సముద్ర గస్తీ విమానాలను కొనుగోలు చేయనున్నారు. మేడ్ ఇన్ ఇండియా సి-295 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లో 15 సముద్ర గస్తీ విమానాలను నిర్మించనున్నామని, ఈ ప్రాజెక్టు విలువ దాదాపు రూ.29,000 కోట్లు అని రక్షణ శాఖ తెలిపింది. ఇండియన్ నేవీ, కోస్ట్ గార్డు కోసం దేశీయంగా నిర్మించిన 12.7 మిల్లీమీటర్ల రిమోట్ కంట్రోల్ తుపాకుల తీయారీకి కాన్పూర్‌కి చెందిన సంస్థతో రూ. 1,752.13-కోట్ల ఒప్పందంపై జరిగింది.

## హ్యాట్రిక్‌పై గురిపెట్టిన కమలం

మొదటిపేజీ తరువాయి..

తర్వాత ఏపీ సహా పలు రాష్ట్రాల్లో పొత్తుపై క్లారిటీ రానున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు, న్యూఢిల్లీలో 11,500 మంది ప్రతినిధులతో బిజెపి రెండు రోజుల జాతీయ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనుంది. ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఈ సమావేశంలో ప్రసంగించనున్నారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు నిర్వహించే సమావేశాల మాదిరిగానే జాతీయ కౌన్సిల్ సమావేశాలను న్యూఢిల్లీలోని బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్నట్లు కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశానికి "సమగ్ర సంస్థాగత ఎజెండా" ఉంటుందని, బీజేపీలో పార్టీ విధానాలు, అంతర్గత సంస్థాగత వ్యవహారాలపై చర్చ ఉంటుందని తెలిపారు. అజెండా వివరాలను తెలియజేస్తూ.. శనివారం జరిగే సమావేశంలో నడ్డా ప్రారంభోపన్యాసం చేస్తారని, మరుసటి రోజు మోదీ మాట్లాడతారని ప్రసాద్ తెలిపారు. రెండు తీర్మానాలు ఎజెండాలో ఉన్నాయని.. వచ్చే ఎన్నికలపై వివరణ చర్చిస్తామని ఆయన తెలిపారు. సభా వేదిక వద్ద 'విక్షిత్ భారత్ అభియాన్'పై ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 370 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని.. 543 స్థానాలకు గాను 400లకు పైగా అధికార కూటమికి గెలుపొందాలని ప్రధాని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారని, ఇకపై ఆ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. జాతీయ సమావేశాలకు ఏపీ, తెలంగాణ నేతలు ఢిల్లీ చేరుకుంటున్నారు. ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి, మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, సోము వీర్రాజుతోపాటు పలువురు కీలక నేతలు ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఇక.. తెలంగాణ నేతలు బండి సంజయ్, కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్‌తోపాటు మరికొందరు రాత్రికి ఢిల్లీ చేరుకోనున్నారు. ఈ సమావేశాల్లో ఏపీలో పొత్తులపై చర్చకు రానుంది. ఆ తర్వాత పొత్తులపై ప్రకటన ఉంటుందని సమాచారం..

## ఎన్నికల ముందు కాంగ్రెస్‌కు షాక్

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ నేత కోశాధికారి అజయ్ మాకెన్ వెల్లడించారు. ఈ చర్యను రాజకీయ కుట్రగా అభివర్ణించారు. న్యాయ పోరాటం చేస్తామని ప్రకటించారు. ప్రజాస్వామ్యాన్ని కలవరపరిచే అంశం ఇదని అజయ్ మాకెన్ అన్నారు. రూ.210 కోట్లు ట్యాక్స్ కట్టలేదని ఆదాయ పన్ను శాఖ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఇది ముమ్మాటికీ రాజకీయ ప్రేరేపిత చర్యే అని, పార్టీ ఎన్నికల సంసిద్ధతను దెబ్బ తీసేందుకే చేశారని మాకెన్ ఆరోపించారు. గతంలో 2018-19 ఎన్నికల ఏడాదికి సంబంధించి 45 రోజులు ఆలస్యంగా పార్టీ తమ అకౌంట్లను సమర్పించిందని, ఆ మాత్రం దానికే అకౌంట్లను ఫ్రీజ్ చేయడం ఏంటని మాకెన్ ప్రశ్నించారు. ఈ విషయంలో పలు అనుమానాలు కలుగుతున్నాయని మాకెన్ అన్నారు. ఇది ఉద్దేశపూర్వక చర్య అనే విషయం స్పష్టంగా తెలుస్తోందని అజయ్ మాకెన్ అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ నాలుగు అకౌంట్లు ఒకే పాన్ నెంబర్ మీద లింక్ అయ్యి ఉన్నాయని తెలిపారు. అకౌంట్ల ఫ్రీజ్‌తో అన్నీ ఆగిపోతాయని, సిబ్బందికి జీతాలు ఇవ్వలేం అని పేర్కొన్నారు. కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేని స్థితికి చేరామన్నారు. ఆఖరికి న్యాయ్ యాత్రపై కూడా ప్రభావం పడుతుందన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సేకరించిన సొమ్మును ఎన్నికల్లో వినియోగిస్తారని ఆరోపించారు. కానీ తాము క్రౌడ్ ఫండింగ్ ద్వారా సమీకరించుకున్న నిధుల్ని అడ్డుకుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో ఎన్నికలు ఉండవని తాను చెప్పిన విషయాన్ని ఖర్గే గుర్తచేశారు. దేశంలో బహుళ పార్టీ వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని న్యాయవ్యవస్థను అభ్యర్థిస్తున్నానని మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. దీనిపై తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని కాంగ్రెస్ పార్టీ తెలిపింది.

## గ్రీస్‌లో స్వలింగ వివాహాలకు గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

ఏథెన్స్ వీధుల్లో ప్రజలు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. ఈ చట్టం స్వలింగ జంటలకు వివాహం చేసుకోవడానికి అనుమతినిస్తుంది. అలాగే పిల్లలను దత్తత తీసుకునే హక్కును ఇస్తుంది. సామాజికంగా సంప్రదాయవాద దేశంలో వివాహ సమానత్వం కోసం %ూ+దీ% సంఘం దశాబ్దాలుగా ప్రచారం చేసిన తర్వాత ఈ ఫలితం వచ్చింది. అటువంటి యూనియన్లను అనుమతించిన మొదటి ఆర్థడాక్స్ క్రైస్తవ దేశాలలో గ్రీస్ ఒకటి. "ఇది చారిత్రాత్మక క్షణం. ఇది సంతోషకరమైన రోజు" అని స్వలింగ తల్లిదండ్రుల గ్రూప్ రెయిన్‌బో ఫ్యామిలీస్ హెడ్ స్టెల్లా బెలియా పేర్కొన్నారు. 300 సీట్ల పార్లమెంటులో 176 మంది శాసనసభ్యులు ఈ బిల్లును ఆమోదించారు. అధికారిక ప్రభుత్వ గెజిట్‌లో ప్రచురించడమే తరువాయి. దీంతో ఇది చట్టంగా మారుతుంది. ప్రధాన మంత్రి కైరియాకోస్ మిత్సోటాకిస్ సెంటర్-రైట్ న్యూ డెమొక్రసీ పార్టీ సభ్యులు బిల్లుకు గైర్హాజరయ్యారు. కొంతమంది వ్యతిరేకంగా ఓటు వేసినప్పటికీ.. క్రాస్-పార్టీ ఐక్యత, వామపక్ష ప్రతిపక్షాల నుంచి తగినంత మద్దతు పొందడంతో బిల్ పాస్ అయ్యింది.

"ఇది మానవ హక్కుల కోసం చాలా ముఖ్యమైన దశ, సమానత్వం కోసం చాలా ముఖ్యమైన అడుగు. గ్రీక్ సమాజానికి చాలా ముఖ్యమైన అడుగు" అని 40 ఏళ్ల నికోస్ నికోలైడిస్ అనే చరిత్రకారుడు, బిల్లుకు అనుకూలంగా ర్యాలీలో పాల్గొన్నాడు. ఇటీవలి ఒపీనియన్ పోల్స్ ఈ అంశంపై గ్రీకులు చీలిపోయారని చూపిస్తున్నాయి. స్వలింగ సంపర్కాన్ని పాపమని విశ్వసించే శక్తివంతమైన ఆర్థోడాక్స్ చర్చి స్వలింగ వివాహాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది, అయితే %ూ+దీ% సంఘంలో చాలామంది బిల్లు తగినంతగా ముందుకు సాగడం లేదని నమ్మారు. ఇది సహాయక పునరుత్పత్తి పద్ధతులను ఉపయోగించడంలో %ూ+దీ% జంటలకు అడ్డంకులను అధిగమించదు. సరోగేట్ గర్భాలు %ూ+దీ% వ్యక్తులకు కూడా విస్తరించవు. అయితే బిల్లు విదేశాల్లో ఆ పద్ధతి ద్వారా ఇప్పటికే జన్మించిన పిల్లలను గుర్తించింది. చర్చి, మితవాద రాజకీయ నాయకుల ఆటుపోట్లకు వ్యతిరేకంగా ప్రచారకులు దశాబ్దాలుగా మార్పు కోసం ఒత్తిడి చేస్తున్నారు. 2008లో, ఒక లెస్బియన్, స్వలింగ సంపర్కులు చట్టాన్ని ధిక్కరించారు. చిన్న ద్వీపం అయిన టిలోస్‌లో వివాహం చేసుకున్నారు, అయితే వారి వివాహాలను తరువాత ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. కానీ ఇటీవలి సంవత్సరాలలో కొన్ని అనుకూల దశలు ఉన్నాయి. 2015లో, గ్రీస్.. స్వలింగ జంటల మధ్య పౌర భాగస్వామ్యాన్ని అనుమతించింది. 2017లో లింగ గుర్తింపుకు చట్టపరమైన గుర్తింపును ఇచ్చింది. రెండు సంవత్సరాల క్రితం ఇది మైనర్లకు మార్పిడి చికిత్సను నిషేధించింది. తాజాగా స్వలింగ పౌరవివాహాలను అనుమతించే బిల్లుకు ఆమోదం దక్కడంతో %ూ+దీ% సంఘం సభ్యులు ఏథెన్స్ నగరంలో విజయోత్సవ ర్యాలీలు తీశారు.

## మనిషి మూత్రంతో విద్యుత్

మొదటిపేజీ తరువాయి..

ఎలక్ట్రోకెమికల్ రిసోర్స్ రికవరీ రియాక్టర్‌ను (ఈఆర్ఆర్ఆర్) రూపొందించారు. ఇది విద్యుత్‌త పాటు పాటు బయో ఫెర్టిలైజర్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ సరికొత్త సాంకేతికతతో మూత్రంలోని అయానిక్ బలాన్ని ఉపయోగిస్తారు. విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి ఎలక్ట్రోకెమికల్ ప్రతిచర్యలను ప్రేరేపిస్తుంది. అలాగే నత్రజని, భాస్వరం, మెగ్నీషియం బయోఫెర్టిలైజర్ తయారీకి ఉపయోగపడుతుంది. ఈ ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీలో ఎలక్ట్రోకెమికల్ రియాక్టర్, అమ్మోనియా అడ్సార్ప్షన్ కాలమ్, డీకోలరైజేషన్, క్లోరినేషన్ ఛాంబర్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ మానిఫోల్డ్స్ ఉంటాయి. విద్యుత్, బయోఫెర్టిలైజర్‌లను ఏకకాలంలో ఉత్పత్తి చేసే ఎలక్ట్రోకెమికల్ ప్రతిచర్యలను ప్రేరేపిస్తూ ఈఆర్ఆర్ఆర్‌లోకి మూత్రాన్ని పంపిస్తారు. ఫలితంగా విద్యుత్‌తో పాటు, బయో ఫెర్టిలైజర్ తయారవుతుంది. ఇందులో మొక్కలకు అవసరమైన పోషకాలు ఉంటాయి. ఇది వ్యవసాయానికి ఉపయోపపడుతుందని పరిశోధకలు చెబుతున్నారు. ఈఆర్ఆర్ఆర్‌లో ఆనోడ్‌గా మెగ్నీషియం, క్యాథోడ్‌గా గాలిలోని కార్బన్ పనిచేస్తాయి. ఈ సమీకృత సాంకేతికత.. మూత్రంలోని అయానిక్ శక్తిని ఉపయోగించుకొని ఎలక్ట్రోకెమికల్ చర్యలను ప్రేరేపిస్తుంది. దానివల్ల విద్యుత్తు ఉత్పత్తవుతుంది. ఈ విధానంలో ఉత్పత్తయిన విద్యుత్తును ప్రస్తుతం మొబైల్ ఫోన్లను ఛార్జ్ చేసుకునేందుకు, ఎల్ఈడీ బల్బులను వెలిగించేందుకు ఉపయోగించినట్లు పరిశోధకులు తెలిపారు. ఇదిలా ఉంటే ఈ టెక్నాలజీ కోసం సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ గంగాధరన్ నేతృత్వంలోని రీసెర్చ్ స్కాలర్ సంగీత వి, ప్రాజెక్ట్ సైంటిస్ట్ శ్రీజిత్ పిఎం, డిపార్ట్‌మెంట్ రీసెర్చ్ అసోసియేట్ రిను అన్నా కోశితో కూడిన బృందం దీని కోసం పేటెంట్ దాఖలు చేసింది. ఈ ప్రాజెక్టుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ , భారత ప్రభుత్వం కింద సైన్స్ ఫర్ ఈక్విటీ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ (సీడ్) విభాగం ద్వారా నిధులు సమకూరుస్తుంది.

## అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైన సిఎం కేజ్రీవాల్

మొదటిపేజీ తరువాయి..

ఆ పార్టీ ఎమ్మెల్యేలను చీల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. దీంతో సీఎం కేజ్రీవాల్ ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను మార్చి మొదటి వారం వరకు పొడిగించిన సంగతి తెలిసిందే..! సీఎం కేజ్రీవాల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని స్పష్టం చేశారు 'ఈరోజు నేను అసెంబ్లీలో విశ్వాస తీర్మానం పెడతాను' అని రాశారు. దీంతో అసెంబ్లీలో విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనిపై శనివారం చర్చ జరగనుంది. ఈ సందర్భంగా సీఎం కేజ్రీవాల్ బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తప్పుడు కేసుల్లో ఇరికించి పార్టీలను చీల్చి ప్రభుత్వాన్ని కూల్చడం ఇతర రాష్ట్రాల్లో చూస్తున్నాం. ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలను వేటాడేందుకు ప్రయత్నాలు జరిగాయని సీఎం కేజ్రీవాల్ ఆరోపించారు. ఎక్సైజ్ పాలసీ విషయంలో ఎలాంటి కుంభకోణం జరగలేదన్నారు. ఢిల్లీలో మద్యం కుంభకోణం ముసుగులో అరెస్టు చేయడమే బీజేపీ లక్ష్యం అని ఆయన అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలను అరెస్టు చేశారు. ప్రభుత్వాన్ని పడగొట్టడమే వారి లక్ష్యమని మండిపడ్డారు. ఈ సభకు మంత్రి మండలిపై విశ్వాసం ఉందని ప్రజలకు చూపించడానికే, మేము విశ్వాస ఓటును ప్రతిపాదించామని సీఎం కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకోవాలనుకున్న భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు గురువారం లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ప్రసంగానికి చాలాసార్లు అంతరాయం కలిగించారు. ఈ నేపథ్యంలోనే లెఫ్టినెంట్ గవర్నర్ ప్రసంగానికి అంతరాయం కలిగించినందుకు ఏడుగురు బీజేపీ ఎమ్మెల్యేలను ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల మిగిలిన కాలానికి సస్పెండ్ చేస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రామ్ నివాస్ గోయల్ కూడా ప్రివిలేజెస్ కమిటీకి పంపారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే దిలీప్ పాండే ఈ అంశంపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దానిని అసెంబ్లీ స్పీకర్ ఆమోదించారు. గురువారం లెఫ్టినెంట్ గవర్నర్ ప్రసంగానికి విపక్ష సభ్యులు అంతరాయం కలిగించారు. తద్వారా సభ గౌరవానికి భంగం వాటిల్లిందని దిలీప్ పాండే అసెంబ్లీ స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇది దురదృష్టకరం అని, రూల్ బుక్ చదువుతూ విపక్ష సభ్యుల తీరు సభ గౌరవాన్ని దెబ్బతీసిందని, వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ గోయల్ పాండే ప్రతిపాదనను ఆమోదించి, ఈ అంశాన్ని ప్రివిలేజెస్ కమిటీకి పంపాలని చెప్పారు. కమిటీ నివేదిక వచ్చే వరకు ప్రతిపక్ష నేత రాంవీర్ సింగ్ బిధూరి మినహా ఏడుగురు బీజేపీ సభ్యులను సభా కార్యకలాపాల నుంచి సస్పెండ్ చేశారు. దీని తర్వాత ఏడుగురు ఎమ్మెల్యేలు మోహన్ సింగ్ బిష్త్, అజయ్ మహావార్, ఓపీ శర్మ, అభయ్ వర్మ, అనిల్ వాజ్‌పేయి, జితేంద్ర మహాజన్, విజేంద్ర గుప్తాలను శాసనసభ నుంచి బయటకు వెళ్లాలని గోయల్ కోరారు. దీనికి నిరసనగా ప్రతిపక్ష నేత బిధూరి సభ నుంచి వాకౌట్ చేశారు. బడ్జెట్ సెషన్ మొదటి రోజు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రసంగానికి పదే పదే అంతరాయం కలిగించినందుకు గోయల్ గురువారం బీజేపీ ఎమ్మెల్యేలను మార్షల్స్ ద్వారా సభ నుంచి బయటకు పంపారు. సక్సేనా తన ప్రసంగాన్ని ప్రారంభించి, విద్యా రంగంలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రస్తావించినప్పుడు, బీజేపీ ఎమ్మెల్యే, మాజీ ప్రతిపక్ష నాయకుడు విజేంద్ర గుప్తా ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన 12 కళాశాలలకు నిధుల సమస్యను లేవనెత్తడం ద్వారా అతన్ని అడ్డుకున్నారని అసెంబ్లీ అధికారులు తెలిపారు. నీటి కొరత, ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకాకపోవడం, ఆసుపత్రుల దుస్థితి, విద్యుత్ ధరలపై ప్రసంగం సందర్భంగా ఇతర బీజేపీ ఎమ్మెల్యేలు ప్రసంగానికి అంతరాయం కలిగించారు.

## తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య

మొదటిపేజీ తరువాయి..

నెహ్రూ నాయక్ మాలోత్‌ను నియమిస్తూ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా రెండేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. సిరిసిల్ల రాజయ్య వరంగల్ (ఎస్సీ) పార్లమెంట్ స్థానం నుంచి 15వ లోక్‌సభకు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు.



## ప్రభుత్వం మారినా మారని ప్రశ్నాపత్రాలు..!

మొదటిపేజీ తరువాయి..

ముందే ప్రాక్టికల్ ఎగ్జామ్స్‌లోనే అధికారుల అలసత్వం బయటపడింది. ఇంటర్ విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షల్లో శుక్రవారం ఇంగ్లీష్ ఎగ్జామ్ పెట్టారు. దీంట్లో విద్యార్థులు చదివి వినిపించాల్సిన పారాగ్రాఫ్ లో ప్రభుత్వం మారిందన్న విషయం కూడా మర్చిపోయి పాత డేటాతోనే ఎగ్జామ్ పెట్టారు. దాంట్లో ఆర్థిక మంత్రిగా హరీశ్ రావు ఉన్నట్లుగానే యథావిధిగా క్వశ్చన్ ను అడిగారు. ప్రభుత్వం మారిన కనీసం ప్రస్తుతం ఇలాంటి కరెంట్ అఫైర్స్ ఛేంజ్ అయ్యే ప్రశ్నను తొలగించాలన్న ఆలోచన ఇంటర్ బోర్డు అధికారులకు లేదని పలువురు విమర్శిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రశ్నకు సంబంధించి 20 పారాగ్రాఫ్ లలో ఏదో ఒకటి ఇచ్చి దాన్ని చదవాలని విద్యార్థులకు పరీక్షలో ఇస్తారు. ఇందులో క్వశ్చన్ బ్యాంక్ లో ఉన్న ప్రశ్నను యథాతథంగా ఇవ్వడంతో పలు చోట్ల ఈ పారాగ్రాఫ్ చదవాల్సి వచ్చింది. దీంతో విద్యార్థులు ఆర్థికమంత్రి హరీశ్ రావు అంటూ ప్రాక్టికల్ ఎగ్జామ్ ముగించారు. దీనిపై ఇంటర్ లెక్చరర్స్ జేఏసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థులను తప్పుదోవ పట్టించేలా ఇలాంటి ప్రశ్నలను కొనసాగించడం పూర్తిగా నిర్లక్ష్యమేనంటూ మండిపడ్డారు. కారకులైన అధికారులపై చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేసాశారు. రానున్న రోజుల్లో జరిగే ఇంటర్ బోర్డు వార్షిక పరీక్షలను పారదర్శకంగా ఎలాంటి అవకతవకలు లేకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



## రాజకీయం కోసం కెసిఆర్ దుష్ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్‌ను ఎన్డీఏలో చేరుతామనీ అడిగితేనే చేర్చుకోలేదన్నారు. తెలంగాణలో మేము 17కి 17సీట్లు గెలుస్తామని.. దేశవ్యాప్తంగా 400 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఒక్కటి కూడా గెలిచే అవకాశం లేదన్నారు.



బీఆర్ఎస్‌కు ఎంపీ అభ్యర్థులు లేరని, ఉన్న వాళ్లు పక్క చూపులు చూస్తున్నారన్నారు. ఎంపీకి పోటీ చేయమని అభ్యర్థులను కేసీఆర్ బతిమలాడుతున్నారన్నారు. కేసీఆర్ అవినీతిని వ్యతిరేకించి ఎవరు హరీష్ రావుతో సహా బీజేపీలోకి వస్తామని అంటే ఆహ్వానిస్తామన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్‌కు అవగాహన ఒప్పందం ఉందన్నారు. అందుకే బీఆర్ఎస్ ఇన్ని స్కాంలు బయటపడుతున్న చర్యలు కాంగ్రెస్ చర్యలు తీసుకోవట్లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ఉంటే కేటీఆర్, కేసీఆర్ ఇప్పటికే జైలులో ఉండేవాళ్లన్నారు. గ్రౌండ్ లెవెల్‌లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ప్రజలు బాధపడుతున్నారన్నారు. కర్ణాటకలోనే కాదు.. తెలంగాణలో సైతం గ్యారంటీల పేరుతో మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌కి ఎన్ని సీట్లు వస్తాయనేది ఆ పార్టీ నేతలే చెప్పాలన్నారు. కేఏ పాల్ కూడా 17సీట్లు గెలుస్తాం అనే ధీమాతో ఉన్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాముడు మోడీ ఒక్కవైపు , రజాకార్లు, ఎంఐఎం, బీఆర్ఎస్ ఒక వైపు ఉన్నాయన్నారు. దేవుడిని రాముడిని నమ్మే వాళ్లు బీజేపీకి ఓటేస్తారన్నారు. బీఆర్ఎస్ అవినీతి అంతా కాగ్ రిపోర్ట్ ద్వారా బయట పడిందని బండి సంజయ్ చెప్పారు. కాళేశ్వరంపై సెంట్రల్ కమిటీ చాలా స్పష్టంగా నివేదిక ఇచ్చిందని తెలిపారు. కాళేశ్వరం పనికి రాదని చెప్పిందని అన్నారు. ప్రజా సమస్యలు ఏమీ లేనట్లు ఒక నది జలాల విషయం పట్టుకుని బీఆర్ఎస్, కాంగ్రెస్ విమర్శలు చేసుకుంటున్నాయని చెప్పారు. అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని బహిష్కరించిన పార్టీని ప్రజలే బహిష్కరిస్తారన్నారు. ఏ ప్రభుత్వం అయిన ఐదు ఏళ్లు ఉండాలని కోరుకుంటామన్నారు. ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయకుంటే ప్రజలే కాంగ్రెస్‌కి బుద్ధి చెప్తారని బండి సంజయ్ వెల్లడించారు. రేవంత్ రెడ్డి ఇంతకు ముందు కూడా బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని ఆరోపించారు? అప్పుడు కూడా కాళేశ్వరంపై సీబీఐ విచారణ డిమాండ్ చేశారు? అప్పుడెందుకు సీబీఐ ఎంక్వైరీ అడిగారు ? ఇప్పుడెందుకు వెనక్కి తగ్గుతున్నారని ప్రశ్నించారు. తాము హైదరాబాద్ పార్లమెంట్ సీటుపై కూడా దృష్టి పెట్టామని తెలిపారు. కేసీఆర్ అవినీతిని వ్యతిరేకించి వస్తే హరీశ్ రావును బీజేపీలోకి తీసుకుంటామని చెప్పారు.

## కారు అద్దాలు పగులకొట్టి 5లక్షలు చోరీ

మెదక్,ఫిబ్రవరి16: : మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో పట్టపగలు దోపిడీ దొంగలు హల్ చల్ చేశారు. చేగుంట సీతారాం నగర్ కాలనీలోని ఇంటిముందు కారు అద్దాలు ధ్వంసం చేశారు. కారులో ఉన్న రూ.5 లక్షలను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే..మిరుదొడ్డి మండలం పెద్దచెప్యాల గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి యూనియన్ బ్యాంక్‌లో డబ్బులు డ్రా చేశాడు. అనంతరం ఇంటి ముందు కారు ఆపి టీ తాగడానికి ఇంట్లోకి వెళ్లాడు. ఇదే సమయంలో గుర్తు తెలియని నలు గురు దుండగులు వచ్చి అందరు చూస్తుండగానే కారు అద్దాలు ధ్వంసం చేసి అందులో ఉన్న ఐదు లక్ష రూపాయలు దోచుకెళ్లారు. బాధితుడు విష్ణువర్ధన్ రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ పుటేజీల ఆధారంగా త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
NIT No.25/TS/EE/R&B/KGM/2023-24/710 Date: 10.02.2024
మొత్తం పనుల సంఖ్య: 17, అంచనా విలువ: 82.85 లక్షలు. బిడ్ పత్రాల జారీ: 15.02.2024 ఉ॥ 11.00 గం॥ల నుండి 20.02.2024 మ॥ 2.00గం॥లు. బిడ్ సమర్పణ చివరి తేదీ మరియు సమయం 20.02.2024 మ॥ 2.30 గం॥లు తెరచు తేదీ: 20.02.2024 సా॥ 4.00 గం॥లు. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేరు మరియు చిరునామా: శ్రీ వి వెంకటేశ్వర రావు, B.Tech, జిల్లా (R&B) అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) ప్రత్యేక విభాగం: కొత్తగూడెం, ఫోన్ నం. 08744-242779 మరిన్ని వివరాలను 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.inలో చూడవచ్చు.
సం/- జిల్లా (R&B) అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) ప్రత్యేక విభాగం: కొత్తగూడెం
DIPR R.O. No. : 2733-DP/CL/ADVT/1/2023-24, Date: 16-02-2024

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండెంట్ కార్యాలయం, పిఆర్ రీజియన్ కరీంనగర్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్
ఎన్ఐటి నం. 720/SE/Tenders/2023-24 తేదీ: 15.02.2024
మొత్తం పనుల సంఖ్య (01) హుజూరాబాద్ మండలంలో వరదల వల్ల దెబ్బతిన్న గ్రామీణ రహదారులకు (3 పనులు) మరమ్మతుల కోసం కింది సంతకందారు ద్వారా టెండర్లు ఆహ్వానించబడ్డాయి. మొత్తం అంచనా వ్యయం రూ. 36.10 లక్షలు. బిడ్ అప్‌లోడ్ ప్రారంభ తేదీ: 19-02-2024 ముగింపు తేదీ: 26.02.2024. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tenders.telangana.gov.in నుండి పొందవచ్చు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, పిఆర్ రీజియన్, కరీంనగర్
DIPR R.O. No. : 2728-DP/CL/ADVT/1/2023-24, Date: 16-02-2024

## నిర్మల్ రైల్వే సాధన కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




నిర్మల్ ఫిబ్రవరి 16( ప్రజాజ్యోతి )

16.02.2024 శుక్రవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ వయా నిర్మల్ వరకు మాకు రైలు కావాలి అని నిర్మల్ పట్టణం లోని ప్రభుత్వ మరియు ప్రయివేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం నుండి కొత్త బస్టాండ్, ట్యాంక్ బండు అంబెద్కర్ చౌక్ మీదుగా, పాత బస్ స్టాండ్, గాంధీ పార్క్ మౌలానా అబ్దుల్ కలం ఆజాద్ చౌరస్తా మీదుగా మంచిర్యాల చౌరస్తా వరకు ర్యాలీ తీసి అక్కడ ముగింపు చేసి విద్యార్థుల తో మంచి ర్యాల చౌరస్తాలో మానవ హారం చేసి నినాదాలతో నిర్మ ల్ కు రైలు కావాలి అని



చెప్పారు అలాగే నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశీస్ సంఘ్వాన్ కి రైల్వే సాధన కమిటీ తరపున వినతి పత్రం సమర్పిం చినరు ఈ కార్యక్ర మంలో నిర్మల్ జిల్లా జెడ్పిటిసి ల ఫోరమ్ అధ్యక్షులు, పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, రైల్వే లైన్ సాధన కమిటీ చైర్మన్ ఎంసీ లింగన్న, కన్వీనర్ డాక్టర్ ఈసావేణి మనో జ్ యాదవ్, కో కన్వీనర్ నిమ్మ గణేష్, మూర్తి ప్రభాకర్, యట కార్ సాయన్న,ఉప్పు కృష్ణం రాజు, హైమత్ ఇంతియా జ్, లక్ష్మణు, సయ్యద్ చందుపషా, సారం గాపూర్ మైనారిటీ సీనియర్ నాయకులు ఎస్.కె సలీమ్, దివ్యం గుల రాష్ట్ర అధ్యక్షులు సాక్ పెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## లేబర్ కోడ్లు రద్దు చేయకుంటే
# బీజేపీని గద్దె దించడం ఖాయం

నిర్మల్ ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి )







కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకుంటే బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని అన్నారు,జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా గాంధీ పార్క్ నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను సవరించారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, బ్యాంకింగ్, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, విమానయానం, మైనింగ్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా అమ్మేసి ఈ దేశ సంపదను కొల్లగొట్టారని విమర్శిం చారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన కోడులను వెంట నే రద్దుచేసి, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేసి సమాన పనికి సమాన వేతనం, ప్రతి కార్మికునికి నెలకు 26వేల వేతనాన్ని ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ సదుపాయాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ కార్మికులకు రోజుకు రూ. 800 ఇచ్చి పనులు జరిగే స్థలం వద్ద కనీస సౌక ర్యాలు కల్పించాలని, రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దుచేసి విత్తనాలు ఎరువులు ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వర్గం ఆధ్వర్యంలో బీజేపీ ని గద్దె దించి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో వామపక్ష కార్మిక సంఘాలు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కట్ల రాజన్న, సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శ్రీనివాసచారి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి హరిత, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షు లు రాజేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు మోహన్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, ఉపాధ్యాయ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, పశువుద్దీన్ ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షుడు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మి, ఎస్ ఎఫ్ ఐ నవీన్,దిగంబర్ తదితరులు పాల్గొన్నారు

## నారాయణరావు పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెసులో చేరికలు



లోకేశ్వరం ఫిబ్రవరి 16( ప్రజాజ్యోతి )

లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, విడిసి చైర్మన్ బోజారెడ్డి నారాయణరావు పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు కాంగ్రెస్ లో చేరారు. అలాగే కాడ్లీ గ్రామానికి చెందిన పలువురు వార్డు మెంబర్లు, కార్యకర్తలు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరి పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్తా గౌడ్, పండరి గౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



నేరడిగొండ ఫిబ్రవరి 16( ప్రజాజ్యోతి ):

మండలంలోని కుమారి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుండి ఎస్సీ కాలనీ వరకు 5 లక్షల రూపాయలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో, నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ భూమి పూజ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాల కల్పన కాంగ్రెస్ పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశమని కనీస అవసరాలైనా తాగునీరు, రోడ్ల నిర్మాణలు చేపడుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆడే వసంతరావు, బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రఫుల్ చందర్ రెడ్డి, నాయకులు భీమ్ రాజు గౌడ్, నారాయణ గౌడ్, శ్రీధర్, సంతోష్, బ్రహ్మయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల కంటే దీటుగా
# ఖానాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

- ఖానాపూర్ ను రెవెన్యూ డివిజ న్ గా ఏర్పాటు చేయాలి
- మండల కేంద్రంలో డిగ్రీ కళా శాలను ఏర్పాటు చేయాలి
- 317 జీవోను రద్దు చేయాలి
- అసెంబ్లీ లో ఖానాపూర్ ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ఖానాపూర్ నియోజకవర్గ సమ స్యల పరిష్కారానికి కృషి
- మంత్రి కోమటిరెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో పిబ్రవరి 16, (ప్రజా జ్యోతి)

కొత్తగా శాసనసభకు ఎన్నికైన వెడ్మ భోజ్జు పటేల్ శుక్రవారం అసెంబ్లీలో జరిగిన సమావేశం లో తనదైన రీతిలో గళం విప్పారు. ఆదిలాబాద్ జిల్లా సమస్యలను ప్రస్తావించారు. అందులో ఖానాపూ ర్ అసెంబ్లీ నియోజక వర్గం పూర్తిగా వెనుకబడి ఉందని ప్రభుత్వం ముందు ఉంచారు. ఖానా పూర్ అసెంబ్లీ నియో జకవర్గం అధిక శాతం టైగ ర్ జోన్ అటవీ ప్రాంతంలో ఉంద ని, ఇక్కడ అనేక గ్రామాలకు కనీస రోడ్డు సౌకర్యం కూడా లేదని, వేసవిలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుం దని, ఆయన ప్రస్తావించారు. ఉట్నూర్ లో ప్రభు త్వ ఏరియా ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏ ర్పాటు చేసిన రిమ్స్ సూపర్ స్పె షాలిటీ హాస్పటల్ లో వైద్య సి బ్బందిని నియమించాలని ప్ర భుత్వాన్ని కోరారు. గత ప్రభు త్వం నిర్లక్ష్యం కారణంగా ఉ ట్నూర్ ఏరియా ఆసుపత్రి తో పాటు ఆదిలాబాద్ రిమ్స్ సూ పర్ స్పెషాలిటీ హాస్పటల్ లో ఉద్యో గుల భర్తీ ఇంతవరకు కా లేదని వాటిపై దృష్టి సారించాలని కోరారు. ఖానాపూర్ ని యోజవర్గం లో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను పరిష్క రించెలా చర్యలు చేపట్టాలని ఖానాపూర్ నియోజ కవర్గ శాస నసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నా రు. శుక్రవారం అసెంబ్లీ లో ఖానాపూర్ నియో జక వర్గంలోని స మస్యలపై మాట్లాడా రు. ఖానా పూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలన్నారు.గతంలో మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ ఖానా పూర్ ను రెవెన్యూ డివిజన్ చే స్తామని, మాటిచ్చి చేతులు దు లుపుకున్నా రన్నా రు. అదేవి ధంగా డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఈ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయడం ద్వా రా కడెం, పెంబి, దస్తురా బాద్ మండలాల కు చెందిన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. గుడిహ త్నూర్ నుండి మొదలు కొని మంచిర్యాల జిల్లా వరకు నాలుగు వరుసల రోడ్డు ను ని ర్మించాల న్నారు. రంగన్న పేట గ్రామాన్ని నూతన గ్రామ పంచా యతీగా ఏర్పాటు చేయాల న్నారు. గతం లో కురిసిన చిన్న పాటి వర్షానికి గంగాపూర్ బ్రిడ్జి కూలిపోయిందని, బ్రిడ్జి పనుల ను త్వరి తగతిన చేపట్టాలని పేర్కొన్నారు. కడెం బ్రిడ్జిని పూర్తి చెయాలన్నారు. చిక్ మాన్ ప్రా జెక్టు ను పునరుద్ధరించాలని కోరారు. అల్లంపల్లి, వాయిపేట, అంకెనరాయదారి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టి దిర్ఘకాలిక సమస్యలను పరిష్క రించాలని అన్నారు. ఉట్నూరు కేంద్రంలో డి.ఎడ్ కళా శాలను పునరుద్ధ రించాలన్నారు. ఉద్యోగుల పాలిట శాపంగా మారిన 317 జీ వోను రద్దు చేసి, ఉద్యో గులకు న్యాయం చేయాలని కోరారు. జీవో నంబర్ 46ను సైతం రద్దు చేయాలన్నారు. కేటీఆర్ మిత్రుడు జాన్సన్ నాయక్ ఖానాపూ ర్ నియోజకవర్గం ను సిరిసిల్ల లాగా మారుస్తా అని ప్రచారం చేశారని కాంగ్రెస్ హయాంలో ఖానా పూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరు స్తామన్నారు. మంత్రి కోమటి రెడ్డి మాట్లాడు తూ ఖానాపూర్ నియోజకవర్గ సమస్యలను పరి ష్కరిస్తామన్నారు. త్వరలో అ న్ని శాఖలకు ఆదే శాలిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తో సమావేశమై రె వెన్యూ డివి జన్ అంశంపై చ ర్చించి నిర్ణ యం తీసుకుంటామని అన్నా రు.

## ఆదిలాబాద్ డిపిఆర్ఓ గా బాధ్యతలు స్వీకరించిన తిరుమల



ఆదిలాబాద్ బ్యూరో పిబ్రవరి 16, (ప్రజాజ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా సమాచార పౌరసంబం ధాల శాఖ (డిపిర్ ఓ) గా బి. తిరుమల పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల లో బాగంగా



గతంలో డిపిఆర్ ఓ గా ఉన్న విష్ణు ను నిర్మల్ కు బదిలీ అ య్యారు. ఆయన స్థానంలో తి రుమల పదవి బాధ్యతలు స్వీ కరించారు. అంతకు ముందు శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహు ల్ రాజ్ పి.ఎస్., అదనపు కలె క్టర్ శ్యామలాదేవి లను మర్యా దపూర్వకంగా కలిసి పూల బొకే ను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన ఆదిలాబాదు డిపిఆర్ఓగా బా ధ్యతలు స్వీకరించిన బి.తిరు మల ను పలువురు ఉద్యోగు లు, పూల బొకే లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## భారతీయభాషల సాహిత్య సమ్మేళన మునకు
# పద్యకవి వెంకట్ ఎంపిక

నిర్మల్ ఫిబ్రవరి 16( ప్రజాజ్యోతి )



నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా ప్రధానకార్యదర్శి, ప్రముఖపద్యకవి,మల్లినాథసూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ,కవియాత్ర, నిర్మలభారతి ప్రధాన కార్యదర్శి, వ్యాఖ్యాత బి వెంకట్ ఈ నెల 17,18,19 తేదీలలో మహారాష్ట్రపూణే జిల్లాలోని రంజన్ గణపతి క్షేత్రం సన్నిధిలో మహారాష్ట్ర రాజ్య సాహిత్య సంస్థ, సంస్కృతి మండల్ ఆణి,షోలాపూర్ జిల్లా కావ్యప్రేమీ శిక్షణ మంచ్ ఆధ్వర్యములో జరిగే జాతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనము, మరియు భారతీయభాషల సాహిత్య సమ్మేళనమునకు ఆయన ఎంపికయ్యారు.
శిక్షక ప్రేమి కావ్య మంచ్ అధ్యక్షులు ఆనంద్ ఘోడేకర్, సాహిత్య సమ్మేళన అధ్యక్షులు డా. శ్రీపాల్ సబ్నీస్, పూణే జిల్లా ఉపాధ్యక్షులు, బహుభాషా కావ్య సంయోజకులు మొహమ్మద్ షకీల్ జాఫరీ, మహారాష్ట్ర రాజ్య సాహిత్య పరిషత్ అధ్యక్షులు రాజన్ లాఖే,మహారాష్ట్ర సంస్కృతి మండల్ అధ్యక్షులు విలాస్ సిందగీకర్ ,కావ్యప్రేమీ శిక్షక మంచ్ అధ్యక్షులు కాళిదాస చేవడేకర్ లు వెంకట్ కు ఆహ్వానమును ఈ రోజు పంపారు.సభా సంయోజకులు- కృష్ణ షిండే,, సందీప్ వాఘాలే, రంజిత్ పవార్ లు పాల్గొనే భారతీ యభాషల సమ్మేళన మునకు వెంకట్ కవి ఎంపికైనారు.భారతదేశములో భారతీయభాషలకు చెందిన 500 మంది కవులకు ఆహ్వానమును పంపగా తెలంగాణ రాష్ట్రము నుండి బి.వెంకట్ కవి పాల్గొననున్నారు.వెంకట్ తో పాటు ప్రముఖ కవులు మల్లినాథసూరి కళాపీఠం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు దృశ్యకవి అమరకుల చక్రవర్తి ( హైదరాబాదు), కుడికాల జనశ్రీ జనార్ధన్ ( వరంగల్), తుమ్మల జనార్ధన్ (హైదరాబాదు) ,సహజకవి అవధాని అంజయ్య గౌడ్ (హైదరా బాదు )లు ఎంపికైనారు. బి. వెంకట్ కవి అక్కడ భారతీయ భాషలుయగు సంస్కృతం, హిందీ, తెలుగు సాహిత్యములపై సందేశమివ్వ నున్నారు. తనదైనా స్వియరచనా శైలిలో తెలుగుపద్యాలను, సంస్కృతశ్లోకాలను రాగయుక్తంగా ఆలపించనున్నారు. కాగా వెంకట్ గత 35 సంవత్సరాలుగా వివిధ సాహిత్య ప్రపంచములో 709 పురస్కారాలు సన్మానాలు, సత్కారాలు అందుకున్నారు. తెలుగు ,సంస్కృతం భాషల వికాసం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.మూడువేలకు పైగా వివిధ సంస్థలు -మల్లినాథసూరి కళాపీఠం, సప్తవర్ణ ముల సింగిడి ,తెలుగు కవివరా, అయోధ్యా రామాయణం, శ్రీమద్భాగవతం,మహా శివ పురాణం, నిర్మల భారతీ,కవి యాత్ర, తెలంగాణ రచయితల వేదిక, విద్యా,ఆధ్యాత్మిక, సాహిత్య సాంస్కృతిక సామాజిక కళా సేవా కార్యక్రమా లను నిర్వహిం చారు.సంస్కృతభాషా ప్రచార సమితి ద్వారా 18 లక్షలమంది యువతీ యువకు లకు,బాల బాలికలకు సంస్కృతభారతీ, శ్రీమద్భగ వద్గీత పరీక్షలకై ఉచితంగా విద్యను బోధించా రు. హిందూ ధర్మ ప్రచారం పరిషత్ ద్వారా తెలుగు సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షలకై, శుభప్రదం వేసవి శిక్షణ శిబిరాల్లో ఉచిత విద్యను ,మాన వీయ విలువలను బోధించారు. ఇప్పటికి వివిధ సాహిత్య సమూహాలను నిర్వహించుచున్నారు.

## సిపిఎస్ ను రద్దు చేయాలి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



నిర్మల్ ఫిబ్రవరి 16 ( ప్రజాజ్యోతి )

అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పిలుపుమేరకు ఉద్యోగుల సమస్యలపై మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిరసన తెలియడం జరిగింది ముఖ్యంగా ఉద్యోగుల సమస్యలు సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం మరియు ఇన్కమ్ టాక్స్ ఆదాయపరిమితి పది లక్షల వరకు పెంచాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని జిల్లా అధ్యక్షులు వి ప్రభాకర్ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్ ఉపాధ్యక్షురాలు టీ స్రవంతి 4 తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బి రవి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు ఏ భాస్కర్ టీఎన్జీవో జిల్లా బాధ్యులు శ్రీధర్ నిర్మల్ రూరల్ కార్యదర్శి ఈ అజయ్ కుమార్ యోగేశ్వర్ కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన



ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 16,(ప్రజాజ్యోతి)

ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠ శాల, రభింద్రా ఉన్నత పాఠశాలలను పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన బృందం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్జాపూర్ ప్రధానోపా ధ్యాయులు విద్యాధరరావు, గంగాధర్ సందర్శించారు. విద్యార్థుల ప్రాజెక్టు నోట్స్ లను ఇంటర్నల్ మార్కుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. పారదర్శకంగా మార్కులు ఇచ్చారా లేదా అని తెలుసుకొనుటకు విద్యార్థు లకు ప్రశ్నలు సంధించి అడిగి తెలుసుకున్నారు. సంతృప్తిని వ్యక్తం చేసి వెరిఫికేషన్ సర్టిఫికేట్ ను ప్రధానాచార్యులు సారథి రాజు, ఆసంవార్ సాయి నాథ్ సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్ కి అందించారు.

## రైతులు సహకార సంఘాలను ఉపయోగించుకోవాలి

- రైతులు సహకార సంఘాలను ఉపయోగించుకోవాలి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం ప్రారంభం

ఇచ్చోడ రూరల్ ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి)

రైతులు సహకార సంఘాల ను ఉపయోగించుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నా రు. శుక్రవారం ఇచ్చోడ మండ ల కేంద్రములో ఉన్న స్థానిక గంగారెడ్డి గార్డెన్ పక్కన నూత నంగా నిర్మించిన వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి తో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ రైతులకు ఈ సహకార సంఘాలను వినియో గించుకో వాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన రైతు బంధు ఆర్థిక సహాయం ప్రస్తుతం రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి రెండు నెలలు గడిచినా రైతులకు రైతు బంధు ఆర్థిక సహాయం ఇంతవరకు అందలేదని అన్నారు.ప్రభుత్వం రైతు బంధు ఆర్థిక సహాయం సకాలంలో అందించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి, మండల అధ్యక్షుడు నిమ్మల ప్రీతం దమ్మారెడ్డి, ఎంపిటిసి సభ్యుడు నిమ్మల శివకుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ లోక శిరీష్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు




సంబంధిత శాఖ అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు ఏనుగు కృ ష్ణారె డ్డి, నాయకులు పాండు, అధికారులు, కార్యకర్తలు అభి మానులు పాల్గొ న్నారు.

# మహిళల,బాలల సహాయం కోసం భరోసా సెంటర్ ఏర్పాటు

**:జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్**

**బాధిత మహిళలకు భరోసా కేంద్రం బాసటగా ఉంటుంది**

**బాధిత మహిళలకు ఆత్మస్థైర్యాన్ని పెంచి మెరుగైన జీవనానికి భరోసా**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి16:** నారాయణపేట జిల్లాలో శుక్రవారం రోజు ఉదయం జిల్లా కేంద్రంలోనీ గాయత్రీ నగర్ లో ప్రైవేటు భవనంలో నూతన భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మహిళ ఎస్సై తో బరోసా ప్రరంబింప చేశారు. అనంతరం ఎస్పీ ప్రత్రిక సమావేశంలో మాట్లాడుతూ.... రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్ సేఫ్టీవింగ్ పర్యవేక్షణలో భరోసా-సపోర్ట్ సెంటర్ ఫర్ ఉమెన్ మరియు చిల్డ్రన్ కొరకు బరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది అని జిల్లా పరిధిలో హింసకు గురి అయిన మహిళలకు, ప్రైవేట్ మరియు పబ్లిక్ ప్రదేశాలలో, కుటుంబంలో, సంఘంలో, మరియు కార్యాలయంలో, మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించబడింది. మహిళలకు శారీరక, లైంగిక, భావాద్వేగ, మానసిక వయస్సు, తరగతి, కులం, విద్యా స్థితి, వైవాహిక స్థితి, జాతి వంటి వాటిలో ఎలాంటి సంబంధం లేకుండా వారికి సమస్యలను పరిష్కరిస్తుంది. లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న బాధిత మహిళలకు భరోసా కేంద్రంలో ప్రత్యేక సేవలు అందించబడతాయని అలాగే ఆపదలో ఉన్న మహిళలు, అత్యాచారానికి గుర్రైనవారు,చిన్నారులకు భరోసా కేంద్రం ద్వారా సరైయిన సమయంలో రక్షణ, వైద్య, న్యాయ సహాయం అందించాలని,నిందితులకు కోర్టులో శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా బాధిత మహిళలకు ఆత్మసైర్యాన్ని పెంచి మెరుగైన జీవనానికి భరోసా కల్పించాలని అన్నారు. 24 గంటల పాటు మహిళా పోలీసులు అందుబాటులో బాధితులకు భరోసా ఇస్తారు. మోసపోయిన బాధితులు మళ్లీ వంచనకు గురికాకుండా చూడటం, వారికి తిరిగి స్వేచ్ఛ జీవితాన్ని కల్పించడంలో భరోసా కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని ప్రస్తుతం ఫోక్సో మరియు క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ కు సంబంధించిన కేసులలో సత్వర న్యాయం చేయుట కొరకు భరోసా సెంటర్ కి బదిలీ చేయడం వలన మెడికల్ ఎగ్జామినేషన్, బాధితురాలి వాంగ్మూలం నమోదు, బాధితురాలికి మానసిక దృఢత్వానికి కౌన్సిలింగ్ ఇప్పించడం,164 సి ఆర్ పి సి స్టేట్మెంట్ ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నమోదు చేయడం, బాధితురాలికి షెల్టర్ ఇవ్వటం వంటివి కల్పిస్తున్నామని అన్నారు.తద్వారా బాధితురాలు పోలీస్ స్టేషనులకు పదే పదే తిరగాల్సిన అవసరం ఉండదని వారు కూడా తమకు భరోసా కల్పించే అధికారులతో మనసు విప్పి జరిగిన అన్యాయాన్ని వివరించవచ్చుని తమకు ఎదురైన సమస్యను ఫిర్యాదు చేయడానికి భయపడవలసిన అవసరం లేదని అటువంటి వారికి అండగా నిలిచేదే భరోసా కేంద్రం అన్నారు.

### భరోసా సెంటర్లో మహిళలకు అందించే సేవలు:

భరోసా సెంటర్ 24 గంటలు సేవలను అందిస్తుంది.భరోసా కేంద్రంలో పోక్సో లైంగిక నేరాల,రేప్ కేసులతో సంబంధిత బాధితులకు భరోసా కల్పిస్తుంది.భరోసా తక్షణ వైద్య సహాయం అందిస్తుంది.ఎఫ్ఐఆర్ నమోదు దశ నుండి, కోర్టులో తుది పరిష్కారానికి సంబంధించిన ప్రతి కేసుల్లో భరోసా చట్టప్రకారం సహాయాన్ని అందిస్తుంది.బాధితులను భరోసా సి.డబ్ల్యు.సి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరపరచడం జరుగు తుంది. బాధిత అమ్మాయి/ మహిళల వివరాలను గోప్యంగా ఉంచుతుంది.భరోసా సెంటర్ నందు బాధితుల యొక్క 161 సి ఆర్ పి సి స్టేట్మెంట్ రికార్డ్ చేయబడును.సంబంధించిన బాధితులకు ఏమైనా మానసిక సమస్యలు ఉన్నట్లయితే, బాధితులను మానసిక రోగి చికిత్స /మనస్తత్వవేత్త (నిపుణుల) వద్దకు పంపడం జరుగుతుంది.బాధితురాలికి తాత్కాలికంగా మరియు అత్యవసర ఆశ్రయం అవసరమైతే సఖి కేంద్రానికి పంపివ్వడం జరుగుతుంది.భరోసా సెంటర్లో యుక్త వయసులో ఉన్న బాలికలు, అబ్బాయిలతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది.బాధితులకు కౌన్సిలింగ్ మరియు బాధితుల యోగక్షేమాలు తెలుసుకోవడానికి భరోసా సెంటర్ వారి యొక్క గ్రామాలకు వెళ్లడం జరుగుతుంది.ఈ భరోసా కేంద్రం ఆపదలో ఉన్న మహిళలు, అత్యాచారానికి గుర్రైనవారు..చిన్నారులకు భరోసా కేంద్రం ద్వారా సరైయిన సమయంలో రక్షణ, వైద్య, న్యాయ సహాయం అందిస్తూ, నిందితులకు కోర్టులో శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటున్నామని,ముఖ్యంగా బాధిత మహిళలకు ఆత్మసైర్యాన్ని పెంచి మెరుగైన జీవనానికి భరోసా కల్పించేలా అన్నీ చర్యలు తీసుకుంటున్నామని లైగింక దాడులకు గుర్రైన బాధితులకు పోలీసుల నుండి పూర్తి సహయ సహకారాన్ని అందజేయడం జరుగుతుందని ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకరావాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, సిఐ రామ్ లాల్,ఆర్ ఐ శేఖర్ బాబు,ఎస్సై లు వెంకటేశ్వర్లు, వసంత, కృష్ణ దేవ్, పోలీసు సిబంది, బరోసా సెంటర్ స్టాఫ్ ప్రమీల దేవీ ప్రసన్న,రాధిక మొదలగు వారు పాల్గొన్నారు.

# కన్నులపండగగా శ్రీ గట్టు తిమ్మప్ప రథోత్సవం

**భక్తుల గోవింద నామాలతో మారుమోగిన గట్టు తిమ్మప్ప కొండ**







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మాద్వార్ గ్రామంలో గట్టుపై కొలువుతీరిన శ్రీ గట్టు తిమ్మప్ప జాతర ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులతో లక్ష్మీ వెంకటేశ్వర ఆలయం కిటకిటలాడింది. భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమై విలసిల్లుతున్న భక్తులచే గట్టు తిమ్మప్పగా పిలువబడే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాల లో మూడవరోజు శుక్రవారము తెల్లవారుజామున శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి కృష్ణా జలాలతో ప్రత్యేక పంచామృతా భిషేకంతో పాటు అలంకరణ చేసి తులసి పుష్పార్చన నిర్వహించి మహామంగళ హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నందుకు తెల్లవారుజాము నుండి ఆలయానికి పోటెత్తారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు గట్టు కింద ఆలయ అర్చకులు శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామివారికి నూతన పట్టు వస్త్రాలు కట్టించి వేలాది మంది భక్తుల మధ్య అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం జరిగింది. కళ్యాణోత్సవం అనంతరం శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామివారిని పల్లకిలో డప్పు చప్పుడుల మధ్య కొండపైకి తీసుకు వెళ్లారు అనంతరం వివిధ ప్రాంతాల నుంచి చేసిన భక్తులు గోవింద నామాలు స్మరిస్తూ తలపై గండజోతులతో వెళ్లి స్వామివారికి మొక్కులు చెల్లించి దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామికి దాసంగాలు పెట్టి ఒక పొద్దులు విడిచారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించి పల్లకీలో మేళతాళాల మధ్య గోవింద నామాలు స్మరిస్తూ గట్టు కిందికి తీసుకువచ్చి రథోత్సవం చుట్టు ప్రదర్శనలు చేసి స్వామివారిని రథోత్సవం పై శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూ ర్తులను ఉంచి ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళారతి ఇవ్వడం జరి గింది. జాతర ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు ఏడుకొం డలవాడా వెంకటరమణా గోవిందా గోవిందా అంటూ రథోత్సవాన్ని లాగేందుకు పోటీపడ్డారు. దీంతో వేలాదిమంది భక్తుల మధ్య మాద్వార్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (గట్టు తిమ్మప్ప స్వామి) రథోత్సవం కన్నుల పండగగా జరిగింది. జాతర ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మఖ్తల్ ఎస్ఐ. వై.భాగ్యలక్ష్మి రెడ్డి పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోవస్తు ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేశ్వరరావు,ఆలయ పూజారి సురేందర్,అర్చకులు అరవింద చారి,హన్మేశ్ చారి, మఠం కృష్ణచారి,సంతోష్ రెడ్డి,సాక్షి రిపోర్టర్ బాలరాజ్, వెంకటేష్ గౌడ్,ఆశప్ప,శంకర్, బ్రహ్మయ్య ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ,ఎంపిటిసి, మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్దూరులో ఆటో డ్రైవర్ల ర్యాలీ

**మహిళలకు ఫ్రీ బస్సు వల్ల ఆటో డ్రైవర్ల జీవితాలు నాశనం**

**ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో డ్రైవర్ల ఆవేదన**

**కొడంగల్ నియోజకవర్గంలో 18 తేదీన సీఎం రేవంత్ రెడ్డి పర్యటన**

**అదే రోజు సీఎంకు నిరసన తెలిపే ఆలోచనలో ఆటో డ్రైవర్ల యూనియన్లు**

**మద్దతుగా కార్మిక మరియు రైతు సంఘాల నాయకులు**

**ప్రభుత్వం తమ సమస్యలు తీర్చాలని తహశీల్దార్ కి వినతిపత్రం : ఆటో డ్రైవర్లు**





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి16:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన శుక్రవారం రోజు ఆటో డ్రైవర్లు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ కార్మిక మరియు రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అంజయ్య గౌడ్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆరు సంక్షేమ పథకాలలో ఒకటిగా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించడానికి మహ లక్ష్మీ (ఫ్రీ బస్సు) ప్రకటించింది. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టగా మహిళల కోసం మహాలక్ష్మి (ఫ్రీ బస్సు) పథకాన్ని అమలు పరుస్తూ ఆదేశం జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా తయారయిం దని,కుటుంబ పోషణ,ఇంటి కిరాయి,పిల్లల చదువు వంటి వాటికి కూడా డబ్బులు కట్టలేక ఆర్థికంగా సతమతమవుతున్నారని, కావున రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల అనంతరం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు వారి పై ప్రత్యేక శ్రద్ధ ఉంచి ఆటో వారి సమస్యలను నెరవేర్చాలని తెలిపారు.

### సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఆటో డ్రైవర్ల నిరసన నిరసన

శుక్రవారం రోజు సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం మద్దూరు పట్టణ కేంద్రం లో కార్మిక మరియు రైతు సంఘాల నాయకులతో కలిసి ఆటో డ్రైవర్ యూనియన్లు కొత్త బస్టాండ్ నుండి ర్యాలీ నిర్వహిస్తూ తహశీల్దార్ కార్యాలయం చేరుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు .ఆటో డ్రైవర్ ముకుంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా కోసం తెచ్చిన ఫ్రీ బస్సు వల్ల మా జీవితాలు నాశనం అయ్యాయని దీనికి కారమైన రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ ను ఆదుకోవాలని లేకుంటే వివిధ కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు.

### కార్మిక మరియు రైతు సంఘాల మద్దతు

సిఐటియు నాయకులు హనుమంతు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలను నెరవేర్చకుంటే మద్దూరు మండల పరిధిలోని ఆటో డ్రైవర్ల యూనియన్ తో పాటు కార్మిక మరియు రైతు సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం పర్యటన సందర్భంగా నిరసన కార్యక్రమం చేపడతారని దీనికి రైతు మరియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మద్దతు తెలియజేస్తామని తెలిపారు.

### తహశీల్దార్ కి వినతి పత్రం

మద్దూరు పట్టణ కేంద్రంలో ఆటో డ్రైవర్లు తమ సమస్యలపై నిరసన ర్యాలీ అనంతరం తహశీల్దార్ కార్యాలయం చేరుకొని తమ సమస్యలు తీర్చాలని తహశీల్దార్ జయరాములుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మరియు కార్మిక సంఘం నాయకులు అలాగే ఆటో డ్రైవర్ యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

**మోడీ ప్రభుత్వ వైఫల్యాలను తరిమికొడదాం**

**దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతం**





**గద్వాల్ ( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 16:** జోగులమ్మ గద్వాల జిల్లా కేంద్రంలోని సార్వత్రిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో భాగంగా,పాత బస్టాండ్, తెరు మైదానం నుండి గాంధీ చౌక్ మీదుగా కొత్త బస్టాండు నుండి ఐఎఫ్టియు, సిఐటి యు, ఏఐటీ యూ సి ఆధ్వర్యంలో దాదాపుగా 500 మంది కార్మికులతో ర్యాలీ తీస్తూ అంబేద్కర్ చౌక్ పాత ఎంపీడీవో ఆఫీస్ లో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ కృష్ణ అలాగే ఐఎఫ్‌యు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ పి డిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హరీష్ వీరంతామాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదు. కానీ బిజెపి ప్రభుత్వం మాత్రం భారత్ వెలిగిపోతుంది వెలగడం అంటే వీధిలైట్లు కాదు ప్రజల ముఖంలో చిరునవ్వులు కాంతులు వెలిగితే అది భారత్ వెలిగిపోవడం అంటే.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీని ఇచ్చారు కానీ ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు.ఉద్యోగ కల్పనా పడిపో యింది నిరుద్యోగం గత 50సంవత్సరాలుగా గరిష్ట స్థాయికి చేరింది శ్రామికుల నిజ వేతనాలు 20% తగ్గిపోయావని వారు మండిపడ్డారు,బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేరాయి. ప్రభుత్వా న్ని మా నాశనం చేసింది, కానీ కార్మిక కర్షక పేద ప్రజలు మాత్రం దిగజారి పోతున్నారనీ వారు మండిపడ్డారు,గ్యాస్ ధర పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ ప్రజల పైన భారం మోపుతున్నారని మండిపడ్డారు,కార్మికులు కు 8 గంటల పని చేయాలని చట్టం చెప్పిన దాదాపు 12 గంటలు కార్మిక కార్మికులతో కార్మికుల చేత 12 గంటలపాటు వెట్టిచాకిరు చేయిస్తూ కార్మికులను బానిసలుగా తయారు చేసిందని మండిపడ్డారు.ఒకనాడు దేశ స్వతంత్ర రాకమునుపు బానిసలుగా ఎట్లయితే పనిచేశారో మళ్లీ, ఈనాడు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పాలనలో కూడ కార్మికులను దాదాపు 12 గంటల పాటు వేటిచాకిరి చేయిస్తున్నారు. కార్మికులకు ఎలాంటి భద్రత లేదు బతికినా చనిపోయిన ఆదుకునే నాధుడు లేదని వారు మండి పడ్డారు,నూతన జాతీయ విద్యా విధానం 2020 ను రద్దు చేయాలి కేంద్ర ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని వారు ఉన్నారు. ప్రజలకు పనికొచ్చేటటువంటి చట్టాలను తేవాలి ప్రజలను చిరునవ్వుతో వెలిగించినప్పుడే దేశమంతా కూడా వెలుగుతుంది అని మాట్లాడటం కాబట్టి ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ముందుకు కొనసాగే చర్యలు తీసుకోవాలని మాట్లాడడం జరి గింది.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు చందు, సందీప్,అద్భుత్ మరియు ఐ ఎఫ్ టి యు, నాయకులు చంద్రాములు, రంగన్న ,అంజి, భీమన్న, భీమేషు,సవారన్న, తాయమ్మ, మార్తమ్మ, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కృష్ణయ్య కు ఘనంగా వీడ్కోలు పలికిన సిబ్బంది



**మల్దకల్ / గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 16 :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఎంపిడిఓ గా గత మూడున్నర సం.లుగా పనిచేసిన గడ్డం కృష్ణయ్య కు సిబ్బంది ఘనంగా వీడ్కో లు పలికారు.స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపిపి రాజారెడ్డి అధ్యక్షతన వీడ్కోలు సమా వేశం ఏర్పాటు చేశారు.ఎంపిపి రాజారెడ్డి మాట్లాడు తూ,బదిలీలు ప్రతి ఉద్యోగికి సహ జం.కానీ వారి పనితీరు అందరి మదిలో గుర్తుండి పోతాయి.బదిలీపై వెళ్లే గడ్డం కృష్ణయ్య మాట్లాడు తూ,ప్రభుత్వం చేపట్టే పథకాలు ఏవైనా ప్రజల్లోకి వెళ్లాలంటే ప్రజాప్రతి నిధులు,తోటి సిబ్బంది సహ కరిస్తేనే పథకాలు అమలులోకి వస్తాయి.దానితో సమాజంలో గుర్తింపు వస్తుంది.ఇలా చేయడంతో నాకు ఉత్తమ ఎంపిడిఓ అవార్డు వచ్చింద న్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ ఇతరులు ఎంపిడిఓ కృష్ణయ్య తో కలిసి పనిచేసిన తీపి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజారెడ్డి,వైస్ ఎంపిపి పెద్ద వీరన్న,సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ సర్పం చ్ ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, ఎంవి ఓ ప్రవీణ్ కుమార్,గ్రామాల మాజీ సర్పంచులు ,పం చా యతీ కార్యదర్శులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సై విజయ్ భాస్కర్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 16:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజా మండలంనికి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన విజయ్ భాస్కర్,అనంతరం అల్లంపూర్ మాజీ శాసనసభ్యుడు డాక్టర్ ఎస్ఏ, సంపత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఎస్సైను మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అభినందించడం జరిగింది.

# బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యం

### ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
### కాంగ్రెస్ జిల్లా నాయకుడు బాదం ప్రవీణ్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్ల పాలనలో ప్రజలకు చేసింది శూన్యం,ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకుడు బాదం ప్రవీణ్ అన్నారు.ఈ మేరకు ఆయన ములుగు జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో రాష్ట్ర ప్రజలకోసం, నిరుద్యోగ యువత కోసం,రైతుల కోసం ఏం చేసిందని ప్రశ్నించారు. ప్రాజెక్టుల పేరుతో అక్రమంగా సంపాదించుకున్న కేసిఆర్, హరీష్ రావు,కేటిఆర్ నేడు ప్రజా సంక్షేమం గురించి మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందన్నారు.పదేళ్ల కుటుంబ పాలనలో తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ముఖ్యంగా నిరుద్యోగ యువత రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకంలేకనే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. అలాంటి తెలంగాణ ప్రజానీకం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు కూడా కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.తెలంగాణలో అద్భుతం సృష్టించామని గొప్పలు చెప్పిన సిఎం కేసిఆర్‌కు నేడు మేడిగడ్డ పరిస్థితి కనిపించడం లేదా అని విమర్శించారు.కట్టెలో కాలేవరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని బహిరంగ సభలో కేసిఆర్ మాట్లాడడం సిగ్గుగా ఉందన్నారు.ప్రజలపై మమకారం ఉంటే ప్రజా సమస్యలపై నిజంగా పోరాటం చేయాలనుకుంటే అసెంబ్లీ సమావేశాలకు ఎందుకు హాజరు కావడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కనబడని ప్రజా సమస్యలు అధికారం పోగానే వారికి కనపడుతున్నాయా అని అన్నారు.ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి కుటుంబ పాలన కొనసాగించిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు సరైన సమాధానం చెప్పారని మళ్ళీ ప్రజల్లో మెప్పు పొందేందుకు ఆ పార్టీ నాయకులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంతోపాటు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు తమ పద్ధతులు మార్చుకోవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా



**మంగపేట,ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి):** మండలంలోని సిఐటీయూ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఏఎన్ఎంల మద్దతుతో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మెలో భాగంగా డిప్యూటీ తాసిల్దార్ మల్లేశ్వరరావు కి వినతిపత్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జగటి చిన్న మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయిందని ఆక్స్ఫర్డ్ నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్ర రేఖకు దారిద్ర రేఖకు దిగువన ఉన్నారు రైతులు కనీసం మద్దతు ధరల కంటే తక్కువగా అమ్మడం వల్ల ఏటా నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నారు అన్నారు. రైతుల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీలు ఇచ్చింది అని వాటిని అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబట్టేందుకు పూనుకుందని మండిపడ్డారు అన్నారు. అలాగే ఈ కాలంలో వాటిని అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నది నేటికీ పంటల ప్రణాళిక లేకపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడి రాక అప్పులు తీరక ఆత్మహత్యలు పాల్పడుతున్నారు. ఎన్సిఆర్బి రిపోర్టు ప్రకారం పదివేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని ఆవేదన చెందరు. నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలి, జీవో నెంబర్ 142 ను రద్దు చేయాలి,విధ్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసంహరించుకోవాలి ఉద్యోగ భద్రత కల్పించాలి కానీ పనిని 200 పెంచి రోజువారి వేతనం 800 ఇవ్వాలని, పిడిఎస్ బియ్యం పంపిణీ వ్యవస్థను విస్తరింపజేసి నాలుగు రకాల నిత్యవసర వస్తువులు అంది చాలని , పెట్టుబడికి 50% కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జమున రాణి, సీతమ్మ, మమత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**గార్ల, ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):** గార్ల మండల కేంద్రములో స్థానిక బస్ స్టేషన్ అవరణ లో గురువారం సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బంజారా సంఘం ఉపాధ్యాయ నేత మాలోత్ శివ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్‌ను లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారని. ఫిబ్రవరి 15 నాడు ఆయన జయంతిని పండుగలా జరుపుకొంటారని. గిరిజనులకు దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారని. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని.సన్మార్గంలో తన జాతిని నడిపించి భారతదేశం లోని దాదాపు 11 కోట్ల బంజారాలకు ఆరాధ్య దైవంగా ఆయన నిలిచారని కాబట్టి ఫిబ్రవరి 15 నాడు సెలవుదినం గా ప్రకటించాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాళోత్ శివ నాయక్ , రాష్ట్ర అధ్యక్షులు బాణోత్ ఈరు నాయక్ , గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ,గార్ల ఎంపిపి బట్టు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు మాలోత్ వెంకట్ లాల్, సిపిఎం మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగావత్ బా స్కర్ నాయక్ గారు, రాష్ట్ర కార్యదర్శి బాణోత్ భోజ్యానా యక్ , గుగులోత్ బాలాజీ , గుగులోత్ భద్రు, మాలోత్ బి చ్చ, గంగావత్ శ్రీను, మాలోత్ లీలా అంగన్వాడి టీచర్ లు మరియు సంఘ నాయకులు ,ప్రజా ప్రతినిధులు కుల పెద్ద లు మాలోత్ బిక్షం, మూడు కృష్ణ , గుగులోత్ హాతిరాం, గుగులోత్ సక్రు,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిద్దాం




తొర్రూరులో వామపక్ష కార్మిక రైతు సంఘాల మహాప్రదర్శన

**తొర్రూరు, ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి ):** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, కార్పొరేట్ మద్దతు విధానాలను వ్యతిరేకించాలని వామపక్ష కార్మిక రైతు సంఘాల నాయకులు అన్నారు. కేంద్ర కార్మిక కర్షక సంఘాలు ఇచ్చిన దేశవాపిత కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో వామపక్ష రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి, ఆంధ్ర బ్యాంకు మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు ముంజంపల్లి వీరన్న, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఆలకుంట్ల సాయలు, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిన్నాల స్వామి లు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ రంగానికి ఊడిగం చేస్తూ మతతత్వ విధానాలను అనుసరిస్తూ, కార్మిక కర్షకుల లక్షలాది కుటుంబాలను బజారు పాలు చేస్తున్న ,కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారం లోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ ,కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని వారు ఎద్దేవా చేశారు. మోసపూరిత నినాదాలు తప్ప సామాన్య ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను నిరసిస్తూ దాదాపు సంవత్సరం పాటు జరిగిన రైతాంగపు పోరాటానికి తలవగ్గిన కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు చేయమని హామీ ఇచ్చింది. కానీ వాటిని పూర్తిగా ఇంతవరకు రద్దు పరచలేదు పైగా ప్రభుత్వం నిర్ణయించే రైతుల అన్ని రకాల పంటల కనీస మద్దతు ధరను భారత దేశవ్యాప్తంగా అమలు చేయటం కోసం మద్దతు ధర చట్టం రూపం తీసుకురావాలని, రైతు సంఘాలు డిమాండ్ చేసిన ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. అలాగే ఈ దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వమని కోరితే ఇంతవరకు దాని అమలుకు ఏ మాత్రం ప్రయత్నాలు జరగలేదు అదేవిధంగా దేశవ్యాప్తంగా కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని అన్ని కార్మిక లకు ఈ చట్టాన్ని వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోమని కోరిన ఇంతవరకు ఆ కనీస వేతన చట్టాన్ని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది .అలాగే కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేస్తూ సహజ వనరులను మొత్తం కార్పొరేట్లకు దోచి పెట్టేలా ప్రభుత్వం ఉపయోగపడుతుందని వారు అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను వాళ్ళ చేతులకు అప్పజెప్పే విధంగా ప్రభుత్వం అవలంబిస్తున్నది కానీ రైతులు తమ డిమాండ్ల కోసం కదం తొక్కి చలో ఢిల్లీ కార్యక్రమం చేపడితే రైతాంగం మీద భాష్పవాయు ప్రయోగాలు సిమెంటు దిబ్బలతో ఢిల్లీ కార్యక్రమాన్ని విఫలం చేయటం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్న మొక్క బోని ధైర్యంతో రైతాంగం ఢిల్లీ సరిహద్దులలో తమ నిరసన కార్యక్రమాన్ని చేపడుతూనే ఉన్నారు. ఇటువంటి కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కనీస వేత చట్టాం అమలయ్యే వరకు అలాగే రైతాంగపు సమస్యల పరిష్కారం అయేంతవరకు ఐక్యమత్యంతో పోరాటాలు నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా అధ్యక్షులు హోమ బిక్షపతి, సిఐటియు మండల కన్వీనర్ జమ్మల శ్రీను, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు తొట్టి హరీష్, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సోమిరెడ్డి, సాయిమల్లు, గణపురం లక్ష్మణ్ మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, మంగళపల్లి ప్రసాద్, వెంకన్న, రాంనర్సయ్య,ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు హనుమాన్ల రేణుక, శోభ అరుణ శ్రీదేవి, అంగన్వాడి టీచర్స్ , వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు గండి శైలజ సాంబలక్ష్మి వెంకటలక్ష్మి మనోధర, ప్రవేట్ స్కూల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జగన్, షరీఫ్, ప్రశాంత్ , యాకూబ్, మంగళపల్లి మల్లయ్య, ఎల్లయ్య, వీరన్న వెంకన్న ప్రభాకర్, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గద్దల అంజయ్య, రామచందర్, మంగళపల్లి శ్యాంసుందర్ ,మంగళపల్లి మధు, గజ్జి యాకయ్య, అన్ని రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ సేవలను ఉపయోగించుకోండి

### *తక్కువ ప్రీమియంతో ఎక్కువ ఇన్సూరెన్స్ కవరేజ్

**గార్ల, ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):** గార్ల మండలం గార్ల గ్రామ పంచాయితీ కార్యాలయం లో గురువారం పోస్టల్ సేవల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా పోస్టల్ అధికారి కోటేశ్వరరావు మాట్లాడుతూ పోస్టల్ లో ఏక్సిడెంట్ ఇన్సూరెన్స్ యొక్క సేవలను ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు. గార్ల పోస్ట్ మాస్టర్ నాగరాజు మాట్లాడుతూ గ్రామాలలో పోస్టల్ శాఖ ద్వారా అందుతున్న ఆర్ధి ఆర్ పి ఎల్ ఐ పి ఎల్ ఐ ప్రమాద బీమా టాటా ఏసీ వారి సేవలు అందరు ఉపయోగించుకొని ప్రయోజనాలు పొందుతూ ఆర్థికంగా లాభాలు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా పోస్టల్ అధికారి కోటేశ్వరరావు మరియు గార్ల పోస్ట్ మాస్టర్ నాగరాజు తదితర పోస్టల్ సిబ్బంది అధికారులు తో పాటు మండల నాయకులు మాలోత్ వెంకట్ లాల్, కందూనూరి శ్రీనివాస్,ఏసుమళ్ళ రాజశేఖర్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



## మంగపేట మండలంలో నూతన ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్

**మంగపేట.ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి):** మంగపేట మండలం లో ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కస్తూరిబాయి వృద్ధాశ్రమంలో 25kg బియ్యం, పండ్లు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనా తో ఈ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు,ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గుడివాడ శ్రీహరి, సలహాదరులు, గుండేటి రాజుయాదవ్, చల్లగురుగుల తిరుపతి, సాధనపల్లి కరివర్ధన్ ,గౌని రమేష్ ,పిల్లలమర్రి వేణు,ముప్పారాపు సందీప్,మూగల రాము, సాయి, తదితరులు పాలుగోన్నారు.

## సకాలంలోకళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందించాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి)ఫిబ్రవరి 16,** కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను సకాలంలో అందించాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగమల రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ కుల మతాలకు, వివిధ రాజకీయ పార్టీలకు అతీతంగా వివాహము జరిపించిన వధువు తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందించాలని ఆయన తెలిపారు గత ఎనిమిది నెలలుగా నవ దంపతులకు చెక్కులు అందలేదన్నారు.తక్షణమే సంబంధించిన అధికారులు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులను అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి కుర్రపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఎస్సైగా భవాని సేన్ బాధ్యతలు



**కాళేశ్వరం ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):** మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా శుక్రవారం రోజున భవాని సేన్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కాళేశ్వరం ఎస్సై గా విధులు నిర్వహించిన లక్ష్మణ్ రావు బదిలీపై వెళ్లగా నూతనంగా ఎస్సై భవాని సేన్ బాధ్యతలు స్వీకరించారు. కాళేశ్వరం లో ఉన్న గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని యువత చెడు మార్గంలో వెళ్లకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని తన పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఎస్సై భవాని సేన్ కు పోలీస్ సిబ్బంది ఆహ్వానం పలికారు.

## నూతన తాసిల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**టేకుమట్ల ఫిబ్రవరి 16 ప్రజాజ్యోతి న్యూస్** మండల నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి ని శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, మాజీ ఉపసర్పంచ్ కూర రాజిరెడ్డి, మండల నాయకులు లింగంపల్లి కిరణ్ రావు, శ్రీపతి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవ చైతన్యహై స్కూల్‌లో ఘనంగా రథ సప్తమి వేడుకలు

**టేకుమట్ల ఫిబ్రవరి 16 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని వెలిశాల గ్రామంలో నవ చైతన్య హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్.మధు, కారుకూరి నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం రథసప్తమి సూర్యుడు ఉదయించిన రోజుగా పురాణాలు చెబుతున్నాయి. సమస్త జీవకోటికి మూలాధారం సూర్యుడు లేకపోతే భూమి మీద ఏ జీవికి మనుగడ ఉండదు అలాంటి సూర్య భగవానుని పుట్టినరోజు సందర్భంగా పిల్లల చేత సూర్య నమస్కారాలు చేయించారు. ఈ సూర్య నమస్కారాలను 12 భంగిమలతో ఉపాధ్యాయులు చేస్తూ పిల్లల చేత చేయించడం జరిగింది సూర్య నమస్కారాల వలన కలిగే లాభాలను పిల్లలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సుమలత, ప్రియాంక, నితీష తదితరులు పాల్గొన్నారు.





## ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో ర్యాలీ

**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 16,** మండల కేంద్రంలో శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ ఆశా కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయినప్పటికీ రైతన్న కార్మిక ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదని వారు తెలిపారు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం నేడు ఉద్యోగ కల్పన పడిపోయి నిరుద్యోగంతో 50 సంవత్సరాల వెనక్కి తీసుకెళ్లారని తెలిపారు. శ్రామికుల నిజ వేతనాలు 20% వరకు తగ్గాయి అన్నారు. 2023లో పాలకులు కార్పొరేటర్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలు మాఫీ చేశారని అన్నారు బిజెపి ప్రభుత్వం ఆయననే ధరలు కనివిని రీతిలో 30% నుండి 56% వరకు పెరిగాయని తెలిపారు సింగరేణిలోని నాలుగు బొగ్గు గనులకు వేలం వేయడానికి విష ప్రయత్నం చేస్తున్నదని అనేక త్యాగాలతో పోరాడు తెలుసుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్లను తెస్తుందన్నారు. విద్యుత్ సవరణ చట్టం ద్వారా విద్యుత్ రంగం ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని నిలుపుదల చేయాలన్నారు. సుదీర్ఘకాలంగా సంయుక్త కిసాన్ చేస్తున్న డిమాండ్‌ను అమలు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల ఆశ వర్కర్లు రాధిక,సాయి వేద,సుమలత, లక్ష్మి,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



**మంగపేట,ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి):** కమలాపురంలోని పల్లె ప్రకృతి వనంలో కొంతమంది అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి గురించి గ్రామపంచాయతీ వారికి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పిర్యాదు చేయడం జరిగింది.పల్లెప్రకృతి వనంలో కొంతమంది ఆకతాయిలు మద్యం సేవించి సీసాలు ప్లాస్టిక్ కవర్స్ అందులో వేస్తున్నారు.దీని గురించి ఈ రోజు కమలాపురం గ్రామపంచాయతీ కారొబార్ కొమిరెల్లి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్ మాట్లాడుతూ పల్లెప్రకృతి వనం ముందు ఈవిధంగా చేసేవారి పై తగు చర్యలు తీసుకోబడుతుంది.అని జరిమాన ఉంటుంది.అని ఒక బోర్డ్ పెట్టాలని గ్రామపంచాయితి వారు వీటిపై దృష్టి పెట్టాలని చెప్పారు ఈ కార్యక్రమంలో గౌరవసలహాదారులు కొలగట్ల నరేష్ రెడ్డి , జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, కార్యవర్గ సభ్యులు రోహిత్, ఇంత్యాజ్ పాల్గొన్నారు.

## రేణుక చౌదరి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**గార్ల, ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ పార్టీ శ్రీమతి రేణుక చౌదరి ని నియమించడం పట్ల గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.స్థానిక గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు మిఠాయిలు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ కేంద్రమంత్రి వర్యులు శ్రీమతి రేణుక చౌదరి గారికి రాజ్యసభ సీట్ కేటాయించిన సోనియా గాంధీ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో గతంలో మాదిరిగాను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న గార్ల మండలంలో చేసిన అభివృద్ధి పనులే కాక మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీమతి రేణుకా చౌదరి గారు శ్రీకారం చుట్టాలని మండలం అభివృద్ధి పథంలో నడిపించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణా గౌడ్, జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శ్రీమతి శంషాబాద్ బేగం, మాజీ ఎంపీపీ ఎంపిటిసి సభ్యులు మాలోత్ వెంకట్ లాల్ మాజీ వార్డు సభ్యులు సభ్యులు కోలా కుమార్ గౌడ్, దీకొండ రాము, యూత్ కాంగ్రెస్ నాయకులు రామ్ సింగ్ నాయక్, యాకూబ్ పాషా ,శ్రీకాంత్,చరణ్, బండి మంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

తుంగతుర్తి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి
విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైంది. మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. దేవుని గుట్ట తండా గ్రామానికి చెందిన గుగులోతు మాజీ భర్త చనిపోవడంతో రెండు మేకలను





సాదుకుంటూ చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. రోజు మాదిరిగానే సాయంత్రం ఇంటికి వచ్చి భోజనం చేసి నిద్రిస్తుంది. అర్ధరాత్రి గుడిసెలో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు లేచాయి. గుడిసెకు అంటుకుని మంటలు ఎగిసి పడుతుండడంతో గమనించిన మాజీ పరుగులు తీసి కేకలు వేశారు. స్థానికులు స్పందించి నీటిని తీసుకువచ్చి మంటలు ఆర్పివేశారు. ప్రమాదంలో గుడిసెలో ఉన్న రెండు మేకలు, గృహోపకరణాలు, క్వింట బియ్యం, రూ. 12000 వేలు, తులం బంగారం కాలిపోయాయి. తుంగతుర్తి ఆర్ ఐ రవీందర్ రెడ్డి సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా చేశారు. సుమారు రూ. 1,00,000/- లక్ష ఆస్తినష్టం జరిగిందని, ఇట్టి పంచ నామాను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

## అంబేద్కర్ ప్రతిమను బహుకరించిన ఎస్సీ ఎస్టి ఉద్యోగుల సంఘం నాయకులు

నడిగూడెం, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి:
మండలంలో నూతననంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ జి. అజయ్ కుమార్ ను మండలంలోని ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటంను బహుకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, ఏపూరి పర్వతాలు, శ్రీధర్, నందిగామ ఈశ్వర్, ఎ వెంకటేశ్వర్లు, రవికిష్ణ, కె శాంతయ్య, నాగరాజు, సిహెచ్ సాంబయ్య, శ్రీనివాసు, అంబేద్కర్, కోటయ్య మహేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్నా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిజికల్ డైరెక్టర్ గా ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన శిరీష

భువనగిరి,ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి న్యూస్)
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన శిరీష గురుకులం లో ఫిజికల్ డైరెక్టర్ గా ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక అయ్యారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎల్బి



స్టేడియం లో జాయినింగ్ లెటర్ అందుకున్నారు.
ఇంత చిన్న వయసులో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం తో పలువురు ఆమెను ప్రశంశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుండి ప్రభుత్వం ఉద్యోగం రావాలానే సంకల్పంతో చాలా కష్టపడ్డానని నేటికీ నా కల నెరవేరిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి వారి జీవితాలకు పునాదులు వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి యాదాద్రి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.

## నిడమనూరు ఎంపిడివోగా గుర్రం వెంకటేశం బాధ్యతలు స్వీకరణ

నిడమనూరు,ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి):
పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా వివిధ జిల్లాలకు సంబంధించిన ఎంపిడివోల బదిలీలలో భాగంగా శుక్రవారం రాయ్ కోడ్ మండలం సంగారెడ్డి జిల్లా నుంచి బదిలీపై నల్లగొండ జిల్లా నిడమనూరు ఎంపీడీవోగా గుర్రం వెంకటేశం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం నిడమనూరు మండల ఎంపిడిఓగా పనిచేస్తున్న ప్రమోద్ కుమార్ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రాయ్ కోడ్ మండలం సంగారెడ్డి జిల్లా నుంచి నిడమనూరు ఎంపీడీవో గా గుర్రం వెంకటేశం నియమితులైయ్యారు. ప్రమోద్ కుమార్ 2018 ఫిబ్రవరి 9వ తేదీన నిడమనూరు ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన ప్రమోద్ కుమార్ ఆరు ఏళ్ల పాటు మండలంలో తన సేవలు అందించారు.



## సీపీఎం-సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

### రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించాలి
### రైతుల హక్కులను కలరాస్తున నరేంద్రమోదీ ప్రభుత్వం

అడ్డగూడూర్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి న్యూస్ ః:
అడ్డగుడూర్ మండల కేంద్రంలో అంబెడ్కర్ చౌరస్తా లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నరేంద్రమోదీ దిష్టిబొమ్మను చూపుతూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులకు మల్టిపర్పస్ విధానం రద్దు చేసి ప్రభుత్వ ఉ



దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉప్పల శాంతి కుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని అన్నారు అదే విధంగా కాంట్రాక్టు అవుట్ సోర్స్ విధానం రద్దు చేసి ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారునరేంద్రమోదీ ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం అపాలని ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడాలని అదే విధంగా కాలపరిమితి ముగిసిన అన్ని షెడ్యూలు ఎంప్లాయి మెంట్ల కనీస వేతనాలన జీవోను సవరించాలి 2021 ను విడుదల చేసి 5 కనీస వేతనాల జీవోల గెజిటను వెంటనే అమలు చేయాలి ఆశల వర్కర్ల అంగన్వాడీల సమస్యలను పరిస్కరం ద్యోగులు గా గుర్తించి భవన కార్మికులకు సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని నరేంద్రమోదీ ప్రభుత్వని డిమాండ్ నరేంద్రమోదీ దిష్టి బోమ్మను దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గుడెపు ఎల్లయ్య సోమయ్య సీపీఐ నాయకులు నాగిరెడ్డి రెఖల హేమలత బెల్లి శ్రీకాంత్ %ూ×ఖీ% మండల కార్యదర్శి అంగన్వాడీ మండల అధ్యక్షురాలు సోమా నాగేశ్వరి రాములమ్మ,సుల్తానా మురాలిమ్మ కవిత విజయ ఆటో టౌన్ అధ్యక్షుడు గుడెపు పరమేష్,సురేష్ ప్రదీప్ పరుశురాములు థామస్ ఆశ వర్కర్ల ఎడ్ల అమృత నాగమణి కడియం సుమలత మగ్దలినమ్మ,సీఐటీయూ నాయకులు పనుమటి బిక్షం రాములు రవి సురేష్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలి

తుంగతుర్తి ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)
పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసేందుకు కేంద్రంలో ఉన్న మోడి సర్కార్ ప్రయత్నిస్తున్నదని,దాన్ని ప్రతి




ఒక్కరు తిప్పి కొట్టాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ రాజారాం నాయక్ లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక గ్రామీణ బంద్ సందర్భంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ పై ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను సహజ వనరులను కార్పొరేట్ పరం చేస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తుందని ఆరోపించారు. 2014 స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర కల్పించడం లేదని అన్నారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ ఎజెండాను ముందుకు తీసుకుపోతుందని విమర్శించారు. దేశసంపదను స్వదేశీ విదేశీ దోపిడీదారులకు అప్పచెబుతుందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలను,నిరుద్యోగ సమస్యను అదుపు చేయలేకపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు శ్యాంసుందర్, పున్నయ్య,కోట రామస్వామి, సిఐటియు నాయకులు పల్లా సుదర్శన్,అంతయ్య,ఎల్లయ్య, దేవరాజ్,ముత్తయ్య,బిల్డింగ్ వర్కర్స్ నాయకులు నాగేష్,ప్రభాకర్,శేఖర్,సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు పేర్ల నాగయ్య,గొడ్డలి నరసయ్య,కాసర్ల దుర్గయ్య,పరుశురాం,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు తడకమల్ల సంజీవ,షేక్ కాశీం, బాలకృష్ణ, సిపిఐ ఎంఎల్ ప్రతిఘటన నాయకులు మల్సూరు,సి పి యు ఎస్ ఐ నాయకులు మట్టపల్లి లింగయ్య, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన చలమల్ల

### ముందే చెప్పిన “ప్రజాజ్యోతి” దిన పత్రిక
### కాంగ్రెస్‌లో చేర్చుకున్న రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి
### పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా చేరికలు

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి) :
పార్లమెంట్ ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించింది. గతంలో కాంగ్రెస్ నుంచి వెళ్లిపోయిన నేతలతో పాటు ఇతర పార్టీలలోని ముఖ్య నాయకులను కాంగ్రెస్ లోకి ఆహ్వానిస్తున్నారు. అందులో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా పలువురు ముఖ్య నేతలతో పాటు మునుగోడు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన బిజెపి నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డిని కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఆయన మళ్లీ తన సొంత గూడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి దీపా దాస్ మున్షి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. “చలమల్ల కృష్ణారెడ్డి చూపు కాంగ్రెస్ వైపు” అనే శీర్షికన ప్రజాజ్యోతి దిన పత్రిక మూడు రోజుల ముందే వార్తను ప్రచురించింది. నేడు చలమల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజాజ్యోతి పత్రిక వార్తను నిజం చేశారు. మునుగోడు నియోజకవర్గం లో పార్టీని మరింత బలోపేతం చేసి పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. గత సాధారణ ఎన్నికలకు ముందు మునుగోడు కాంగ్రెస్ టికెట్ ను ఆశించిన చలమల కృష్ణారెడ్డికి నిరాశ ఎదురయింది. దీనితో చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ నుండి బిజెపి పార్టీలో చేరారు. బిజెపి నుంచి ఎమ్మెల్యేగా టికెట్ ను పొంది మునుగోడు అభ్యర్థిగా పోటీలో నిలిచారు. అతని పోటీతో మునుగోడులో నాడు ప్రముఖ పోటీ అనివార్యమైంది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు దీటుగా ప్రచారం నిర్వహించి పోటీలో ఉన్న అభ్యర్థులను హడలెత్తించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వీచిన గాలిలో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 40 వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. ఆ ఎన్నికల్లో చలమల్ల కృష్ణారెడ్డి 23 వేల ఓట్లును సాధించి తన పట్టును నిలుపుకున్నారు.

**కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అనుచరుల ఒత్తిడి**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తన అనుచరులంతా మళ్లీ కాంగ్రెస్ లోకి రావాలని చలమల కృష్ణ రెడ్డి పై ఒత్తిడి తెచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజలకు సేవ చేయాలని సూచించారు. దీనితో ఆయన బిజెపి పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. ఆ పార్టీ చేపట్టిన ఏ కార్యక్రమానికి ఆయన హాజరుకాకుండా ఉంటూ వచ్చారు. ఇటీవల ఆయన సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి చర్చలు జరిపినట్లు తెలుస్తుంది. మళ్లీ కాంగ్రెస్ లోకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన సూచనతో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లతో ను కలిసి మాట్లాడినట్లు తెలుస్తుంది. ఈసారి



చలమల్ల కృష్ణారెడ్డికి భువనగిరి పార్లమెంటు సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తుంది. లేదంటే భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ గా నైనా అవకాశం కల్పించనున్నట్లుగా తెలుస్తుంది. త్వరలో తన అనుచరుల అందర్నీ ఆయన కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించనున్నారు.

**మునుగోడులో మళ్లీ మొదటికొచ్చిన బిజెపి పరిస్థితి..**

మునుగోడు నియోజకవర్గం లో బిజెపి పార్టీ పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చినట్లుంది. గతంలో ఆ పార్టీ తరఫున బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోంగిడి మనోహర్ రెడ్డి రెండు దఫాలు మునుగోడు ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అప్పట్లో పదివేల పైచిలుకు ఓట్లను సాధించారు. గత సంవత్సరం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ నుంచి బిజెపి పార్టీలోకి చేరి ఉపఎన్నికలు తీసుకొచ్చారు. ఉప ఎన్నికల్లో బిజెపికి 80 వేల పైచిలుకు ఓట్లను సాధించారు. సాధారణ ఎన్నికల నాటికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన సొంత గూడు కాంగ్రెసులో చేరి మునుగోడు ఎన్నికల్లో పోటీ చేశారు. అదే సమయంలో చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ ను వదిలి బిజెపిలో చేరారు. బిజెపికి అభ్యర్థి లేదు అనుకుంటున్నా తరుణంలో చలమల కృష్ణారెడ్డి బిజెపి నుంచి మునుగోడు అభ్యర్థిగా పోటీలో నిలిచారు. మళ్లీ చలమల కృష్ణారెడ్డి బిజెపి నుంచి కాంగ్రెస్ లో చేరడంతో బిజెపికి మళ్ళీ గొంగిడి మనోహర్ రెడ్డినే మునుగోడుకు పెద్దదిక్కుగా మారారు. ఇతర పార్టీల నుంచి బిజెపిలోకి బలమైన నేతలు వచ్చి వెళ్ళి పోతుండడంతో మళ్లీ ఎన్నికల నాటికి ఎవరో ఒక నాయకుడు వచ్చి బిజెపిని ఆదుకోకపోతారానీ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారి

నాంపల్లి,ఫిబ్రవరి,16(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారి సిహెచ్ యోగేంద్రనాథ్ సాధారణ మానీటరింగ్ లో భాగంగా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టికలు, విద్యార్థుల హాజరు ,క్యాష్ బుక్, స్టాక్ రిజిస్టర్లు,స్టాక్ ,స్టోర్ రూమ్స్ పరిశీలించారు. అలాగే రికార్డ్స్, రిజిస్టర్లు అప్డేట్ ఉండడంతో, స్టాక్ కరెక్ట్ ,స్టోర్ రూమ్స్ పరిశుభ్రంగా ఉండడంతో వారు సంతృప్తి వ్యక్తం చేసినట్లు పాఠశాల ప్రత్యేక అధికారిని డి .విజయ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టం ఎనలిస్ట్ బిక్షం, ఫుడ్ ఇంచార్జ్ శ్రీలత, అకౌంటెంట్ సంపూర్ణ, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## స్మశాన వాటికలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి

### కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు షరీఫ్

భువనగిరి,ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి న్యూస్)
భువనగిరి పట్టణంలోని స్మశాన వాటికలో అభివృద్ధి పనులు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు రెహాన్ షరీఫ్,ఫారూఖి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదిన ముస్లిం ల అతి పవిత్రమైన పండుగ షబ్ ఏ బరాత్ రోజు ముస్లిం లు మసీదులలో జాగారం నిర్వహించి రాత్రి సమయం లో స్మశాన వాటిక లకు వెళ్తారని భువనగిరి పట్టణంలో ఈద్గాలో ఉన్నటువంటి స్మశాన



వాటిక లో మరియు ఖాజీ మహేల్లా లో ఉన్న స్మశాన వాటికలో మరియు హైదరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న స్మశాన వాటికలో బుర్హనియ దర్గా,స్మశాన వాటికలలో పారిశుధ్య పనులతో పాటు,అన్ని మసీదుల పారిశుధ్య పనులు నిర్వహించి లైట్ లు ఏర్పాటు చేసి నీటి వసతి కల్పించాలని కోరారు. అలాగే రంజాన్ మాసం కూడ వచ్చే నెల ప్రారంభం అవుతుందని ప్రత్యేకం గా నిధులు కేటాయించి శాశ్వత పరిష్కారం చేయగలరని అన్నారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ ప్రతి సంవత్సరం లాగా ఈసారి కూడా స్మశాన వాటికల వద్ద మసీదుల వద్ద పనులు నిర్వహించి లైట్లు ఏర్పాటు చేస్తారని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు మునజిర్, ఇర్ఫాన్,అల్తాఫ్,మలిక్,ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## దీవెన ఫౌండేషన్ చేయూత

మునుగోడు ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి):
దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన గోలి ఆదినారాయణ అనే వికలాంగుడికి 5000 రూపాయల చెక్కును అందించి



కుటుంబానికి చేయూతగా నిలిచిన దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుషిపాక వెంకటయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ పరిధిలో నిరుపేదలైన కుటుంబాలకు అండగా ఉండి వారికి మా సంస్థ తోచినంత సహాయం చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూదరిసైదులు,మంగి మహేష్,కోరే పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ నాయకులు అశోక్, గోపన్నలను కోర్టులో హాజరు పరచాలి.

### విలేకరులతో మాట్లాడుతున్న సిపిఐ ఎంఎల్ డివిజన్ నాయకుడు ఇక్కిరి సహదేవ్.

ఆలేరు, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి): ఈనెల 14న బయ్యారంలో అరెస్టు చేసిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్, గోపన్నలను పోలీసులు తక్షణమే కోర్టులో హాజరు పరచాలని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కళ్లెపు అడవయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేర్ పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అశోక్,




గోపన్నలను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నట్లు వారి ప్రాణాలకు ఎటువంటి హాని తలపెట్టకుండా వెంటనే వారిని కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వారి వెంట పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్, రైతు కూలి సంఘం నాయకుడు మామిడాల బాల మల్లేష్, కైసా రాందాస్, బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతుల హక్కులను కలరాస్తున నరేంద్రమోదీ ప్రభుత్వం

నడిగూడెం, ఫిబ్రవరి 16 ,ప్రజా జ్యోతి:
మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మె లో భాగంగా సూర్యాపేట జిల్లా నడిగూడెం




మండల కేంద్రంలో కార్మిక, కర్షక సంఘాల ర్యాలీలో పాల్గొన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతు కార్మిక చట్టాలు వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, సిఐటియు జిల్లా నాయకులు కోరుట్ల శ్రీనివాస్, అనంతల కృష్ణయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు వీరాంజనేయులు, సిఐటియు నాయకులు ఎస్కే లతీఫ్ బాబు, వల్లపు శ్రీను, పల్లపు తిరుమలి, గుంజే పెద్ద ఎంకన్న, మహబూబ్,కోటయ్య, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

# నిజం షుగర్ ఫ్యాక్టరీ ప్రభుత్వ పరం చేసుకోవాలి

– బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 :** భోజనం నిజం షుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పరం చేసుకొని రైతులకు, కార్మికులకు ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యే%శీ%డల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బోధన్ నియోజకవర్గంలోని రైతులను, కార్మికులను, ప్రజలను ఆదుకోవాలంటే వెంటనే ప్రభుత్వం నిజం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించి, ప్రభుత్వ పరం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసినటువంటి కమిటీ సిఫారసును వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారం కోసమే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 100 రోజుల్లో చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారం దాహాన్ని తీర్చుకున్నారని, ప్రభుత్వ పరం మాత్రం చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కూడా చొరవ చూపి, నిజం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వపరం చేసి, ప్రజలను, కార్మికులను, రైతులను ఆదుకునేందుకు కమిటీ ఏర్పాటు లో సభ్యుడై ఉన్నందున వెంటనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలన్నారు. రెంజల్ మండలంలో గోదావరి మంజీరా నదుల నుండి భారీ ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని, సాయంత్రం నుండి తెల్లవారుజాము వరకు భారీ ఎత్తున టిప్పర్లు ట్రాక్టర్లు, లారీల ద్వారా రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలుగుతున్న పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ లోలపు రజిని, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్ జిల్లా నాయకుల న్యావనంది గోపాల్, మాజీ ఎంపిటిసి కిషోర్, బిజెపి నాయకులు పోచయ్య, పోశెట్టి, సాయిబాబా, రవి, సాయి గౌడ్, సాయి రెడ్డి తదితరులు ఉన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 16 :** గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణం చేపట్టందుకై గ్రామానికి చెందిన ఆగంటి సాయిబాబా గౌడ్ తన సొంత డబ్బులను విరాళం అందజేసి ఆలయ నిర్మాణానికి కృషి చేశారు. శుక్రవారం మండలంలోని బాగేపల్లి గ్రామానికి చెందిన సాయిబాబాగౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి హనుమాన్ ఆలయం పూర్తి స్థాయి వరకు నిర్మాణం చేపట్టేందుకై 5,55,555/ రూపాయలను విరాళంగా గ్రామ ఆలయ కమిటీ నిర్వాహకులకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు సాయ గౌడ్, గోపాల్, ఎంపీడీవో శంకర్, సూపర్డెంట్ శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ పాముల సాయిలు, కార్యదర్శి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ ఆగంటి సురేందర్ గౌడ్, గ్రామస్తులు గోపి, రాములు, సాయిలు, ఆగంటి కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## కన్నుల పండుగ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం





**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 16 :** శ్రీశ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని వెంకటేశ్వర ఆలయంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఉదయం నుండి అభిషేకాలు, అలంకరణలు కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. గ్రామ ఆచార సాంప్రదాయం మేరకు గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం రథసప్త పర్వదినాన్ని పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కమిటీ నిర్వాహకులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారి పల్లకి ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గాండ్ల నాగరాజు, ఉపాధ్యక్షులు మోహన్, కార్యదర్శి శంకర్, కోశాధికారి బాలయ్య, సంయుక్త కార్యదర్శి ప్రవీణ్, గ్రామ పెద్దలు పోతన్న , మైని మోహన్, జల్లయ్య, ఓడెక్క మోహన్, శీను, పోశెట్టి, మహిళలు, యువతి, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామాలయాన్ని దర్శించుకున్న బీజేపీ నాయకుడు అబ్బి గాండారం



**(నందిపేట్, ప్రజాజ్యోతి)** నందిపేట్ మండలం వన్నెల్ కె గ్రామ మాజీ సర్పంచ్ బి జె పి జిల్లా నాయకుడు అబ్బి గంగారాం కార్యకర్తలతో కలసి అయోధ్య తీర్థ యాత్ర కు వెళ్లారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సౌకర్యార్థం ట్రైన్ సౌకర్యాన్ని కల్పించి అయోధ్య తీర్థయాత్రకు పంపించిన ఎంపీ అరవింద్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల అయోధ్యలో ప్రతిష్టించిన శ్రీ రామ్ లాల్లా విగ్రహ దర్శనానికి దేశ నలుమూలల నుండి ప్రజలు తరలి వెళ్తున్నారు. నిజామాబాద్ జిల్లా నుండి అయోధ్యకు వెళ్లలనే కోరిక గల ప్రజల సౌకర్యం కొరకు నిజామాబాద్ ఎం పి అరవింద్ చొరవతో భారత రైల్వే శాఖ నిజామాబాద్ నుండి అయోధ్య కు ప్రత్యేక రైల్ ప్రారంభించింది, మండలానికి చెందిన పలువురు శ్రీ బాల రామున్ని దర్శించుకున్నారు

## భవిత కేంద్రంలో ప్రత్యేక విద్యతోపాటు వ్యాయామ పరీక్షలు



**గాంధారి మండలం (ప్రజా జ్యోతి )ఫిబ్రవరి 16** మండల కేంద్రంలోని భవిత దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలల్లో పరిసర గ్రామాల దివ్యాంగులైన నరాల బలహీనతతో బాధపడుతున్న విద్యార్థులకు ప్రతి వారము వ్యాయామ పరీక్షలు నిర్వహిస్తామని ప్రత్యేక ఉపాధ్యాయులు పెంటయ్య,సాయన్నలు తెలిపారు. క్యాంపులో మొత్తం ఎనిమిది మంది దివ్యాంగులు హాజరయ్యారు. ఇందులో భాగంగా డాక్టర్ సారిక వ్యాయామం చేశారు. దివ్యాంగులకు తల్లిదండ్రులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం చేయించాలని డాక్టర్ తెలిపారు.

## పిట్లంలో విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు

**పిట్లం ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి** పిట్లం మండల కేంద్రంలోని భవిత సెంటర్లో శుక్రవారం విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించినట్లు డాక్టర్ విశాలాక్షి తెలిపారు. 10మంది విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు చేశారు. ఎంఈఓ దేవి సింగ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నిత్యం వ్యాయామం చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమల్ కిషోర్, గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగులు సేవాభావంతో పనిచేసి ప్రజల్లో గుర్తింపు పొందాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 16.** అంకిత భావంతో పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందుతారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి డిఎల్పీవో గా పనిచేసిన సాయిబాబా బోధన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డిఎల్పి ఓ సాయిబాబాకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ కావడం సహజమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సేవా భావంతో పనిచేసి ప్రజల్లో గుర్తింపు పొందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, జెడ్పి సీఈవో చందర్, ఎల్లారెడ్డి, కామారెడ్డి డిఎల్పి ఓ లు సురేందర్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎరువుల యజమాన్యంపై రైతులకు అవగాహన సదస్సు



**నాగిరెడ్డిపేట ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి)** మండలంలోని పల్లెబోగుడతాండ గ్రామంలో శుక్రవారం ఎల్లారెడ్డి ఏడిఏ రత్నం ఆధ్వర్యంలో రైతులకు వరి పంటలో ఎరువుల యాజమాన్యం గురించి నేరుగా రైతు పొలాల్లో అవగహన కల్పించారు ఆమె మాట్లాడుతూ వరిలో కాంప్లెక్స్ ఎరువులను అడుగు మందుగా మాత్రమే వాడాలని సల్ఫర్ పోషకం కలిగిన కాంప్లెక్స్ ఎరువులు అధికంగా వాడడం వలన భూమి లోపల సల్ఫర్ దుష్ప్రభావం ఏర్పడుతుందని అడుగు ముందుగా డీఏపీ ఎరువును వాడుకోవాలని సూచించారు, అలాగే యూరియాను అవసరం ఉన్నంతవరకే వాడుకోవాలన్నారు, అధికంగా యూరియా వాడటం వల్ల చీడపీడలు మరియు అగ్గి తెగులు రావడానికి దారితీస్తుందన్నారు, ఆఖరి డోసు యూరియా వాడేటప్పుడు పొటాష్ ఎరువును ఎకరానికి 10 నుండి 15 కిలోలు కలిపి వాడాలని రైతులకు సూచించారు అలాగే గ్రామంలో పీఎం కిసాన్ పథకంలో ఈ కేవైసీ నమోదు చేసుకొని వారు తప్పనిసరిగా ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ శేఖర్, ఏఈఓ దివ్య, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి కథనానికి స్పందన

– రామాలయ భూముల పరిరక్షణకై హిందూ సంఘాలు అందరూ కలిసి రావాలి

– ఎండోమెంట్ చైర్మన్ హాజీ బాల్ రాజ్ విజ్ఞప్తి

– రామాలయానికి చెందిన 100 కోట్ల భూమి అన్యక్రాంతం

శీర్షికతో ప్రచురించిన ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన ఆలయ చైర్మన్ హాజీ బాల్ రాజ్



ప్రజాజ్యోతి

11 Feb 2024 - Page 1

బిచ్కుందలో రామాలయానికి చెందిన

100 కోట్ల భూమి అన్యక్రాంతం





**బిచ్కుంద ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని రామాలయానికి చెందిన 100 కోట్ల విలువ చేసే భూమి అన్యక్రాంతమైందని ఇటీవల ప్రజా జ్యోతి పత్రికల్లో ప్రచురించిన కథనానికి ఆలయ చైర్మన్ హాజీ బాల్ రాజ్ స్పందిస్తూ ఆలయానికి సంబంధించిన భూములపై పూర్వాపరాలు తెలియజేశారు ఈ సందర్భంగా హాజీ బాల్ రాజ్ మాట్లాడుతూ బిచ్కుంద లోని రామాలయ భూముల కోసం బిచ్కుంద వ్యాపారవేత్తలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వ్యాపారులు కింటాలు పై 25 పైసలు చొప్పున కొన్ని సంవత్సరాలపాటు కమిషన్ జమ చేసి ఆ డబ్బుతో రామాలయానికి రెండు ఎకరాల ఇరవై రెండు గుంటల భూమి కొనివ్వడం జరిగిందని అన్నారు. అట్టి భూమిని గ్రామంలోని కొంతమంది పెద్దలు ఒక కమిటీగా ఏర్పడి ఓ సదరు వ్యక్తిపై రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగింది. అనంతరం రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తి గ్రామంలోని కొంతమంది గ్రామ పెద్దలతో కుమ్మక్కై రామాలయ భూమిని ప్లాట్లుగా విభజించి వేలం ద్వారా కేవలం నామమాత్రపు ధరలు (5000 నుండి 10000 రూపాయల వరకు) మాత్రమే చెల్లించి కొన్ని ప్లాట్లు విక్రయించగా పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తులు మిగతా ప్లాట్లను డైరెక్ట్ గా రూపాయి చెల్లించకుండానే అప్పనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆలయ చైర్మన్ హాజీ బాల్ రాజ్ ఘాటుగా విమర్శించారు. ఇట్టి భూముల విక్రయాలకు సంబంధించిన చెల్లింపు రూపాయలు ప్లాటుకు కేవలం ఐదు వేల నుండి పదివేల రూపాయలు మాత్రమే చెల్లించినట్టు ప్రస్తుత ఆలయ చైర్మన్ హాజీ బాల్ రాజ్ వద్ద పూర్తి ఆధారాలు కలవని అలాగే చెల్లింపుల్లో కొంత భాగం చెల్లించినట్లు చూపెడుతూనే మరి కొంత భాగాన్ని బకాయి రూపంలో చూయించారని ఆయన తెలియజేశారు. గతంలో సిద్ధంశెట్టి నారాయణ అను వ్యక్తి రామాలయానికి చైర్మన్గా కొనసాగుతున్న సమయంలో విక్రయించిన భూములు పోను మిగతా భూమిని తమ కుమారుడైన సిద్ధంశెట్టి భగవాన్ పై వారసత్వ భూములుగా (పౌతీ) రిజిస్ట్రేషన్ చేయించినారని ఆలయ భూములు వారసత్వ భూములుగా ఎలా మార్చారని? ఇది ఎలా సాధ్యమైందని? ఆయన ప్రశ్నించారు. గతంలో పనిచేసిన మరొక రామాలయ చైర్మన్ ఆలయ భూమిలోకి వెళ్లే దారిలో షెడ్డు నిర్మించి ఆలయానికి సంబంధించిన కాంప్లెక్స్ నిర్మాణ దశలో ఉండగా ఒక సెటర్ స్థలాన్ని ధ్వంసం చేసి మరి ఆ షెడ్డు కు దారి చూయించి వారి దగ్గర నయానో భయానో పుచ్చుకున్నారు అనే ఆరోపణలు బహిరంగంగానే గుప్పుమంటున్నాయి ఈ విషయం వారికి తెలియదా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఈ భూముల క్రయవిక్రయాలపై ఆలయ చైర్మన్లే కాకుండా ఎండోమెంట్ అధికారుల ప్రమేయం కూడా ఉందంటూ ప్రజల అనుమతిస్తే ఆధారాలతో చూపిస్తానంటూ ఆయన బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఇంతటి అవకతవకలు జరుగుతున్న ఈ భూములను కాపాడటానికి ఇప్పటికైనా హిందూ సంఘాలన్నీ మమేకమై ఐక్యంగా పోరాడడానికి సిద్ధం కావాలని ఆయన పేరుపేరునా విజ్ఞప్తి చేశారు.

### ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**రుద్రూర్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :** గిరిజన బిడ్డల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 282 వ జయంతి వేడుకలను గురువారం రుద్రూర్ మండల కేంద్రంలోని సులేమాన్ నగర్ గ్రామంలో గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

### మండల విద్యాశాఖ అధికారిగా గణేష్ రావు



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 16 :** రెంజల్ మండల విద్యాశాఖ అభివృద్ధి అధికారిగా కులకర్ణి గణేష్ రావు బాధ్యతలను స్వీకరించారు. శుక్రవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించగా రెంజల్ మండల పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు సోమలింగం గౌడ్, సాయరెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాశాఖను మరింత పటిష్టంగా చేసేందుకు తన వంతు కృషిని, సహకారాన్ని అందిస్తానని ఎంఈఓ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ నోడల్ ఆఫీసర్ ఆంజనేయులు, టి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేషన్ నాయకులు రాజేందర్ సింగ్, రహమాన్, కిషోర్ ,మండల అసోసియేషన్ నాయకులు గోవర్ధన్, తాహెర్, రఫీక్, ఉపాధ్యాయులు గంగాధర్, గంగారాం, కరీం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

### నర్సరీలో మొక్కలను పరిశీలించిన ఎంపీడీవో




**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 16 :** నర్సరీ లోని మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో శంకర్ సూచించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కిసాన్ తాండ పరిధిలో ఉన్నటువంటి నర్సరీని ఎంపీడీవో పరిశీలించారు. వేసవి కలం సమీపిస్తున్న సందర్భంగా నర్సరీలో మొక్కల పెరుగుదలకు నిత్యం నీరును అందిస్తూ ఉండాలని, నిర్లక్ష్యంగా లక్ష్యంగా ఉండవద్దని క్షేత్ర సహాయకున్ని ఆదేశించారు. నర్సరీలో ఉన్న మొక్కల సంరక్షణను ఎప్పటికప్పుడు పర్యేక్షించాలన్నారు. ఆయన వెంట సూపర్డెంట్ శ్రీనివాస్, క్షేత్ర సహాయకుడు యాదగిరి ఉన్నారు.

### కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో



**రుద్రూర్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను శుక్రవారం నూతన ఎంపీడీవో సురేష్ బాబు స్థానిక మండల ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. పాఠశాలలోని గదులను పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట మాజీ ఎంపిడివో బాల గంగాధర్, జడ్పిటీసి నారోజీ గంగారాం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తోట్ల గంగారాం తదితరులు ఉన్నారు.

### మహేష్ గౌడ్, షబ్బీర్ అలీలకు శుభకాంక్షలు తెలిపిన మండల నాయకులు



**(ప్రజా జ్యోతి నందిపేట్)** ఎమ్మెల్సీగా,ప్రభుత్వ సలహాదారులుగా నియమింపబడిన తర్వాత మొదటిసారి నిజామాబాద్ కు వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ ,, మహమ్మద్ అలీ షబ్బీర్ లకు స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ పార్టీ శుక్రవారం చేపట్టిన భారీ స్వాగత ర్యాలీకి గల్లీ గల్లిలో కార్యక్రర్తలు స్వాగతం పలికారు. ఇట్టి ర్యాలీలో నందిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు జిల్లా కేంద్రానికి తరలి వెళ్లి ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ లకు ఘనంగా సన్మానం చేశారు

# ఆదర్శ విద్యాలయలో స్వర్ణోత్సవ వేడుకలు

**50 వసంతాలను పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్**

**జహీరాబాద్, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణం లోని ఆదర్శ విద్యాలయ పాఠశాలలో గురువారం రాత్రి పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తమ పాఠశాల 50 వసంతాలను పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి. రవికుమార్ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ ఆదర్శ విద్యాలయ పాఠశాల వ్యవస్థాపకులు బెజుగం రాజేశ్వర్, సదానందం, కమిటీ అధ్యక్షులు కల్వ చంద్ర శేఖర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆదర్శ విద్యాలయ స్వర్ణోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిథి పి. రవికుమార్ మాట్లాడుతూ... జహీరాబాద్ పట్టణంలో విద్యా వ్యవస్థలు లేని కాలంలో మొట్ట మొదటి పాఠశాలగా 1974 లో స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందించిన సంస్థగా 50 వసంతాలను పూర్తి చేసుకుందని ఇప్పటివరకు ఎంతోమంది విద్యార్థు లను విద్యావంతులుగా తీర్చిదిద్దిన దని ఆయన అన్నారు. సమాజంలో విద్యను ఒక వ్యాపారం గా కాకుండా ఈ ప్రాంత వాసులకు మంచి విద్యను అందించాలని ఒక సంకల్పంతో ఈ పాఠశాల ఏర్పడిందని వారు కొని యాడారు. జహీరాబాద్ పట్టణంలోని కొద్ది మంది వ్యాపారస్తులు ప్రారంభించిన ఈ పాఠశాల ఈ రోజు ఎంతోమంది విద్యార్థులకు చదువుల తల్లిగా ఎదిగినదని కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ పి. పద్మావతి రావు, మాట్లాడుతూ ఇక్కడ విద్యార్థుల్లో విద్యతోపాటు సంస్కారం దేశభక్తి మానవతా విలువలను పెంపొందించేలా వివిధ కార్యక్రమా లను తాము నిర్వహిస్తున్నామని తెలియచెప్పారు. విద్యార్థులు వివిధ రాష్ట్రాల సాంప్రదాయ నృత్యాలను భారతీయ శాస్త్రీయ నృత్యాలను జానపద నృత్యాలను ప్రదర్శించి ఇలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఆహ్వానితుల్ని అలరించారు.





తదనంతరం పాఠశాల కమిటీ సభ్యులందరికీ కమిటీ అధ్య క్షులు కల్వ చంద్రశేఖర్, శాలువా మేమొంటో బోకే తో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు, ది గ్రైన్ అండ్ సీడ్స్ మర్చంట్ కమిటీ సభ్యులు, పూర్వ కమిటీ సభ్యులు, ప్రిన్సిపల్ పద్మావతి రావు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలి



***టిఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**

**మెదక్ ప్రజాజ్యోతి :** నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ డిమాండ్ చేశారు, శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టిన భోజన విరామ సమయ ధర్నా లో ఆయన మాట్లాడుతూ అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమైక్య పిలుపుమేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా టీఎన్జీవో కేంద్ర సంఘం ఆధ్వర్యంలో ప్రధాన డిమాండ్లు నూతన పెన్షన్ విధానం రద్దు, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ మరియు ఉద్యోగుల ఆదాయ పన్ను పరిమితి 10 లక్షలకు పెంపుకై ఈరోజు ధర్నా చేపట్టడం జరిగిందన్నారు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం డిఆర్ఓ పద్మశ్రీకి మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫజలుద్దీన్, సంయుక్త కార్యదర్శులు చిరంజీవచార్యులు, శివాజీ, రాధా మెదక్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రామా గౌడ్, శ్రీకాంత్, తులసి రామ్, లవన్, సత్యనారాయణ, సలీం గంగకృష్ణ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## త్వరలోనే మెదక్‌కు సిటీ స్కానింగ్ సెంటర్

**– ఆరోగ్యశాఖ మాత్యులతో చర్చించిన నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**



**మెదక్, ప్రజాజ్యోతి :** నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెదక్ పట్టణానికి సిటీ స్కానింగ్ సెంటర్‌ను తీసుకురానున్న ట్లు మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శుక్రవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ్మాతో మాట్లాడానని, నియోజక వర్గ ప్రజలు సిటీ స్కానింగ్ లేకపోవడం వల్ల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోంటున్న విషయం పై ఆయన చర్చించారు. దీంతో సుముఖత వ్యక్తం చేసిన ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు త్వరలోనే మెదక్ పట్టణానికి సిటీ స్కానింగ్ ఏర్పాటు అయ్యేలా చర్యలు చేపడ్తానని పేర్కొన్నారని ఆయన తెలిపారు.

## ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో డ్రైవర్ల ధర్నా



**అల్లాదుర్గం ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా ఆటో యూనియన్ పిలుపుమేరకు శుక్రవారం అల్లాదుర్గం మండల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 161 జాతీయ రహదారిపై బైఠాయించి ఆటో డ్రైవర్లు ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోతున్నామని, సరైన ఆదాయం లేక, కుటుంబాలు పోషించలేక రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని వారు కోరారు. అనంతరం తాసిల్దార్ సతీష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ హై టెన్షన్ తీగలు తొలగించాలని అధికారులకు వినతి



**అల్లాదుర్గం ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)** ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ హై టెన్షన్ తీగలు తొలగించాలని వినియోగదారుల ఫోరం ప్రజావాణి కార్యక్రమంలో శుక్రవారం విద్యుత్ సి జి ఆర్ ఎఫ్ ఉన్నతాధికారులకు అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైవే రోడ్డు పక్కన విద్యుత్ హై టెన్షన్ తీగల ప్రాంతంలో ప్రభుత్వ హాస్పిటల్, తాసిల్దార్ , ఎంపీడీవో కార్యాలయాలు, చర్చి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి, నడిపి తండా, గ్యాస్ గోదాం ఇతర ప్రజా నివాస ప్రాంతాలు ఉన్నాయని, ఇవి ప్రమాదకరంగా ఉండడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వీటిని వేరే ప్రాంతానికి షిఫ్ట్ చేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయినా సమస్య పరిష్కారం కాలేదని,అల్లాదుర్గం నేషనల్ హైవే రోడ్డు పక్కన గల ఎన్ హెచ్ విద్యుత్ స్తంభాలకు విద్యుత్ హై టెన్షన్ తీగలు షిఫ్ట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు తదితరు లున్నారు.

## కంగ్టి ఎంపిడివోగా సత్తయ్య బాధ్యతల స్వీకరణ

**కంగ్టి, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి)** కంగ్టి మండల ఎంపిడివో గా సత్తయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వికారాబాద్ నుంచి బదిలీ పై కంగ్టికి వచ్చారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ముజఫరొద్దిన్ నిజామాబాద్ కు బదిలీ అయ్యారు. ఇన్చార్జి ఎంపీడీవో ముజఫరోద్దీన్ నుంచి నూతన ఎంపీడీవో సత్తయ్య బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహాయ సహకారాలతో మండల అభివృద్ధికి సేవలు అందజేస్తానని తెలిపారు. అనంతరం నూతన ఎంపీడీవో సత్తయ్య, బదిలీ అయిన ఎంపీడీవో ముజఫరోద్దీన్ లను మండల పరిషత్ అధికారులు, సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ ధనరాజ్, ఏపీఓ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ మండలాన్ని గజ్వేల్ రెవిన్యూ డివిజన్లోనే ఉంచాలి



- మండల సర్వసభ్య సమావేశం లోఏకగ్రీవ తీర్మానం చేసిన.
- ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్
- గ్రామాల్లో సమస్యలను పరిష్కరించే బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే
- నిర్లక్ష్యంగా వ్యావారించే అధికారులపై చర్యలు తప్పవు
-ఎంపీడీవో బాలయ్య
- అందరి సహకారంతో మండల అభివృద్ధి లక్ష్యం
- ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్

**రాయపోల్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** ప్రజల ఆకాంక్ష మేరకు రాయపోల్ మండలాన్ని గజ్వేల్ రెవిన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని శుక్రవారం జరిగిన రాయపోల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఎంపీపీ అధ్యక్షురాలు కల్లూరి అనిత శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి. ఆయా గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల సమావేశంలో వివిధ శాఖ అధికారులు వారి వారి నివేదికలను సభ్యుల సమక్షంలో వివరించారు. ఈ క్రమంలోనే మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్ మాట్లాడుతూ రాయపోల్ మండలాన్ని గజ్వేల్ రెవిన్యూ డివిజన్ లో ఉంచాలని రాయపోల్ మండల ప్రజలకు ఇబ్బంది కాకుండా ఉంటుందని ఆయన అన్నారు దుబ్బాక డివిజన్లో రాయపోల్ మండలాన్ని కలిపితే 40 కిలోమీటర్ల దూరంతో పాటు అనేక ఇబ్బందులు రాయపోలు మండల ప్రజలు పడతారని ఆయన అన్నారు రాయపోల్ మండలాన్ని గజ్వేల్ డివిజన్లోని ఉంచాలని సర్వసభ్య సమావేశంలో సభ్యులు తోపాటు ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ మండల కోఆప్షన్ సభ్యులు ఫర్వేజ్ అహ్మద్ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి సమావేశంలో తీర్మానం చేశారు . అయితే రాయపోలు కూడా దుబ్బాక రెవిన్యూ డివిజన్ లో కలిపితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో కష్టమవుతుందన్నారు. గజ్వేల్ పది కిలోమీటర్లు ఉండగా. దుబ్బాక 40 కిలోమీటర్లు ఉంటుందని ప్రజలకు గోస తప్ప మేలు కాదన్నారు. ఈ నేపథ్యంలో మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులందరూ ఏకగ్రీవ తీర్మానం చేస్తూ రాయపోల్ మండలాన్ని గజ్వేల్ రెవిన్యూ డివిజన్లోనే ఉంచాలని సభ్యులందరూ తీర్మానం చేశారు. తమకు సమాచారం లేకుండా అధికారులు ఇష్టారాజ్యంగా వివరిస్తే ఊరుకునేది లేదని ప్రజా ప్రతినిధులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. కాగా మండల సమావేశం జరుగుతున్నప్పుడు పంచాయతీ కార్యదర్శులు తీసుకొని బయటకు వెళ్లడం పట్ల ఎంపీడీవో బాలయ్య వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశం జరిగినంత సేపు ప్రతి అధికారి కచ్చితంగా సమావేశంలో ఉండాలని. ప్రతి మండల స్థాయి అధికారి సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీపీ అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండా ప్రత్యేక అధికారులు ఇస్తా రాజ్యాంగ వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని పేర్కొన్నారు. జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచుల పదవి కాలం పోయిందని ఉన్నది ఎంపీటీసీలు తానేనని ఈ విషయాన్ని మండల జిల్లా స్థాయి అధికారులు గ్రహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికీ మండల అధికారులు ప్రోటోకాల్ లభించారని ఇప్పటికైనా అది పద్ధతులు మార్చుకొని ఎన్నికల్లో గెలిచిన తమకు సముచిత స్థానం కల్పించాలని. తమ వైపు నుంచి వారికి కూడా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బాలయ్య. తాసిల్దార్ దివ్య. మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్. ఎంపీటీసీలు ఇట్లు వెంకటయ్య లక్ష్మి మండల విద్యాధికారి నర్సవ. పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ బల్ల మహారాజ్. అంగన్వాడి సూపర్వైజర్ షబానా. విద్యుత్ శాఖ ఏఈ నాగరాజు. వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులకు అండగా ఉండే వారిపై గిరిజనుల సానుభూతి ఉంటుంది

**గోవింద్ మహరాజ్**



**జహీరాబాద్, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతిన్యూస్)** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు గురువారం నాడు నియోజకవర్గ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని బంజారా భవన్ లో ఘనంగా జరిగింది. సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల కోసం ప్రముఖ సమాజ సేవకులు ఖిజర్ యఫై 3 లక్షల సహకారం అందించడం పై హర్షం వ్యక్తం చేస్తూ భవిషత్తులో వారు ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆశీర్వదిస్తూ స్థానిక జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్, సజ్జరావు పేట మాజీ సర్పంచ్, జిల్లా బి ఎస్ ఎన్ ఎల్ మేంబర్ శంకర్ నాయక్ లు చెరో 1 లక్ష రూపాయలు సహకారం అందించి నందుకు వారికి కూడా గోవింద్ మహరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. జయంతి ఉత్సవాలను నిర్వాహక కమిటీ చైర్మన్ బాణోత్ ప్రేమ్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవాల్లో నియోజకవర్గ పరిధి లోని 54 తాండలకు చెందిన గిరిజనులు ఎంతో ఉత్సాహవంతంగా పాల్గొని, డిజె, బాజాబజంత్రీల మధ్య సాగిన సేవాలాల్ మహరాజ్ శోభ యాత్రలో యువతి, యువకులు, మహిళలు, పురుషులు భక్తి శ్రద్ధలతో కోలాటం, గర్భ డాన్స్, గిరిజన సంప్రదాయ నృత్యాలతో ముందుకు సాగుతూ మధ్యాహ్నం బంజారా భవనానికి చేరుకున్నారు. కార్యక్రమ నికి ముఖ్య అతిథిగా ఆధ్యాత్మిక గురువు గోవింద మహరాజ్ హాజరై జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ ఆశీస్సులతో గిరిజనులు సుఖ సంతోషాలతో ఉండాలని, పరమతలపై ప్రేమను కలిగి ఉండి అందరి మన్ననలు పొందేందుకు నిత్యం ప్రయత్నించాలని, తెలంగాణ రాష్ట్రంలోనే అద్భుతంగా జహీరాబాద్ ప్రాంతంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలను కమిటీ సభ్యులు ఇంత పెద్ద ఎత్తున శాంతియుతంగా నిర్వహించడం చూస్తుంటే మనసు పులకించి పోతుందని, రాబోయే రోజుల్లో కమిటీ సభ్యుల మధ్య ఇలాగే ఐక్యత సాగాలని, పరస్పర సహకారంతో అందరూ ముందుకు సాగి సేవాలాల్ మహరాజ్ ఆశీస్సు లతో అద్భుతాలు సృష్టించి అందరి చూపు తమ జాతి మీదే ఉండేటట్టు చేయాలని గోవింద్ మహరాజ్ అన్నారు. జయంతి ఉత్సవాల్లో హాజరైన భక్తుల కోసం ఏఐబిఎస్సెస్ జిల్లా అధ్యక్షుడు పవార్ శ్రీనివాస్ నాయక్ అన్నదానంతో పాటు ర్యాలీ ఆద్యంతం భక్తుల కోసం తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారు, వివిధ తాండల నుంచి వచ్చిన ప్రజల కోసం జయంతి ఉత్సవ కమిటీ వారు వాహన సౌకర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ బాణోత్ ప్రేమ్ సింగ్, బంజారా భవన్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ మోతీరం రాథోడ్, ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, సోషల్ మీడియా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ రాథోడ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు రవీందర్ చవాన్, వాసు నాయక్, ఉపాధ్యాయులు తులసి రామ్ రాథోడ్, రమేష్ టీచర్ గొట్టిగర్ పల్లి తండా, రమేష్ పోలీస్, చందర్ హోం గార్డు, హిరు రాథోడ్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మాజీ సర్పంచులు నాగు చవాన్, గోపాల్ మిర్జామ్ పల్లి, సంజీవ్ రాథోడ్ సజ్జరావుపేట, ఉమేష్ జాధవ్, చందర్ నాయక్, భీమ్ రాథోడ్ ఉగ్గెల్లి, రాజు రాథోడ్ పిచారేగడి తండా భక్తులు పాల్గొన్నారు.

## కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలపై

# పోరాటంతోనే హక్కులు సాధించు కోవడం సాధ్యం

*** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకూ పోరు ఆగదు**

*** బీజేపీ ప్రభుత్వ కార్మిక,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారీ ప్రదర్శన, సభ సీఐటీయూ**



**జహీరాబాద్, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ )** కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులను హరిస్తూ మతోన్మాద ఎజెండాతో కార్పొరేట్స్ కు లాభం చేస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగు తున్న కార్మికుల సమ్మె, గ్రామీణ భారత బందు సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు, ఆటోలు, బస్ లు, కార్లతో భారీ ప్రదర్శన నిర్వహించి గంజ్ లో భారీ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి. రాంచందర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం బిజెపి రెండోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని దాన్ని మనము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు. కార్మికులకు వ్యతిరే కంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించా లని పెంచిన నిత్యవసర సరుకులు ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు కన్ను ఎరజేస్తే బిజెపి కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడిస్తారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు, కార్మికులకు పెరిగిన రేట్లు కనుగుణంగా కనీస వేతన చట్టం ప్రకారంగా 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్, వివిధ పరిశ్రమలు రంగాల నాయకులు రాజిరెడ్డి, నర్సయ్య, సందీప్ రెడ్డి, నందమ్మ, సతీష్ చౌహన్, యశోదమ్మ, కామయ్య, పుష్ప ధనరాజ్, తబ్రేజ్, ఎల్లప్ప తదితరులు ఉన్నారు.



## నూతన తహసీల్దార్‌కు ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ )** కోహిర్ మండల తాహేసిల్దార్‌గా కల్హేర్ మండలంలో విధులు నిర్వహించి బదిలీపై వచ్చిన బాల శంకర్ శుక్రవారం నాడు మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నిన్నటి వరకు తహసిల్దార్ గా విధులు నిర్వహించిన శాంతకుమారి రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రం కాంగ్రెస్ నాయకులు, కోహిర్ కంటెస్టేడ్ సర్పంచ్ అభ్యర్థి మొహమ్మద్ హమేద్ బృందం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాహేసిల్దార్ బాల శంకర్ కు శాలువకప్పి పుల మలతో ఘనంగా సన్మానించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన తహేసిల్దార్ బాల శంకర్ మాట్లాడుతూ కోహిర్ మండల పరిధిలో నెలకొని ఉన్న భూ సమస్యలను అందరి సహకారంతో సమూలంగా పరిష్కరిస్తామని, ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకొంటమని, కళ్యాణా లక్ష్మి, షాది ముబారక్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటమని అన్నారు. కార్యక్రమంలో మొహమ్మద్ హమేద్ సీనియర్ నాయకులు, అహేమద్ బాలల, మొహమ్మద్ యూనిస్ కిరణ, అబ్దుల్ అలిమ్, ఖయ్యూం కైఫ్, ఆజ్మత్ కింగ్, సర్వర్ ఫిర్దోస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టౌర్నీని ప్రారంభించిన యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



**జహీరాబాద్, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ )** క్రీడల్లో గెలుపొటములు సహజమని గెలిచినవారు పొంగిపోకుండా ఓడిపోయిన వారు కృంగిపోకుండా ముందుకు సాగినప్పుడే క్రికెట్ లో నిజమైన గెలుపు సాధ్యమని యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ చవాన్ తెలిపారు శుక్రవారం నాడు జహీరాబాద్ మండల పరిధిలోని శాఖాపూర్ తండలో బంజారా క్రికెట్ టోర్నమెంట్ శేకాపూర్ తాండ మాజీ సర్పంచ్ లాలిబాయి నాగు చవాన్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవీందర్ చవాన్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి బ్యాటింగ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నాగు చవాన్ మాట్లాడుతూ క్రికెట్ ఒక జెంటిల్మెన్ ఆట అని, క్రీడల్లో అంకితభావం క్రమశిక్షణ చాలా అవసరం అని అన్నారు. టోర్ని విజేతకు 50 వెయ్యిల నగదు నాగు చవాన్, రన్నర్ జట్టుకు 30 వెయ్యిల రూపాయలను యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవీందర్ చవాన్ తరపున ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు రవీందర్ చవాన్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగు చవాన్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ ప్రేమ్ సింగ్, రవీందర్ చవాన్, యువకులు, క్రీడాకారులు, గ్రామస్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మదాసు రాములు గౌడ్

**రాయపోల్ ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి):** టీపీసీసీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా రాయపోల్ మండల పరిధిలోని తిమ్మకపల్లి గ్రామానికి చెందిన మాదసు రాములు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం గాంధీభవన్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవీ అప్పజెప్పినందుకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు . పది సంవత్సరాల టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పాలనలో పేద ప్రజలకు ఒరగపెట్టిదేమి లేదని గ్రహించి ఇటీవల తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక విజయమన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తన ఎంపిక కు సహకరించిన డిసిసి అధ్యక్షులు తూంకుంటా నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు హనుమండ్లకాడి కిష్టారెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చీమలదరి మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డికి అరుదైన అవకాశం

ఫిబ్రవరి 15. మోమిన్ పేట్. ప్రజా జ్యోతి

తన గ్రామాన్ని దేశంలోనే ఆదర్శవంతమైనటువంటిగ్రామంగాతీర్చినటువంటి తాజా మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి గారికి ఢిల్లీలో ప్రధానమంత్రి తో కలిసి కూర్చొని భోజనం చేసే అవకాశం లభించింది



వివరాలకు వెళితే గత సంవత్సరం 2023 రోజు భారతదేశంలో అత్యున్నతమైనటువంటి గ్రామపంచాయతీ గా ఎన్నిక చేస్తూ ప్రధానమంత్రి సంసాత్ గ్రామ యోజన కింద ఢిల్లీలో అవార్డు లభించడం జరిగింది. అప్పటినుంచి ఆ మారముల గ్రామాన్ని దేశంలో ఉన్నటువంటి మారుమూల రాష్ట్రాల నుంచి మరియు అంతర్జాతీయంగా కూడా డెలిగేట్స్ వచ్చి సందర్శించడం ప్రశంసించడం జరిగింది. తర్వాత రెండు రోజుల క్రితం కేంద్రంగా కమ్యూనికేషన్ల శాఖ మంత్రి ఏకంగా ఆ గ్రామాన్ని సందర్శించి దేశంలోనే అత్యున్నతమైనటువంటి డిజిటల్ గ్రామంగా గుర్తించడం జరిగింది. అందుకుగాను నరసింహారెడ్డి చేసినటువంటి కృషిని అభినందిస్తూ నరసింహ రెడ్డికిసంబంధించినటువంటి సమాచారాన్ని భారతదేశ ప్రధానమంత్రి కి చెప్పడం తర్వాత ప్రధానమంత్రి సంతోషిస్తూ స్పందిస్తూ ఆ సర్పంచ్ని నా దగ్గరికి తీసుకురండి తనతో ఒక పూట భోజనం చేయాలనుకుంటున్నాను అని తన ఆకాంక్షను తెలియజేసినాడు అట్టి విషయాన్ని కేంద్రం మంత్రిగారు నరసింహ రెడ్డి కి చెప్పగా వచ్చేవారం ప్రధానమంత్రి అబూదాబి నుంచి వచ్చిన తర్వాత ఢిల్లీలో ప్రధానమంత్రి తో కలిసి గ్రామ సమస్యల మీద గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేయాలనేటటువంటి అంశం మీద భారతదేశంలో ఉన్నటువంటి గ్రామీణ అభివృద్ధి శాఖ లో నరసింహారెడ్డి సేవల్ని వినియోగించుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం ప్రకారం తెలిసింది ఇట్టి విషయమై త్వరలో ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్ పీఎంఓ నుంచి ఒక ప్రకటన వెలువడనుంది.

## వికారాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎ.చెన్నమ్మ

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఎ.చెన్నమ్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.



వికారాబాద్ డిపిఆర్ఓ విధులు నిర్వహించిన మహమ్మద్ ఆరిఫోద్దిన్ గద్వాల్ డిపిఆర్ఓగా బదిలీ అయ్యారు. గద్వాల్ డిపిఆర్ఓ గా పనిచేసిన చెన్నమ్మ బదిలీపై వికారాబాద్ కు వచ్చారు. బాధ్యతలు చేపట్టే క్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లను వారి వారి చాంబర్లలో డిపిఆర్ఓ మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఇందర్ చేడ్ గ్రామ దేవత ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

బషీరాబాద్ ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి):

బషీరాబాద్ మండలం స్వగ్రామం అయిన ఇందర్ చెడ్ లో (ఊరెడమ్మ) గ్రామ దేవత ఉత్సవాల్లో శుక్రవారం రోజు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్



రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారి పూజలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ గ్రామదేవత ఊరడమ్మ తల్లి గ్రామ ప్రజలను సుఖసంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో తాండూర్ నియోజకవర్గం ప్రజలను చల్లంగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు పటేల్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి, శ్రీశైల్ రెడ్డి శ్రీనివాస్ చారి, మధుసూదన్ రెడ్డి, నరేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, సుభాష్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

– కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్

కూకట్ పల్లి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సబ్దర్ నగర్ లో శుక్రవారం కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ నూతనంగా ఏర్పాటు చేసిన మసీహా క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సబ్దర్ నగర్ లో డాక్టర్ ఇబ్రహీం ఆధ్వర్యంలో మసీహా క్లినిక్ ప్రారంభించుకోవడం జరిగిందని, సబ్దర్ నగర్ మరియు పరిసర ప్రాంతాల్లో ఎక్కువ శాతం పేద మధ్యతరగతి ప్రజలు నివసిస్తారని వారికి మెరుగైన వైద్యం మసీహా క్లినిక్ వారు అందించాలని కోరుతూ డాక్టర్ ఇబ్రహీం వారి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, షఫీ, అబ్దుల్ సలీం, తదితరులు పాల్గొన్నారు.



# కంది బోర్డు అంశంపై అసెంబ్లీ లో ప్రస్తావన

- గొల్ల కురుమలను గత ప్రభుత్వం మోసం చేసింది.
- ప్రాజెక్టుల మరమ్మత్తులకు నిధులు కేటాయించాలి
- నా పరాతిని తరలించే లారీల రాయల్టీని తగ్గించాలి
- నిధులు లేని జీవో పత్రాలు -
- అందుబాటులోకి జూనియర్, వృత్తివిద్య కళాశాలలు

తాండూర్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో భాగంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పలు సమస్యలపై గళం విప్పారు. తాండూర్ నియోజకవర్గంలో అనేక వనరులు ఉన్న సమస్యలు కూడా అంతే స్థాయిలో ఉన్నాయని అసెంబ్లీలో ప్రస్తావించారు. తాండూర్ పరిసర ప్రాంతాల్లో విస్తారమైన ఖనిజ సంపద ఉన్నప్పటికీ ఎన్నోరకాల ఇబ్బందులు ఉన్నాయన్నారు. పెద్దేముల్ మండలంలో సుద్ద నిక్షేపాలు ఉండగా తాండూర్ మండలంలో నాపరాతి గనులు అధికంగా ఉన్నాయన్నారు. వాటికీ అనుసంధానంగా చాలా వరకు పరిశ్రమలు కూడ నెలకొల్పటంతో సుమారు 15 వేలకు పైగా కార్మికులకు ఉపాధి లభిస్తుందని ప్రస్తావించారు. ముఖ్యంగా సుద్ద నిక్షేపాలు కల్గిన భూములకు ప్రభుత్వం ద్వారా లీజలు రావడం లేదని గుర్తు చేశారు. అదేవిదంగా రాయల్టీ చెల్లింపుల విషయంలో పొరుగు రాష్ట్రం కర్ణాటక తో పోలిస్తే మన రాష్ట్రంలోనే అధిక మొత్తంలో ఖర్చు అవ్వడం మూలంగా వ్యాపారస్తులకు భారంగా మారిందని రాయల్టీని తగ్గించేందుకు వెసులుబాటు కల్పించాలని కోరారు . నాపరాతి పరిశ్రమలు కొనసాగాక పోవడంతో ఉపాధి పొందుతున్న అనేక మంది కార్మికులకు ఇబ్బందిగా మారిందన్నారు. ప్రభుత్వం దృష్టి సారించి రాయల్టీ,గనుల లీజు విషయంలో వ్యాపారస్తులకు కార్మికులకు అండగా ఉండాల్సిన అవసరం ఉందని సభా దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నియోజకవర్గంలోని జుంటుపల్లి, కోట్ పల్లి సాగు నీటి ప్రాజెక్టులకు



అధిక మొత్తంలో నిధులు కేటాయింపు చేసి త్వరగా పనులు పూర్తి చేసే విధంగా చూడాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్థావించారు. అంతేగాక విద్యారంగానికి సంబంధించి తాండూర్ లో ఐటిఐ కళాశాలలో మౌలిక సదుపాయాలతో పాటు బషీరాబాద్ మండలంలో కేవలం జీవోలకే పరిమితం అయిన జూనియర్ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమయ్యే విధంగా చూడాలని సంబందించిన మంత్రిని కోరారు. గత రెండేళ్ల క్రితం అంతర్జాతీయ సంస్థ ద్వారా కంది పంటకు భౌగోళిక గుర్తింపు పొందిన ఇక్కడ ఉన్న రైతులకు మేలు జరగాలంటే కంది బోర్డుతో పాటు చేయాలని సభ దృష్టికి తీసుక వచ్చారు. వెంటనే స్పందించిన రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో చాలా సమస్యలు ఉన్నాయనేది ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాటలు విన్నానన్నారు. ఇట్టి విషయంను ముఖ్యమంత్రి దృష్టి కీ తీసుకెళ్ళి దశాల వారిగా సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రజా కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

బాలానగర్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :

ప్రజా కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించుతామని ఐలాపురం రాజశేఖర్ అన్నారు. దేశ వ్యాప్త సెక్టోరియాల్ భారత్ బంద్ సమ్మె పిలుపులో భాగంగా బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో సీఐటీయు ఆధ్వర్యంలో 600 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఐలాపురం రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా చేయడమే కనీస వేతనాలను నిర్ణయించే విధానానికి స్వస్తి పలికారన్నారు. కనీస వేతనాలను నెలకు రూ. 26 వేలను నిర్ణయించేందుకు అంగీకరించడని, తిరిగి కార్మికులకు 12ల పని విధానాన్ని తీసుకువచ్చిందని, అదే విధంగా వ్యవసాయ కూలీలకు జీవనాధారంగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకం బడ్జెట్ ను తగ్గిస్తూ ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిరాకరిస్తుందని, కేంద్రంలోని ప్రభుత్వం ఈ సమ్మెతో నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకుని ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఆరు గ్యారంటీలతో కూడిన సేకరణతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల వాటాలు అమ్మటం, ప్రైవేటుపరం చేయడం, కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి, ఫీల్డ్ అసిస్టెంట్స్ కస్తూర్బా, ఎన్ఆర్ హెచ్ ఎం లాంటి స్కీం వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనాలు రూ. 26 లు చెల్లించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి, నిత్యం పెరుగుతున్న ధరలను అదుపుచేసి నిత్యవసరాల వస్తువులపై జీఎస్టీని ఉపసంహరించుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ లకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో కార్మిక వర్గం తిరగబడక తప్పదని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మిక వర్గంతో పెట్టుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికులు సరైన సమయంలో సరైన తీర్పు ఇస్తారని కేంద్ర, రాష్ట్ర




ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మాజీ రాష్ట్ర నాయకులు వి. వెంకట నరసయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, ట్రాన్స్ పోర్ట్ రంగం మండల కార్యదర్శి పి. శంకర్, ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జి. కార్తీక్, రమణ, మల్లేష్, యాదవ రెడ్డి, భాషమ్మ, మౌనిక, పుష్ప, జైతున్, సంగీత, లక్ష్మీ సౌజన్య, సారిక, ఆనంద్, వినోద, శ్వేత, స్రవంతి, శ్రీదేవి, యమున, లక్ష్మి, వనిత తదితరులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన కార్మికులు

- నల్ల చట్టాలు రద్దు చేయాలనీ కేంద్రంపై నిప్పులు
- కేంద్రం దిగివచ్చే వరకు పోరాటం చేస్తాం
- కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఏఐటీయూసీ

తాండూర్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలనీ కోరుతూ కార్మిక సంఘం ఏఐటియు ఆధ్వర్యంలో నిరసన ధర్నాలు చేపట్టారు. వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కరణ్



కోట్ గ్రామ సమీపంలోని సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీతో పాటు పెన్నా ఫ్యాక్టరి వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అదేవిదంగా తాండూర్ మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం నాయకులు బాల శంకర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను 4 కోడ్ గా విభజించి , కార్మికుల పని గంటలను పెంచి, కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తూ, పెట్టుబడిదారుల కు మేలు చేకూర్చే విధంగా పనిచేస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు . అలాగే దేశవ్యాప్తంగా, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చిన , కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తుందన్నారు, అంతే గాక మత విద్వేషాలను రెచ్చగొట్టి, అధికారమే పరమావధిగా భావించే ఈ ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని నిలువరించేందుకు ప్రజాస్వామ్యవాదులంతా ఏకమై రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కార్మికులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శంకర్, ఇస్మాయిల్, దస్తప్ప ,దశరథ్, గోపాల్ ,భూపతి ,అశోక్, రవీందర్, రాజేందర్, కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి

మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై చార్జి షీట్ ప్రకటిద్దాం

సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డిజి నర్సింగరావు

ఎన్నికల హామీలను విస్మరించిన బిజెపిని గద్దేదింపాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

చేవెళ్ల మండల కేంద్రంలో జాతీయ రహదారి దిగ్బంధం

చేవెళ్ల ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ శుక్రవారం దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంధు లో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన కార్మికుల ర్యాలీ




నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డిజి నర్సింగ్ రావు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయిన రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించకపోగా భారత్ వెలిగిపోతుంది అచ్చేదిన్ హాయిగా విశ్వగురు ఆత్మ నిర్వాన్ భారత్ మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమి వరగలేదని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి ఏటా నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ మాట నీటి మూటగా మిగిలిపోయింది నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది శ్రామికుల నిజ వేతనాలు 20% తగ్గిపోయాయి అదేవిధంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని రోజు రోజుకు ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుందని పేదల వాస్తవ ఆదాయం 11% పడిపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు బిజెపి ప్రభుత్వం ఒకపక్క మతతత్వ విధానాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కార్పోరేట్ల పరం చేస్తుందని కార్మికులు స్వతంత్రం రాకముందే బ్రిటిష్ వారి కాలంలో పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందని అదేవిధంగా ఎనిమిది గంటల పని దినాలను నిర్వీర్యం చేసి 12 గంటల పని విధానాన్ని అమలులో ఎక్కువ చేస్తుందని పనిచేసే ప్రతి కార్మికుడికి నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలి అని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు మినిమం సపోర్ట్ ప్రైస్ చెల్లించాలి అని నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ప్రతి వ్యక్తికి రెండు వందల




రోజుల పని రోజువారి వేతనం 600 రూపాయలుగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కూలీ సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ చేవెళ్ల సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి శంకర్పల్లి మండల పార్టీ కార్యదర్శి సుధీర్ షాబాద్ మండల పార్టీ కార్యదర్శి నక్క జంగయ్య రఘు నారాయణ మధు రుక్కయ్య మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల సిఐటియు షాబాద్ మండల కన్వీనర్ నరసింహ శంకర్పల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రమేష్ జిల్లా కోశాధికారి లక్ష్మి జిల్లా కమిటీ సభ్యురాలు ఉమా స్వప్న కవిత కల్పనా ప్రేమలేఖ రాధా ప్రవీణా మీనా ఆశా వర్కర్స్ యూనియన్ ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ యూనియన్ మొయినాబాద్ మండల కార్యదర్శి సుధాకర్ మండల రైతు సంఘం నాయకులు ఆనందం యాదగిరి లలిత సత్యనారాయణ యాదమ్మ సుగుణమ్మ రమాదేవి మల్లయ్య బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## గడిసింగాపూర్ లో అనుమాస్పదంగా వృద్ధురాలు మృతి

పరిగి, ఫిబ్రవరి 16: (ప్రజా జ్యోతి)

పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామంలో దారణం చోటు చేసుకుంది. నర్సమ్మ ( 65) అనే వృద్ధురాలు గురువారం అనుమాస్పదంగా మృతి చెందింది. నర్సమ్మ భర్త ఎల్లయ్య నాలుగు సంవత్సరాల క్రితం చనిపోవడంతో గడిసింగాపూర్ గ్రామంలో ఈమె



ఒంటరిగా నివాసించేది. నర్సమ్మ కు రెండు ఎకరాల 28 గంటల వ్యవసాయ భూమి ఉంది మృతురాలికి సంతానం లేకపోవడంతో భూమి విషయంలో వివాదం కొనసాగినట్టున్నట్లు ఫిర్యాదు దారుడు మృతురాలి చెల్లెలి కుమారుడు అయిన ఇబ్రవీంఎన్రార్ గ్రామానికి చెందిన బూర్గు వెంకటయ్య తెలిపాడు. నర్సమ్మతో ఆమె చిన్న మరిదితో పాటు ఆయన కుమారులు భూమి విషయంలో పలుమార్లు గొడవ చేసినట్లు బూర్గు వెంకటయ్య తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇది ఇలా ఉండగా శుక్రవారం ఉదయం గడిసింగాపూర్ గ్రామస్థులు తనకు ఫోన్ చేసి నర్సమ్మ ఇంట్లో చనిపోయి వుందని తెలియజేయడంతో బూర్గు వెంకటయ్య వెంటనే వచ్చి ఇంట్లో చూడగా నర్సమ్మ పడుకున్న స్థలంలోనే చనిపోయి ఉందని, అనుమానంతో పరిశీలించి చూడగా ముఖం కుడివైపు రక్తపు గాయాలు కనిపించాయని, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు క్లూస్ టీంతో సంఘటన వివరాలు సేకరించారు. నర్సమ్మ మరణం పై అనుమానం వ్యక్తం చేస్తూ పరిగి పోలిస్ స్టేషనులో బూర్గు వెంకటయ్య ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## ఫతేనగర్ లో ఘనంగా రథసప్తమి ప్రత్యేక పూజలు

బాలానగర్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ పరిధిలోని జవహార్ కాలనీలో పైపులైన్ రోడ్డులో గల కనకదుర్గ, గీతాలదేవి, కాళికా దేవి ఆలయంలో ముఘ శుద్ధ దథ సప్తమి శుక్రవారం పర్వదిన శుభ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, అమ్మవారికి మహిళలు కుంకుమార్చనలు, భక్తులకు ప్రత్యేక పసుపై బోట్టు కార్యక్రమం నిర్వహించినారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు దోర్బల కాశీనాథ శర్మ పర్యవేక్షణలో ఆలయ కమిటీ వారి అధ్యర్యంల ఘనంగా కార్యక్రమ నిర్వహిం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# ఆర్టీసీ బస్సుల్లో పెరిగిన రద్దీ

– మహాలక్ష్మీ పథకంతో కిక్కిరిసిపోతున్న బస్సులు
– మేడారం సందర్భంగా పుణ్యక్షేత్రాలకు మహిళలు



**మంథని, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)** తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకంతో బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. తెలంగాణలో గతంలో రోజు 11 లక్షల మంది బస్సుల్లో ప్రయాణించేవారు. ప్రస్తుతం ఈ సంఖ్య దాదాపు రెట్టింపు అయ్యింది. 18 – 20 లక్షల మంది రోజు తెలంగాణలోని ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయంలో రద్దీ చాలా ఎక్కువగా ఉంటుంది. ఆ సమయంలో ఉద్యోగులు, విద్యార్థులు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. సోమ, బుధవారం మరింత రద్దీ ఉంటుందని గణాంకాలు చెబుతున్నాయి. మేడారం జాతర సమయం దగ్గర పడుతుండడంతో గత నెల రోజుల నుండే ఆనవాయితీ ప్రకారం వివిధ పుణ్యక్షేత్రాలను ప్రజలు దర్శించుకుంటున్నారు. ఇంటిల్లిపాది దైవదర్శనాలకు వెళ్తుండడంతో బస్సుల్లో రద్దీ బాగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో బస్సు నిండా సీట్లు ఉంటే ఎక్కువ మంది ప్రయాణించడానికి అవకాశం ఉండడం లేదనీ దీనికి ప్రత్యామ్నాయ వ్యవస్థ తీసుకురావాలని ఆర్టీసీ అధికారులు ఆలోచిస్తున్నారు. ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. ముగ్గురు కూర్చునే సీట్లను ఇద్దరు కూర్చునే సీట్లుగా మార్చాలని భావిస్తున్నట్లు దీంతో మరింత మంది ప్రయాణం చేసే అవకాశం ఉంటుందని ఆర్టీసీ యోచిస్తోంది. మెట్రో రైలు మాదిరిగా సీటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. అప్పుడు నిలబడి కూడా ఎక్కువమంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉంటుందని భావిస్తున్నారు. హైదరాబాదులో ఇప్పటికే ప్రయోగాత్మకంగా కొన్ని రూట్స్ లలో బస్సుల సీటింగ్ మార్చింది. సిటీ బస్సుల్లో ప్రస్తుతం 44 సీట్లు ఉన్నాయి. 63 మంది ప్రయాణిస్తే ఆక్యుపెన్సి 100 శాతం వచ్చేది. మహాలక్ష్మి అమలు తర్వాత మహిళా ప్రయాణికులు బాగా పెరిగారు. కండక్టర్ టికెట్లు జారీ చేయడం కూడా కష్టంగా ఉంది. ఈ సమస్యలకు పరిష్కారం సీటింగ్ వ్యవస్థను మార్చడమేనని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో బస్సుల్లో ఐదు సీట్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఇలా పది సీట్లు ఏర్పాటు చేస్తే గతంలో పోలిస్తే రెండు సీట్లు తగ్గుతాయని అంటున్నారు. రద్దీ ఎక్కువ ఉన్న మార్గాల్లో కొన్ని బస్సులకు సీటింగ్ వ్యవస్థ మార్చామని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ అధికారులు తెలియజేస్తున్నారు.

# వామన్ రావు దంపతులు హత్య గురై నేటికీ మూడేళ్లు

– కిరాతకంగా హత్యగావించబడ్డ గట్టు వామన్ రావు నాగమణి దంపతులు




**మంథని ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హైకోర్టు న్యాయవాద దంపతులు గట్టు వామన్ రావు నాగమణి దంపతులు హత్యకు గురై నేటికీ మూడు సంవత్సరాలు నిండాయి. ఓ కేసు విషయమై హైదరాబాదు నుంచి మంథని కోర్టుకు వచ్చి తిరిగి వెళుతుండగా 2021 ఫిబ్రవరి 17న కల్వచర్ల వద్ద పట్టపగలు, మిట్ట మధ్యాహ్నం అత్యంత కిరాతకంగా హత్యగావించబడ్డారు. జనసంచారమున్న ఈ ప్రాంతంలో ఒక ప్రణాళిక ప్రకారం వెంటాడి, వేటాడి హత్యలు చేయడం ప్రజలను భయకంపితులను చేసింది. హంతకుల కత్తి పోట్లకు నాగమణి కారులోనే మృతి చెందగా వామన్ రావు ను పెద్దపల్లి ఆసుపత్రికి తరలించగా ఆయన అక్కడ తుది శ్వాస విడిచారు. మృత దేహాలు పోస్టుమార్టం చేసిన అనంతరం న్యాయవాద దంపతుల స్వగ్రామమైన మంథని మండలంలోని గుంజపడుగు లో భారీ శవయాత్ర నిర్వహించి దహన సంస్కారాలు నిర్వహించారు. న్యాయవాద దంపతుల దహన సంస్కారాలకు తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రముఖులు హాజరయ్యారు. అత్యంత హేయమైన,క్రూరమైన హత్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించారు. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారు హత్యకు ఉపయోగించిన మారణాయుధాలను సుందిళ్ల బ్యారేజ్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. వామన్ రావు దంపతుల హత్యలకు నిరసనగా న్యాయవాదులు తమిళనాడు, ఆంధ్ర ,తెలంగాణలో ధర్నాలు నిర్వహించారు. న్యాయవాదులకు రక్షణ కల్పించే చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. వామన రావు హత్యలో పాల్గొన్న నిందితుల కేసును ఎవరూ వాధించరాదని అన్ని బార్ అసోసియేషన్ లు తీర్మానించారు. ఈ హత్యోందాంతంలో సూత్రధారి ఎవరనే అనుమానంతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధును రామగుండం కమిషనరేట్ పోలీసులు నాలుగు రోజులు విచారించారు. నిందితులు ప్రస్తుతం బెయిల్ పై వచ్చి బయట ఉన్నారు. గత డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజక వర్గంలో వామన్ రావు దంపతుల హాత్యోదాంతం సంఘటన తీవ్ర ప్రభావం చూపింది.

# వరద నీటి ఇబ్బందులు తొలగిమచేందుకే డ్రైనేజి నిర్మాణం



**ఇల్లంతకుంట ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)** శాసనసభ ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇల్లంతకుంట గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వరద నీటి ప్రవాహం గ్రామంలోకి రాకుండా డ్రైనేజీ నిర్మాణం కోసం రూపాయలు 30 లక్షల 50 వేల నిధులను కేటాయించడం జరిగిందని ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం నుండి ,ఎంపీడీవో కార్యాలయం మీదుగా పోలీస్ స్టేషన్ వరకు డ్రైనేజీ నిర్మాణంతో పాటుగా సిసి వర్క్ కోసం గ్రామస్తులతో కలిసి శుక్రవారం భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా వర్షాలతో నీరు రావడంతో డ్రైనేజీ లేకపోవడం వల్ల, బస్టాండ్ ఆవరణలోని దుకాణ సముదాయాల వారికి, ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడేవారు .దీంతో ఈ విషయం ఎమ్మెల్యే గమనించి వరద నీటిని మళ్లించేందుకు ఈజీఎస్ నిధుల ద్వారా డ్రైనేజీ ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిందని ,ఈ మేరకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఒగ్గు నరసయ్య యాదవ్, మాజీ సర్పంచ్ కూనపోయిన భాగ్యలక్ష్మి బాలరాజు, సీనియర్ నాయకులు చిట్టి ఆనంద రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడి నరేష్ ,ఎఈ అజారుద్దిన్, పంచాయతీ కార్యదర్శి వరుణ్, మాజీ వార్డు సభ్యులు ,వర్తక వ్యాపారు లు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు

**ఇల్లంతకుంట ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి )** ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ ఉమ్మడి జిల్లా ప్రోగ్రామింగ్ మేనేజర్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నటరాజ్ కల్చరల్ మీడియా కళాజాత బృందం చే మండల కేంద్రంలో హెచ్ఐవి ,ఎయిడ్స్ వ్యాధి పైన అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కళాకారులు తమ ఆట,పాటలతో హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా,అవగాహన కలిగి ఉండాలని తెలియజేస్తూ బస్టాండ్ ప్రాంతంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రదర్శన నిర్వహించారు. కళాకారులు, గోనెల సమ్మన్న ముదిరాజ్, నాగరాజ్ నాయక్ ,గంధం ప్రశాంత్ ,జాను, సంజీవ్, మరియు,కొత్తపల్లిబీప్రియాంక,లింకు వర్కర్ మరియు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# దేశభక్తి ముసుగులో బీజేపీ ప్రకృతి వనరులను అమ్మకం నిలిపివేయాలి

● సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్






**జమ్మికుంట, ఫిబ్రవరి16( ప్రజా జ్యోతి):** దేశభక్తి ముసుగులో దేశాన్ని, దేశంలోని ప్రకృతి వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను గంపగుత్తగా కార్పొరేట్ బడా పారిశ్రామికవేత్తలకు తాకట్టు పెడుతున్న పనులను బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా ఆపివేయాలని లేదంటే ప్రజా కార్మిక తిరుగుబాటుతో ప్రభుత్వ పతనం తప్పదని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ అన్నారు.. ఇల్లందకుంట మండల కేంద్రంలో సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మికుల సభ కొప్పుల శంకర్ అధ్యక్షతన నిర్వహించారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటని, 2014 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు విదేశీ బ్యాంకుల్లో దాచిన నల్లధనం తీసుకొచ్చి కుటుంబానికి 15 లక్షలు పంచుతామని, ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పన చేస్తామని, మేకిన్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా మేడిన్ ఇండియా అంటూ నినాదాలు వరకే పరిమితమవుతూ ఇప్పటికే నిరుద్యోగం పెరిగిపో యిందని, స్థానిక పరిశ్రమలు మూతపడుతున్నాయని కొత్త ఉద్యోగాల కల్పనేమో దేవుడు ఎరుగని ఉన్న ఉద్యోగాలు ఊడిపోతున్నాయని, అచ్చే దిన్ ఆగయా అంటూ, కొద్ది మంది పెట్టుబడుదారులకు బిజెపి నాయకులకు మాత్రమే మంచి రోజులు వచ్చాయని, కార్మికులు రైతులు ,వ్యవసాయ కూలీలకు మాత్రం బ్రతికే పరిస్థితులు లేవని అన్నారు.. ప్రజలపై పెను భారాలు మోపిందని, ఒకపక్క రైతు నల్ల వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి, కార్మికులు అనేక ఎండ్ల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా కుదిస్తూ, పని గంటలు పెంచుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు చేసే కుట్రలు పన్నుతుందని, వ్యవసాయ కూలీల ఉపాధిని దెబ్బతీసే విధంగా బడ్జెట్లో కేటాయింపులు తగ్గించిందని, ఏకకాలంలో దేశవ్యాప్తంగా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని రైతు సంఘాలు చేస్తున్న ఆందోళన పట్టించుకోలేని ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులకు మాత్రం వేల కోట్ల రూపాయలను ఒకే కలం పోటుతో మాఫీ చేయడం దుర్మార్గమైన చర్యని ఆరోపించారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయి ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని ఆర్థిక అసమానతలు రోజురోజుకు పెరుగుతున్నాయని రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం పొంద పరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ సిజెండాను ముందుకు తీసుకెళ్తూ, ఎలక్షన్లు వచ్చే రాష్ట్రాలలో కులం పేరుతో ,మతం పేరుతో ఘర్షణలు సృష్టిస్తుందని, ప్రజల మనోభావాలను రెచ్చగొడుతూ ఓట్లు దండుకొని అధికారం చలాయించే పని చేస్తుందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జంబుకం వెంకన్న, ఇల్లందకుంట మండల ఉపాధ్యక్షులు రేణికుంట్ల సారయ్య ,చిలువరి కొమురయ్య , కొత్తూరు మల్లయ్య ,గురుకుల బాబు అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ కోసం స్నేహిత కార్యక్రమం

● జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత



**జమ్మికుంట, ఫిబ్రవరి16( ప్రజా జ్యోతి):** విద్యార్థులు వసతి గృహాల్లో మంచి ప్రవర్తన కలిగి ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత అన్నారు.. హుజురాబాద్ క్యాంపు లోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో స్నేహితా కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ వసతిగృహాల్లో ఉండేటప్పుడు వారు ఏ విధంగా ప్రవర్తించాలో, మంచి ప్రవర్తన గురించి, చెడు ప్రవర్తన గురించి వారికి తెలిపారు. మండల విద్యాధికారి నర్సింహ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి మంచి ఆశయాలను ఏర్పరచుకుంటే భవిష్యత్తులో అందరికీ ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు.అనంతరం ప్రిన్సిపాల్ కే కుమారస్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులు కష్టపడి చదివి రానున్న పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల, కళాశాలకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు... ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, హుజురాబాధ్ మండల విద్యాధికారి నరసింహారెడ్డి, గారు ,డాక్టర్ మధుకర్ ,డాక్టర్ మౌనీక గారు పాఠశాల కళాశాల అధ్యాపక ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

# దుర్గం నగేష్‌కు ఎలక్ట్రికల్ సిబ్బంది పరామర్శ



**జ్యోతి నగర్, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 16 :** స్థానిక ఎన్టిపిసి కృష్ణ నగర్ కి చెందిన ప్రముఖ జర్నలిస్టు, సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ ఇటీవల రైలు ప్రమాదానికి గురై తన ఎడమ కాలును , కుడి కాలు బొటనవేలును కోల్పోయారు. విషయం తెలుసుకున్న టీఎస్ ఎన్పీడీసీఎల్ ఎన్టిపిసి, మేడిపల్లి సెక్షన్ ఏ ఈ శ్రీనివాస్ శుక్రవారంనాడు తమ సిబ్బందితో కలిసి నగేష్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు, ఎవరికి ఏ ఆపద వచ్చినా సమాజ సేవలో ముందుండే నగేష్ కు ఇలా జరగడం బాధాకరమని ఆవేదన చెందారు. నగేష్ త్వరగా కోలుకోవాలని, వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని బరోసా నిచ్చారు. కార్యక్రమంలో టీఎస్ ఎన్పీడీసీఎల్ మేడిపల్లి, ఎన్టిపిసి సెక్షన్ ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్, జేఏవో శ్రీనివాస్, నాగరాజు, ఎలక్ట్రికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మిక బంద్ మద్దతుగా జమ్మికుంటలో నిరసన ర్యాలీ




**జమ్మికుంట, ఫిబ్రవరి16( ప్రజా జ్యోతి):** దేశవ్యాప్త కార్మికుల బంద్ లో భాగంగా జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ ,తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ ,తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50% కలిపి మద్దతు ధరల గ్యారంటీ చేసే చట్టం చేయాలని అన్నారు... పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని,60 ఏళ్ల పైబడిన అందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని పేర్కొన్నారు.. విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసహరించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పెన్షన్ 10,000 రూపాయలు అందరికీ చెల్లించాలి అన్నారు.ఉద్యోగ ఉద్యోగ భద్రత కల్పించి, ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి పని రోజులను 200 రోజులు చేయాలని, రోజుకు 800 రూపాయల కూలీలకు కనీస వేతనం ఇవ్వాలని అన్నారు. రైల్వే రక్షణ విద్యుత్తు సహా ప్రభుత్వ రంగ సంస్థలను పబ్లిక్ సర్వీస్ లను ప్రైవేటీకరణ చేయరాదని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్, సతీష్. రాజకుమారి, ముద్దమల్ల కుమార్,రావుల ఓదెలు,వడ్లూరి కిషోర్, రైతు సంఘం, హమాలి

## కోదండ రెడ్డితో మాజీ పీసీసీ కార్యదర్శితో గడ్డం నర్సయ్య భేటీ




**సిరిసిల్ల, ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు, ధరణీ కమిటీ కన్వీనర్ కోదండ రెడ్డిని శు క్రవారం మాజీ పిసిసి కార్యదర్శి గడ్డం నర్సయ్య హైదరాబాద్ గాంధీ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ పిసిసి కార్యదర్శి గడ్డం నర్సయ్య కోదండ రెడ్డితో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం




**మంథని టౌన్, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం మంథనిలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఈ దేశాన్ని అప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించారన్నారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చే సి రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేస్తూ సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి వనజారాణి, సుగుణ, వడ్లకొండ రాజయ్య, చిప్పకుర్తి చందు, సింగారం గట్టయ్య తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి జారీ గీత కార్మికునికి గాయాలు



**జమ్మికుంట, ఫిబ్రవరి16( ప్రజా జ్యోతి):** నిరుపేద కుటుంబానికి చెందిన బాలసాని శ్రీనివాస్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి జారీ పడిన ఘటన జమ్మికుంట మండలం పెద్ధంపల్లి లో చోటు చేసుకుంది. జమ్మికుంట మండలంలోని రంగమ్మపల్లి గ్రామానికి చెందిన బాలసాని శ్రీనివాస్ అనే గీత కార్మికుడు పెద్దంపల్లి తాటి వనంలో తాటి చెట్లు ఎక్కి జీవనం కొనసాగిస్తున్నాడు.ఎప్పటిలాగే గురువారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ మోకుజారీ తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలు అయ్యాయి.అక్కడే ఉన్న తోటి గీత కార్మికులు హుటాహుటిన జమ్మికుంటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా కుడి కాలు విరగగా అక్కడి నుండి హన్మకొండలోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు.నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ ను ప్రభుత్వం ఆదుకోవాలని తోటి గీత కార్మికులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌ను కలిసిన గంభీరావుపేట కాంగ్రెస్ నాయకులు



**గంభీరావుపేట ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల వాస్తవ్యులు అజ్మత్ హుల్ల హుస్సేన్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా ఎన్నిక ఐన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలసి టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి ఉమేష్ రావు. మండల కిసాన్ సెల్ జాయింట్ సెక్రటరీ దమ్మ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడవేరుగు ప్రకాష్, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ షేక్ తాజ్ ,మండల యూత్ ప్రెసిడెంట్ బుక్య మదన్ నాయక్, శ్రీగాద గ్రామ శాఖ బందెలా రాజు,,కాంగ్రెస్ పార్టీ జిల్లా మత్స్యశాఖ సీనియర్ నాయకులు జోగు సురేష్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కల్లూరు పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్

కల్లూరు ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):
ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు. శుక్రవారం కల్లూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ రికార్డులు




తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ,పోలీసుల పనితీరు, పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు చాలా ముఖ్యమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెట్టాలని సూచించారు. సామజిక మాధ్యమాలలో వచ్చే వదంతులు,అసత్య ప్రచారాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే డ్రగ్స్ నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు ముమ్మరం చేయాలని,పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. కేసుల నమోదు విషయంలో తాత్సారం చేయొద్దన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ రఘు, ఎస్ఐ షాకీర్ పాల్గొన్నారు.

## 18న శివాలయంలో శ్రీ అభయ వరద సుబ్రమణ్యస్వామి (16) అడుగుల విగ్రహ ప్రతిష్ట

ముదిగొండ, ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి)
మండలపరిధిలో కమలాపురం పంచాయతీ శివారి అయ్యగారిపల్లి శివాలయంలో అభయ వరద సుబ్రమణ్యస్వామి 16 అడుగుల నూతన విగ్రహ ప్రతిష్ట



మహోత్సవం ఈనెల 18న నిర్వహించినట్లు ఆలయ అర్చకులు మునగలేటి రమేష్ శర్మ శుక్రవారం తెలిపారు, శివాలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మూడు రోజులపాటు మహోత్సవ వేడుకలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలతోపాటు,సమీప గ్రామాల వాసులు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీ అభయ వరద సుబ్రమణ్యస్వామి విగ్రహ మహా కుంభాభిషేక ప్రతిష్ట మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## కేంద్ర ప్రభుత్వ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా చేపట్టిన బంద్ విజయవంతం

### మోడీ కార్మిక, రైతాంగ వ్యతిరేకి : బిజెపి విధానాలు దేశానికి ప్రమాదం : సిపిఐ నేత బాగం హేమంతరావు :

ఖమ్మం టౌన్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి).
మోడీ కార్మిక రైతు వ్యతిరేకి అని మోడీ విధానాలతో దేశ పరిస్థితులు అస్తవ్యస్తంగా మారుతున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. బిజెపి విధానాలు దేశానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తెలిపారు. శుక్రవారం ఖమ్మంజిల్లా వ్యాప్తంగా బంద్ సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. సిపిఐ, ఏఐటియుసి, రైతు సంఘాల నేతృత్వంలో తెల్లవారుజాము నుంచే బంద్ను పర్యవేక్షించారు. బస్ డిపోవద్దకు చేరుకుని బస్సుల రాకపోకలను అడ్డుకున్నారు. విద్యా సంస్థలు, బ్యాంకులు మూతపడ్డాయి. ఆటో కార్మికులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఖమ్మంలో వామపక్షాలు కాంగ్రెస్, వివిధ కార్మిక సంఘాలు ప్రదర్శన నిర్వహించాయి. బాగం హేమంతరావు మాట్లాడుతూ గతంలో కార్మిక,



రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభించిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదన్నారు. మోడీ నేతృత్వంలోని బిజెపి సర్కార్ కార్మిక హక్కులను హరించివేస్తూ కార్పొరేట్ శక్తుల జేబు సంస్థగా మారిందన్నారు. ప్రఖ్యాతిగాంచిన దేశీయ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు విక్రయిస్తున్నారని హేమంతరావు ఆరోపించారు. కార్మిక హక్కులను రద్దు చేసి ఉద్యోగ భద్రత లేకుండా చేశారన్నారు. అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరించి వేసిన మోడీ పై నేడు జరిగిన బంద్ ద్వారా నిరసన వ్యక్తమైందన్నారు. దేశంలో 65 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు మోడీ నూతన సాగు చట్టాలను అమలులోకి తీసుకు వచ్చారన్నారు. రద్దు చేస్తానని మాట ఇచ్చి ఇప్పుడు రైతులపై నిర్బంధ కాండ అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో రైతులపై జరుగుతున్న అరాచకత్వానికి వ్యతిరేకంగా పెల్లుబికిన నిరసనను చూసైనా తమ విధానాలను మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రైతు సంఘం నాయకులు కొండవర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, ఎఐటియుసి నాయకులు శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, గాడె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, సిపిఐ నాయకులు ఎసి జానిమియా, పోటు కళావతి, మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వరరావు, తాటి నిర్మల, పగడాల మల్లేష్, రావి శివరామకృష్ణ, పేరబోయిన మోహన్రావు, ఎండి జాకీరుద్దీన్, షేక్ ఇబ్రహీం, బోడా వీరన్న, షేక్ చాంద్పాషా తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలకు చరమగీతం పాడాలి

### సింగరేణి రాష్ట్ర కమిటీ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు

మణుగూరు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి
దేశవ్యాప్త కార్మికుల సమ్మె – గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని, జాయింట్ ప్లాట్ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్, ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్, సంయుక్త కిసాన్ మార్చ్ అఖిల భారత స్థాయిలో నిర్ణయించాయి. ఈ సమ్మె గ్రామీణ బందులో అన్ని విభాగాల కార్మికులు పాల్గొని మణుగూరు పట్టణంలో ఎంపీడీవో ఆఫీస్ దగ్గర నుండి పూల మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు గొప్ప ప్రదర్శన అనంతరం అంబేద్కర్ సెంటర్లో సదస్సు నిర్వహించారు. సభాధ్యక్షులు సత్రపల్లి సాంబశివరావు వివిధ రంగాల ప్రతినిధుల్ని పరిచయం చేసి సిఐటియు సింగరేణి రాష్ట్ర కమిటీ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ పదేళ్ల బిజెపి ప్రభుత్వ విధానాలకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని బిజెపి ప్రభుత్వం జాతీయ కనీస వేతనం రోజుకు 178 రూపాయలుగా ప్రకటించింది. ప్రస్తుతం అంతకంటే ఎక్కువ వేతనాలు వస్తున్నాయి. ఇప్పటికిప్పుడు ఈ వేతనాలు తగ్గవు కానీ 178 రూపాయలకు తక్కువ కాకుండా ఇప్పుడు ఉన్న కనీస వేతనాల కంటే తక్కువ ఇచ్చిన చట్టబద్ధంగా అడిగే హక్కు లేదన్నమాట. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా కనీస వేతనాలు జీవోలు ఇవ్వడం లేదు. 20-2021 లో వచ్చిన జీవో 22 ఇప్పుడు ప్రశ్నార్థకంగా



మారింది. గత పది సంవత్సరాలలో నిత్యవసర వస్తువుల ధరలు పదుల రెట్లు పెరిగాయి. ఇంటి కిరాయి విద్య వైద్యం ఖర్చులు భారీగా పెరుగుతున్నాయి వీటిని పరిణంలోకి తీసుకోకుండా కనీస వేతనం 178 రూపాయలను ఏకపక్షంగా ప్రకటించడం బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానానికి నిదర్శనమని అన్నారు లిలికార్మిక పక్షపాతిగా ఉన్న కేరళ లోని వామపక్ష ప్రభుత్వం రోజుకు 600 రూపాయలు కనీసం వేతనం ప్రకటించి అమలు చేస్తున్నది కేంద్రంలో బిజెపి 10 సంవత్సరాలు పూర్తయిన రైతాంగం కార్మిక వర్గం. అంగన్వాడి. మధ్యాహ్నం భోజనం. హమాలి. మున్సిపాలిటీ . ఐకెపి. ప్రవేట్ స్కూల్స్ డ్రైవర్స్ . హాయ్ రా బస్ కార్మికులకు కనీస వేతన 26000 కూడా ఇవ్వకపోవడం దారుణమని ప్రభుత్వంపై ఇరుసుకు పడ్డారు కేంద్ర సంస్థల వారి ఆధ్వర్యంలో పెట్టుకొని. రాజకీయంగా పబ్బం గడుపుతున్నారే తప్ప ప్రజా సమస్యల పరిష్కరించడం పూర్తి వైఫల్యం చెందారన్నారు. దేశంలో కార్మికులు మొత్తం ఫిబ్రవరి 16వ తారీఖు సమ్మె చేయడం చాలా శుభపరిణామం అని ఇప్పటికైనా బిజెపి కళ్ళు తెరిచి మత రాజకీయాలకి చెక్కుపెట్టి కార్మిక కర్షక సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. మణుగూరు కన్వీనర్ ఉపతల నరసింహారావు. సిఐటియు మణుగూరు నాయకులు. సత్రపల్లి సాంబశివరావు. గ్రామపంచాయతీ నాయకులు రంగా. రమేష్. అంగన్వాడి. శ్యామల. రాణి. హేమలత. హమాలి. సుధాకర్. సాంబయ్య. మున్సిపాలిటీ. నాగేశ్వరరావు. మధ్యాహ్నం భోజనం వర్కర్. అరుణ. శైలజ. వేణుగోపాల్ కృష్ణారెడ్డి. ప్రదర్శనలో సుమారు కార్మికులు 600 మంది పాల్గొన్నారు.

## ముదిగొండలో భారత గ్రామీణ బంద్ విజయవంతం

ముదిగొండ, ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి)
కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక,రైతు,వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సిఐటియు,సిపిఐ(ఎం) ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన భారత గ్రామీణ బంద్ శుక్రవారం ముదిగొండలో విజయవంతమైంది. పలు వ్యాపార దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛందంగా మూసి వేశారు. ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడంతో వాహనాలు బారిగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈసందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,సిఐటియు మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్ మాట్లాడుతూ కేంద్రంలోని మతతత్వ బిజెపి ప్రభుత్వం కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నష్టం కలిగించే చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు జీవన ఉపాది లేకుండా వారిని వీధుల పలు చేసే,4 కార్మిక వ్యతిరేక బిల్లులను తక్షణమే ఉపసంహరించుకోవాలని,మధ్యాహ్న భోజన వర్కలకు 22 నెలలుగా రావల్చిన బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షకార్యదర్శి దొనోజు లక్ష్మాచారి,చెట్టు బోయిన వెంకటేశ్వర్లు,వైస్ఎంపిపి మంకెన దామోదర్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య,నాయకులు




మందరపు వెంకన్న,పద్మావతి,ఇరుకు నాగేశ్వరరావు,చెన్ను నాగరాజు,డివైఎఫ్ఐ మండల అధ్యక్షకార్యదర్శి బట్టు రాజు,మెట్టెల సతీష్,ఆటో వర్కర్స్ యూనియన్ మండల నాయకులు బట్టు హనుమంతరావు,నెమలి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి...

### మద్దతు ప్రకటించిన సిపిఐ,ఏఐటీయూసీ

మణుగూరు రూరల్, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అఖిలపక్ష, రాజకీయ ,కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు మణుగూరులో సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరిగింది ఆర్టీసీ బస్సులు బయటకు రాకుండా



కార్మిక సంఘాలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి సమ్మెలో పాల్గొన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు తమ సంపూర్ణ మద్దతు తెలియజేసాయి . ఏఐటియుసి, సిపిఐ కార్యకర్తలు ఆర్టీసీ డిపో ముందు నిరసన తెలియజేసి మణుగూరు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండవసారి అధికార%శీ%లోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలను కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ%శీ%దని, ఎన్నో పోరాటాల ద్వారా హక్కుల సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు చట్టాలుగా క్రోడి కరించి, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ. మరల మూడోసారి కూడా కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికార%శీ%లలోకి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారని వారు అన్నారు..
నేడు జరుగు బందుకు పూర్తిగా అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్ మాట్లాడుతూ. కనీస వేతన చట్టం అమలు చేయాలని, ఉపాధి హామీ వేతనం పెంచాలని, రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఆందోళనలు బిజెపి ప్రభుత్వం బాష్ప వాయు గోళాలు ముల్లకంచెలు వేస్తున్నారని, ప్రజా ఉద్యమాలను పోలీసు బలగాలతో అణచివేయాలని చూస్తున్నారని ఇది సరైన విధానం కాదని దీన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తిపలకాలని, అందరికీ ఆమోదయోగ్యమైన పరిపాలన అందించాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష ,కార్యదర్శులు రాయల భిక్షం ,జి వెంకటేశ్వర్లు (జీ.వి )కోశాధికారి కొత్తపల్లి సీతారాములు గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కుటుంబరావు ,మంగి వీరయ్య, బిటిపిఎస్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ అధ్యక్షులు దుర్గి రాజు ,వైస్ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, ఆధర్ల రాములు, కన్నెబోయిన ప్రసాద్, బోశెట్టి సంపత్, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కొత్త గనులకు పూర్తి సహకారం

### బొగ్గు ఉత్పత్తి, రవాణాలో సింగరేణి పనితీరు భేష్.. సమీక్ష సమావేశం లో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా

మణుగూరు , ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి :
సింగరేణి సంస్థ పనితీరు సంతృప్తికరంగా ఉందని, సంస్థ అభివృద్ధి కోసం చేపట్టనున్న గనులకు పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా హామీ ఇచ్చారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ముందుండటంపై ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ ఛైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ మరియు ఇతర డైరెక్టర్లతో కంపెనీ ప్రగతిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సింగరేణి ప్రస్తుత పనితీరు భవిష్యత్తు ప్రణాళికలపై ఛైర్మన్ ఎన్.బలరామ్ వివరించారు. సింగరేణి ప్రాంతంలోని మూడు బొగ్గు బ్లాకుల కేటాయింపు పద్ధతిలో సింగరేణి సంస్థకే కేటాయించేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే రానున్న కాలంలో చేపట్టనున్న కొత్త గనులకు త్వరితగతిన అనుమతులు లభించేలా చూడాలన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వ శాఖ కార్యదర్శి స్పందిస్తూ నిబంధనలకు లోబడి సింగరేణికి మేలు కలిగే విధంగా తగిన సహకారాన్ని అందిస్తామని సింగరేణి భవిష్యత్తుకు ఎటువంటి ఇబ్బందీ ఉండదని ఆయన హామీ ఇచ్చారు. అలాగే సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సోలార్, థర్మల్ ప్రాజెక్టుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సోలార్ రంగంలో చేపట్టే ప్రాజెక్టులపై కూలంకశంగా తెలుసుకున్నారు. సింగరేణి చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలైన థర్మల్, సోలార్, జియో థర్మల్, ఓబీ నుంచి ఇసుక ఉత్పత్తి, కమర్షియల్ ఇసుక తయారీ తదితర ప్రాజెక్టులపై అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేందర్ బ్రార్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోష్, సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎన్ వి కె




శ్రీనివాస్ (ఆపరేషన్స్ మరియు పర్సనల్), జి వెంకటేశ్వర్ రెడ్డి (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) శ్రీ జె.ఆల్విన్, జీఎం(కో ఆర్డినేషన్).సురేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సమీక్షా సమావేశం అనంతరం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారిని బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఆయన వెంట సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కూడా ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం: బాగం రూపా నాగేశ్వరరావు.

కారేపల్లి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి:



సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన పోలబోయిన వెంకన్న సతీమణి అయినటువంటి పుష్ప అనారోగ్యంతో గత ఐదు రోజుల క్రితం మరణించినది. వెంకన్న కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న మాదారం ఎంపీటీసీ భాగం రూపా నాగేశ్వరరావు వెంకన్న కుటుంబానికి రూ 5000 లు అదే విధంగా 50 కేజీల బియ్యం కారేపల్లి సిఐ,బి. తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పల రామారావుల చేతుల మీదుగా అందజేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుర్రం నరసయ్య, గుర్రం కిట్టు,ప్రదీప్, కావేటి నాగేశ్వరరావు, నాగండ్ల సీతయ్య, పోలబోయిన నరసింహారావు ,తిరుమలగిరి ప్రసాద్, ఎల్లబోయిన గణేష్, తిరుమలగిరి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## భోగ్ బండార్ పోస్టర్ ను ఆవిష్కరించిన తుంబూరు దయాకర్ రెడ్డి.

ఖమ్మం టౌన్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి).
ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న గిరిజనుల వేడుక భోగ్ బండార్ కు సంబంధించిన పోస్టర్ ను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. క్యాంప్ ఆఫీస్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని ఈ



నెల 19న వేడుకలు నిర్వహించనుండడం హర్షణీయమని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా హాజరై సంబరాలను ప్రారంభిస్తారని తెలిపారు. అంతా విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ బిడ్డకు అరుదైన గౌరవం

### ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ రాథోడ్ కి ఘన సన్మానం

బోనకల్, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:
అతనో మారుమూల ప్రాంతానికి చెందిన వ్యక్తి చిన్న తనం నుంచే నటన అంటే అమితమైన ప్రేమ,ఆ ప్రేమే అతన్ని సినీ ఫీల్డ్ వైపూ అడుగులు పడేలా చేసింది. మొదట్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ మూవీ టీవీ ఆర్టిస్ట్



యూనియన్ సభ్యునిగా తెరంగేట్రం చేశాడు. అనతి కాలంలోనే ద్వితీయ స్థాయి సినీ నటులతో పరిచయం పెరిగింది. 2022 వ సంవత్సరంలో మొదటి సారిగా పృథ్వీరాజ్ ప్యానెల్ నుంచి వైస్ ప్రెసిడెంట్ గా పోటీ చేసి విజయం సాధించారు. తిరిగి మరలా ఈ నెల ఫిబ్రవరి 11వ తేదీన తెలంగాణ మూవీ%ఢ%టీవీ ఆర్టిస్ట్ యూనియన్ కు జరిగిన ఎన్నికల్లో బోనకల్ మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ రాథోడ్ పృథ్వీరాజ్ ప్యానెల్ నుంచి రెండవసారి వైస్ ప్రెసిడెంట్ గా పోటీ చేసి ప్యానెల్ లో తన సమీప ప్రత్యర్థి ప్యానెల్ సభ్యులపై 394 అత్యధిక ఓట్లు అఖండ విజయం సాధించి వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికవ్వడం జరిగింది. వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శ్రీనివాస్ రాథోడ్ ను శుక్రవారం తన నివాసంలో బోనకల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి,ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతూ తమ ప్రాంతవాసి రాథోడ్ మూవీ%ఢ%టీవీ ఆర్టిస్ట్ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికవ్వడం సంతోషకరమని భవిష్యత్తులో ఈ మండల కేంద్రానికి సంబంధించి నటనపై ఆసక్తి ఉన్న యువతకు రాథోడ్ ద్వారా అవకాశాలు కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ పృథ్వీ రాజ్ ప్యానెల్ ను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ఆర్టిస్టులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో టీవీ మూవీ ఆర్టిస్ట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు,ట్రేజరర్ షేక్ బాజీ షరీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే సహాయ కార్యదర్శి మందా సత్యానందం,ప్రెస్ క్లబ్ సభ్యులు షేక్ పెంట్ సాహెబ్,మరసక్తల సంజీవరావు,నాగటి రాజశేఖర్, మాగి ముఖేష్,తగరం రమేష్ తదతరులు పాల్గొన్నారు.

## సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఏముల సీతక్క.

ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి).
సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ %ఢ% చైర్మన్ నరాల సత్యనారాయణ 52వ డివిజన్ మహిళ నాయకురాలు అయినా ఏముల సీతక్క ను సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమించారు . సీతక్క కరోనా టైం లో అందరికీ అందుబాటులో ఉంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని . డివిజన్ మహిళలకు అండగా ఉంటూ ఏ సమస్య వచ్చినా ముందుండి



పోరాడుతూ వారి మనలను పొందరాని అన్నారు . నన్ను గుర్తించి ఈ పదవి నాకు అప్పజెప్పినందుకు సఖి నిర్వాహకులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ముందు ముందు సఖి జాతీయ మహిళ మండలి ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని సీతక్క తెలిపారు . 100 మంది మహిళల సమీక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పలువురు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలిపారు .

